పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR)
మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 113 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) శనివారం 25-7-2026 పేజీలు 12 వేల 5/-

## నీట్ అంశంపై కేంద్రంతో
# సీజేపీ చర్చలు

**మూడు ప్రధాన డిమాండ్లు వినిపించిన ప్రతినిధులు**

**ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై సమయం కోరినట్లు వెల్లడి**

**శనివారం మరో విడత చర్చలు జరగనున్నట్లు ప్రకటన**



**న్యూఢిల్లీ, జూలై 24: మీడియా టుడే**
నీట్ ప్రశ్నపత్రం లీకేజీ అంశంపై సీజేపీ ప్రతినిధులతో కేంద్ర ప్రభుత్వం శుక్రవారం చర్చలు జరిపింది. ఢిల్లీలోని విఠల్ పటేల్ హౌస్‌లో జరిగిన ఈ సమావేశంలో కేంద్రం తరఫున మంత్రులు జె.పి. నడ్డా, జితేంద్ర సింగ్ పాల్గొనగా, సీజేపీ తరఫున అధికార ప్రతినిధి సౌరవ్ దాస్, జాతీయ అధికార ప్రతినిధి అశుతోష్ రాంకా హాజరయ్యారు. దాదాపు రెండు గంటల పాటు జరిగిన సమావేశంలో నీట్ అంశానికి సంబంధించిన పలు విషయాలపై చర్చించినట్లు సీజేపీ ప్రతినిధులు తెలిపారు. సమావేశంలో మూడు ప్రధాన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం ముందు ఉంచినట్లు సీజేపీ ప్రతినిధులు మీడియాకు వెల్లడించారు. ఇటీవల జరిగిన ఆందోళనల్లో పాల్గొన్న వారిపై ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోకూడదని, నీట్ ప్రశ్నపత్రం లీకేజీ కారణంగా ఆత్మహత్య చేసుకున్న వారి కుటుంబాలకు పరిహారం అందించాలని కోరినట్లు తెలిపారు.

ఈ రెండు డిమాండ్లకు కేంద్రం సానుకూలంగా స్పందించిందని వారు పేర్కొన్నారు. మరో ప్రధాన డిమాండ్ అయిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అంశంపై కేంద్రం ఒక రోజు సమయం కోరినట్లు సీజేపీ ప్రతినిధులు తెలిపారు. ఈ అంశంపై శనివారం చర్చించి నిర్ణయం తెలియజేస్తామని కేంద్ర ప్రతినిధులు చెప్పినట్లు వారు పేర్కొన్నారు. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉందని తెలిపారు. నీట్ పరీక్షల నిర్వహణలో పారదర్శకత పెంపు, ప్రశ్నపత్రాల లీకేజీని అరికట్టేందుకు ఐదు సూచనలను కూడా కేంద్రం దృష్టికి తీసుకెళ్లినట్లు సీజేపీ ప్రతినిధులు వెల్లడించారు. పరీక్షల నిర్వహణలో లోపాలు పునరావృతం కాకుండా సమర్థమైన చర్యలు తీసుకోవాలని వారు కోరినట్లు తెలిపారు. శనివారం మరో విడత చర్చలు నిర్వహించనున్నట్లు కేంద్ర మంత్రి జె.పి. నడ్డా వెల్లడించినట్లు సీజేపీ ప్రతినిధులు తెలిపారు.

తమ అన్ని డిమాండ్లు నెరవేరే వరకు ఆందోళన కొనసాగు తుందని వారు స్పష్టం చేశారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అంశంపై కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. కేంద్ర ప్రభుత్వం ఈ అంశంపై అధికారికంగా ఎలాంటి నిర్ణయాన్ని ఇప్పటివరకు ప్రకటిం చలేదు. శనివారం జరగనున్న చర్చలు, అనంతరం వెలువడే అధికారిక ప్రకటనతో తదుపరి పరిణామాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## డ్రగ్స్ నిరోధానికి కఠిన నిబంధనలు తీసుకురావాలి

**సీఎం రేవంత్ ఆదేశం**



**హైదరాబాద్, జులై 24: మీడియా టుడే**
డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు కఠిన నిబంధనలు తీసుకురావాలని ఉన్నతాధికారులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. డ్రగ్స్ నిరోధంపై ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్రంలో మాదక ద్రవ్యాల నిరోధం, భద్రత కమిటీలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక సూచనలు చేశారు. విద్యా సంస్థల్లో డ్రగ్స్ నియంత్రణకు సంబంధించి ఆయా సంస్థల యాజమాన్యాలను బాధ్యులను చేయాలని స్పష్టం చేశారు. క్యాంపస్ లోపల డ్రగ్స్‌కు సంబంధించి ఏ ఘటనకైనా యాజమాన్యాన్నే బాధ్యులను చేయాలని సూచించారు. డ్రగ్స్ విషయంలో క్యాంపస్ బయట జరిగే యాక్టివిటీని గుర్తించి సమాచారాన్ని అందించే వ్యవస్థను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. విద్యాసంస్థలకు అధికారంతో పాటు బాధ్యతను అప్పగించాలని తెలంగాణ సీఎం పేర్కొన్నారు. విద్యార్థుల ప్రవర్తనలో మార్పులను గుర్తించేందుకు యాజమాన్యాలు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసుకునేలా చూడాలని అన్నారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం అందించేందుకు విద్యాసంస్థల ఆవరణలో టోల్ ఫ్రీ నెంబర్, ప్రత్యేక క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు. గుర్తించడం, మాన్పించడం, శిక్షించడం.. ఈ మూడు దశలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం తెలిపారు. డ్రగ్స్ స్వీకరించి పట్టుబడితే డీ-అడిక్షన్ సెంటర్‌కు తరలించాలని అన్నారు. తరచూ పట్టుబడితే కఠినంగా శిక్షించే అంశాన్ని కూడా పరిశీలించాలని సూచించారు. డ్రగ్స్ విషయంలో కఠినంగా వ్యవహరించేందుకు అవసరమైతే చట్టాన్ని రూపొందించే అంశంపై అధ్యయనం చేయాలని అధికారులకు తెలంగాణ సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

## రాజ్యసభ ముందుకు 'వందేమాతరం' బిల్లు

**న్యూఢిల్లీ, జూలై 24 : మీడియా టుడే** : జాతీయ గీతం 'జనగణమన..' స్థాయిలో వందేమాతరం గేయానికి చట్టపరమైన రక్షణలు కల్పించే దిశగా కేంద్రం కీలక అడుగు వేసింది. హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ నేడు రాజ్యసభలో వందేమాతరం బిల్లును ప్రవేశపెట్టారు. వందేమాతరం గేయాన్ని అవమానిస్తే జైలు శిక్ష పడేలా బిల్లులో నిబంధనలు పొందుపరిచారు. అయితే, ఈ బిల్లుపై విపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేయడంతో సభ సోమవారానికి వాయిదా పడింది. వందేమాతరం గేయం ఆలాపనను కావాలని అడ్డుకున్నా, గేయం ఆలాపన జరుగుతున్న సమయంలో ఇబ్బందులు కలిగించినా నేరం గా పరిగణించేలా ప్రివెన్షన్ ఆఫ్ ఇన్‌సల్ట్స్ టూ నేషనల్ ఆనర్ 1971 చట్టానికి కేంద్రం తాజా బిల్లులో మార్పులు ప్రతిపాదించింది.

## ఎన్‌టీఏలో భారీ ప్రక్షాళన..

**47 మంది అధికారుల మంది తొలగింపు**




**న్యూఢిల్లీ, జూలై 24: మీడియా టుడే**
నీట్ పేపర్ లీక్ నేపథ్యంలో కేంద్రం భారీ ప్రక్షాళన తెరతీసినట్టు తెలుస్తోంది. విద్యార్థుల దేశవ్యాప్త నిరసనల నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఎన్‌టీఏలో వివిధ స్థానాల్లోని 47 మంది కీలక వ్యక్తులను తొలగించినట్టు సమాచారం. మరికొందరిపై చర్యలు తీసుకోనున్నారు. అయితే, ఈ అధికారులు ఎవరనే వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఎన్‌టీఏ పునర్వ్యవస్థీకరణ దిశగా ఔట్‌సోర్సింగ్ విధానాలకు సమూల మార్పులు చేసేందుకు కేంద్రం నిర్ణయించినట్టు తెలుస్తోంది. లీకేజీలకు ఎలాంటి అవకాశం లేకుండా నిబంధనలు కఠినతరం చేయనున్న ట్టు సమాచారం. ఎన్‌టీఏ పనితీరును మెరుగుపరిచేందుకు ఓ ప్రత్యేక కమిటీ సూచనలు చేయనుందని కూడా తెలుస్తోంది. పేపర్ లీక్స్‌ను అరికట్టేందుకు కేంద్రం ఇప్పటికే ముసాయిదా బిల్లుకు నేటి కేబినెట్ సమావేశంలో ఆమోదం తెలిపింది. ఈ బిల్లు ప్రకారం, పేపర్ లీకేజీ దోషులకు 10 ఏళ్ల జైలు శిక్ష, రూ.10 కోట్ల వరకూ జరిమానా విధించేలా నిబంధనలు రూపొందించినట్టు తెలుస్తోంది. ఈ మేరకు పబ్లిక్ ఎగ్జామినేషన్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్ ) యాక్ట్-2024 చట్టానికి మార్పులకు కేంద్ర కేబినెట్ శుక్రవారం ఆమోదం తెలిపింది. పేపర్ లీక్స్‌కు పాల్పడే నిందితులకు శిక్ష వేసే చట్టాలు ఇప్పటికే అందుబాటులో ఉండగా, పేపర్ లీక్ ముఠాలు, గ్యాంగులను, సంస్థలను కూడా టార్గెట్ చేసేలా కేంద్రం మార్పులకు సిద్ధమైంది. ఉన్నతస్థాయి విద్యాసంస్థల్లో అడ్మిషన్ల కోసం దేశవ్యాప్త ఎంట్రన్స్ టెస్టులు నిర్వహించేందుకు కేంద్రం ఎన్‌టీఏను 2017లో స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థగా ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

# యువతే దేశ భవిష్యత్తు: కేటీఆర్

**విద్యార్థుల ఉద్యమానికి బీఆర్ఎస్‌వీ సంఘీభావం**

**ఇందిరాపార్క్‌లో నిరసనలో పాల్గొన్న కేటీఆర్**

**యువశక్తిని తక్కువ అంచనా వేయొద్దని హెచ్చరిక**




**హైదరాబాద్, జూలై 24 మీడియా టుడే**
దేశ రాజధాని ఢిల్లీలో కొనసాగుతున్న విద్యార్థుల ఉద్యమానికి సంఘీభావంగా బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరై విద్యార్థులకు మద్దతు ప్రకటించారు. తన పుట్టినరోజు వేడుకలను రద్దు చేసుకుని నల్లచొక్కా ధరించి నిరసనలో పాల్గొన్న ఆయన, యువత ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆకాంక్షలను గౌరవించడం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ యువతే దేశ భవిష్యత్తు అని స్పష్టం చేశారు. నేటి తరం ఆలోచనలు, అభిప్రాయాలు, పోరాట స్ఫూర్తిని ఎవరూ తక్కువ అంచనా వేయకూడదన్నారు. జెన్‌జెడ్ తరం సామాజిక మాధ్యమాల ద్వారా తమ స్వరాన్ని దేశవ్యాప్తంగా వినిపిస్తోందని, ప్రజాస్వామ్యంలో యువత అభిప్రాయాలకు అత్యంత ప్రాధాన్యం ఉండాలని పేర్కొన్నారు. నేపాల్‌లో యువత ఉద్యమాల ప్రభావంతో ప్రభుత్వంలో మార్పులు చోటుచేసుకున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, యువశక్తిని నిర్లక్ష్యం చేయడం ఏ ప్రభుత్వానికైనా మంచిది కాదని వ్యాఖ్యానించారు.సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన దీక్షకు ప్రధాన స్రవంతి మీడియా తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని కేటీఆర్ ఆరోపించారు. అయినప్పటికీ విద్యార్థులు సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకుని తమ సమస్యలను దేశ ప్రజలకు తెలియజేస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసనలు ప్రతి పౌరుడి హక్కు అని, వాటిని అణచివేయడం కంటే ప్రజల అభిప్రాయాలను వినడం ప్రభుత్వాల బాధ్యత అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపేందుకు వస్తున్న సమయంలో కాంగ్రెస్ నాయకులు తమను అడ్డుకున్నారని కేటీఆర్ ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయ విభేదాలను పక్కనబెట్టి విద్యార్థుల సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడంలో యువత పాత్ర ఎంతో కీలకమని, వారి ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు.అత్యాచార కేసుల్లో నిందితులపై చర్యల విషయంలో వివక్ష కనిపిస్తోందని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారని కేటీఆర్ తెలిపారు. ఆ ప్రశ్నలకు అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశం కోసం, ధర్మం కోసం పనిచేస్తున్నామని చెప్పుకునే వారు ముందుగా యువత ఆవేదనను అర్థం చేసుకోవాలని సూచించారు. దేశవ్యాప్తంగా నిరసన తెలుపుతున్న విద్యార్థుల స్వరాన్ని గౌరవించి వారి సమస్యలకు పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అవసరమైతే మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు కూడా విద్యార్థుల ఉద్యమానికి అండగా నిలుస్తారని కేటీఆర్ తెలిపారు. కరోనా సమయంలోనే పిల్లలే దేశ ముఖచిత్రాన్ని మార్చగల శక్తి అని కేసీఆర్ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. దేశ అభివృద్ధిలో యువత, విద్యార్థుల పాత్ర అత్యంత కీలకమని, వారిలో ఉన్న శక్తి, సామర్థ్యాలను సరైన దిశలో వినియోగిస్తే దేశం మరింత పురోగతి సాధిస్తుందని అన్నారు. విద్యార్థుల ఆకాంక్షలను గౌరవిస్తూ వారి భవిష్యత్తుకు భరోసా కల్పించే విధానాలను ప్రభుత్వాలు అమలు చేయాలని కేటీఆర్ కోరారు.

## హిమాచల్ ప్రదేశ్‌లో ఘోర ప్రమాదం..

**సుమోపై విరిగిపడ్డ కొండచరియలు**



**న్యూఢిల్లీ, జూలై 24:మీడియా టుడే**
హిమాచల్ ప్రదేశ్‌లోని చంబా జిల్లా గిరిజన ప్రాంతం పాంగిలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. కిలాడ్-ఉదయ్‌పూర్ రహదారిపై కడు నాలా సమీపంలో వెళ్తున్న టాటా సుమో వాహనంపై అకస్మాత్తుగా కొండ చరియలు విరిగిపడ్డాయి. భారీగా మట్టితో వాహనం పూర్తిగా కూరుకుపోవడంతో అక్కడికక్కడే 13 మంది మృతి చెందారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, అధికారులు అప్రమత్తమై సహాయక చర్యలు ప్రారంభించారు. ఈ ప్రమాదంలో 13 మంది మృతి చెందినట్లు భర్మౌర్-పాంగా ఎమ్మెల్యే డాక్టర్ జనక్ రాజ్ ధ్రువీకరించారు. ఘటన అనంతరం జిల్లా యంత్రాంగం, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని రక్షణ చర్యలు చేపట్టాయి. వర్షాలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదాల నేపథ్యంలో పర్వత ప్రాంతాల్లో ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## విద్యా వ్యవస్థ సంక్షోభానికి
# ప్రధానే కారణం

**రాహుల్ గాంధీ ధ్వజం**



**న్యూఢిల్లీ, జూలై 24:మీడియా టుడే**
ఢిల్లీలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన.. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. దేశ విద్యా వ్యవస్థ కుప్పకూలిపోవడానికి కేంద్ర విద్యాశాఖ మంత్రే ప్రధాన కారణమని ఆరోపించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, పరీక్షల నిర్వహణలో లోపాలు, విద్యారంగంలో నెలకొన్న గందరగోళానికి ప్రభుత్వ వైఫల్యమే కారణమని విమర్శించారు. ఎంతోమంది విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటమాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్య అనేది దేశ భవిష్యత్తుకు పునాది అని పేర్కొన్న రాహుల్ గాంధీ.. ప్రస్తుత విధానాల వల్ల వేలాది మంది విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారని ఆరోపించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. విద్యా రంగంలో విశ్వాసాన్ని పునరుద్ధరించాలంటే బాధ్యత వహించే వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ కొనసాగుతున్నంత కాలం విద్యా వ్యవస్థలో మార్పులు సాధ్యం కాదని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు.

## మీరు ఇన్‌స్టాలో యాక్టివ్‌గా ఉంటున్నారా?

**కేబినెట్ మంత్రులకు ప్రధాని ప్రశ్న**



**న్యూఢిల్లీ, జూలై 24: మీడియా టుడే**
యువతకు మరింతగా చేరువయ్యేందుకు కేంద్ర మంత్రులు ఇన్‌స్టాగ్రామ్ వంటి వేదికల్లో యాక్టివ్‌గా ఉండాలని ప్రధాని మోదీ పేర్కొన్నారు. శుక్రవారం కేబినెట్ సమావేశం సందర్భంగా మంత్రులకు ఈ మేరకు సూచించారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఎంత మంది యాక్టివ్‌గా ఉంటున్నారని ప్రధాని మోదీ మంత్రులను ప్రశ్నించారు. ప్రస్తుతం దేశంలో యువత ఎక్కువ సమయం సోషల్ మీడియాలోనే ఉంటున్నట్టు చెప్పారు. కాబట్టి ప్రభుత్వం సోషల్ మీడియా వేదికల్లో యువతకు దగ్గరయ్యేందుకు ప్రయత్నించాలని సూచించినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ప్రభుత్వ కార్యకలాపాలకు సంబంధించిన వివరాలను సోషల్ మీడియాలో పోస్టు చేసినంత మాత్రాన సరిపోదని ప్రధాని మంత్రులకు చెప్పినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. సోషల్ మీడియాలో నేరుగా యువతతో టచ్‌లో ఉండాలని ప్రధాని సూచించారు. యువతకు మరింత దగ్గర చేసే రీల్స్ వంటి క్రియేటివ్ కంటెంట్‌ను పోస్టు చేస్తూ ఉండాలని కూడా ప్రధాని సూచించినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. పేపర్ లీక్ నిందితులకు కఠిన శిక్షలు విధించే ముసాయిదా చట్టంపై చర్చ సందర్భంగా ప్రధాని మోదీ ఈ సూచనలు చేసినట్టు తెలుస్తోంది. ఈ బిల్లుకు కేంద్రం ఆమోదం లభించినట్టు కూడా తెలుస్తోంది. పేపర్ లీకేజీలకు పాల్పడే వారికి 10 ఏళ్ల జైలు శిక్ష, రూ. 10 కోట్ల వరకూ జరిమానా విధించేలా నిబంధనలు రూపొందించినట్టు తెలుస్తోంది.

మీడియా టుడే
శనివారం, జూలై 25, 2026

# సేవా కార్యక్రమాలకు రాజకీయ రంగు పూలమడం మంచిది కాదు

**సొంత పార్టీ నాయకులపై విమర్శలు చేయడం సిగ్గుచేటు - Sc ™ఎల్ చైర్మన్ పైడిమల నర్సింగ్**



**మందమర్రి, జులై 24, మీడియా టుడే.**

సేవా కార్యక్రమాలకు రాజకీయ రంగం పులమడం మంచిది కాదని, సొంత పార్టీ నాయకులపై విమర్శలు చేయడం సిగ్గుచేటని ఒఘ సెల్ చైర్మన్ పైడిమల్ల నర్సింగ్ అన్నారు. సోమవారం మందమర్రి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు రోజుల క్రితం గూడెం గుట్టలోని ఒక పాఠశాలలో స్కూల్ బ్యాగులు పంపిణీ కార్యక్రమానికి వస్తున్న పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ దండేపల్లి, లక్షట్ పేట నాయకులు అక్కడ ఉన్న ఫ్లెక్సీలను చించి వేయడం దారుణం అన్నారు. కేవలం ఇది సామాజిక కార్యక్రమం. గతంలో కూడా గడ్డం వెంకటస్వామి, వివేక్ వెంకటస్వామి కూడా విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. ఇది పార్టీ కార్యక్రమం కాదు కాబట్టి అక్కడి స్థానిక నాయకులకు సమాచారం లేదు. నిన్న దండేపల్లి అంబేద్కర్ సంఘ శీ నాయకులు ప్రెస్ మీట్ పెట్టి మరి ఎంపీ వంశీకృష్ణను అవమానించినట్టు మాట్లాడడం, హెచ్చరించడం వారి స్థాయికి తగినది కాదని అన్నారు. అంబేద్కర్ సంఘం నాయకులు అంటే రాజకీయల కు అతీతంగా దళిత వర్గాలకు అండగా ఉండాలని సూచన చేశారు. దండేపల్లి నాయకులు ఎంపీ వంశీ కృష్ణ గారి పట్ల వ్యవహరించే తీరును ఎస్సి సెల్ అధ్యక్షుడు పైడి మల్ల నర్సింగ్ తీవ్రంగా ఖండించాడు. ఈ కార్యక్రమంలో సంఫీ సంతోష్, మద్దెల విజయ్, సుద్దాల రాజ్ కుమార్, సోమవారపు స్వామీ, జూమ్మిడి విశ్వనాథ్, మల్లయ్య తుంగపిండి విజయ్, గడ్డం శ్రీనివాస్ చెప్పకుర్తి శశిధర్,కంది ప్రదీప్, రెడ్డి రాజుల సాయికిరణ్ లు పాల్గొన్నారు.

# నేలకొండపల్లిలో విద్యా సంస్థల బంద్ ప్రశాంతం

**నేలకొండపల్లి జూలై 24 మీడియా టుడే**

నేలకొండపల్లిమండల కేంద్రంలో విద్యా సంస్థల బంద్ ప్రశాంతంగా ముగిసింది.నీట్ పేపర్ లీకేజీకీ వ్యతిరేకంగా విద్యార్థి సంఘాలు పిలుపు మేరకు యువజన కాంగ్రెస్ అధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ లో ఆయా పాఠశాల కు వెళ్లి బంద్ విజయవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ మాట్లాడుతూ ఢీల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్ పేపర్ లీకేజీ వివాదానికి వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.అదే విధంగా విద్యార్థులకు తరుపున ప్రశ్నించే కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ గారిని అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు.కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడవల్లి నాగరాజు,నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ 12వ వార్డు నెంబర్ రాయపూడి రోహిత్,కొమ్మూరి నరేష్,లంజపల్లి వీరబాబు,తోట ధనుష్,కైలాసపు గోపి,గుండు మహేష్, నవీన్,విద్యార్థి నాయకులు పగిడికత్తుల నవీన్,కైలాసపు రేణు,తాత దిలీప్,భూక్య వినయ్,గోపి పండు,నవీన్, వేణు,సాయి, పెరిమల్ల నిశాంత్,తేజ,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు...





# విక్టోరియా మెమోరియల్ హోమ్‌లో
# 'యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్' పంపిణీ



**బాలాపూర్ (మీడియాటుడే ), జూలై 24 (న్యూస్):**

మహేశ్వరం నియోజకవర్గం డాక్టర్స్ కాలనీ డివిజన్ పరిధిలోని విక్టోరియా మెమోరియల్ హోమ్ రెసిడెన్షియల్ హై స్కూల్‌లో తెలంగాణ ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 2026--2027 విద్యా సంవత్సరానికి సంబంధించిన లి"యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్"లతో పాటు విద్యార్థులకు అవసరమైన ఇతర వస్తువుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు స్టూడెంట్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తూ వారి భవిష్యత్తును మరింత మెరుగుపర్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి, డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లెంకి ధన్‌రాజ్ గౌడ్ పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# BLAలు ప్రతి ఇంటికి ఎన్యూమరేషన్ ఫారాలు అందించాలి

**కిచ్చెన్న (KLR) - ఆగస్టు 3 వరకు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలి**

**- కాంగ్రెస్ ఓట్లు కొల్లగొట్టేందుకు బీజేపీ కుట్రలు చేస్తోంది: KLR ఆరోపణ- దేశవ్యాప్త బంద్‌కు ఇండియా కూటమి మద్దతు ప్రకటించిన కిచ్చెన్న**

**బాలాపూర్ (మీడియాటు డే), జూలై 24 (న్యూస్):**

ఓటర్ల సమగ్ర ప్రత్యేక సవరణ (SIR) కార్యక్రమంలో బూత్ లెవల్ ఏజెంట్లు (BLA\T) అప్రమత్తంగా వ్యవహరించాలని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (KLR) సూచించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలు అందించడం, వాటిని నింపించడంలో ప్రజలకు సహకరించడం, అవసరమైతే దీూాలతో సమన్వయం చేసుకుని ఫారాలు అందేలా చూడాలని ఆయన ఆదేశించారు.కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓట్లను గల్లంతు చేసేందుకు బీజేపీ కుట్రలు చేస్తోందని ఖూ= ఆరోపించారు. అందువల్ల ప్రతి దీూూ ఐదుగురు నుంచి పది మంది వరకు పార్టీ కార్యకర్తలను ఎంపిక చేసుకుని ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించాలని సూచించారు. ఇంటి పెద్ద పేరు, ఫోన్ నంబర్ నమోదు చేయడంతో పాటు ప్రతి అర్హుడి ఓటరు నమోదు పూర్తయ్యేలా చూడాలని తెలిపారు.నీట్ ప్రశ్నాపత్రం లీక్ ఘటన, విద్యార్థులపై ఢిల్లీ పోలీసుల లాఠీచార్జీకి నిరసనగా ఇండియా కూటమి దేశవ్యాప్తంగా చేపట్టిన బంద్‌కు కాంగ్రెస్ పూర్తి మద్దతు తెలుపుతోందని KLR పేర్కొన్నారు. తెలంగాణలో కూడా బంద్‌కు మద్దతు ఇవ్వాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఆగస్టు 3 వరకు SIR కార్యక్రమంపై పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని, కాంగ్రెస్ శ్రేణులు, దీూాలు, బూత్ ఏజెంట్లు, గ్రామ, మండల, జిల్లా, మహిళా కమిటీలు సహా అన్ని విభాగాల నాయకులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని కోరారు.

**అప్రమత్తంగా ఉండాలని సూచన**

SIR ఫారాలు స్వీకరించే స్టాల్స్, గ్రామపంచాయతీలు, BLO\T, BLA\ పనితీరును తాను ఆకస్మికంగా పరిశీలిస్తున్నానని KLR తెలిపారు. తన సిబ్బందిని కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి ఓటర్ల నమోదు పురోగతి, ప్రజల్లో అవగాహన స్థాయి, కాంగ్రెస్ శ్రేణుల పనితీరును పరిశీలించాలని ఆదేశించినట్లు వెల్లడించారు.అలాగే ఒక వ్యక్తికి రెండు చోట్ల ఓటు నమోదు ఉండటం చట్టవిరుద్ధమని, ప్రతి ఓటరు ఒకే చోట తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కిచ్చెన్న సూచించారు.



# ప్రభుత్వ విప్ ను సన్మానించిన ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు



**మహబూబ్‌నగర్. జూలై24(మీడియా టుడే):-**

ప్రభుత్వ విప్, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డికి రాష్ట్ర మంత్రి హోదా లభించిన సందర్భంగా శుక్రవారం ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల ఫోరం నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాలతో సత్కరించి తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఫోరం నాయకులు రాజసింహుడు, రవీందర్ రెడ్డి, మహీద్, వెంకట్ నారాయణ మాట్లాడుతూ, యెన్నం శ్రీనివాస్ రెడ్డి. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారని కొనియాడారు. ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధత, సేవాభావం వల్లే ఈ గౌరవస్థానం దక్కిందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి, మహబూబ్ నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో ఎమ్మెల్యే పాత్ర విశేషమని పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, విద్య, వైద్య రంగాల అభివృద్ధి వంటి అంశాల్లో ఆయన కృషి ప్రశంసనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాములు యాదవ్, లలితమ్మ, అంజన్న, మాణిక్య రావు, బుచ్చన్న, చక్రధర్, రియాజోద్దీన్, భాస్కర్, మహినోద్దీన్ తదితరులు పాల్గొని ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు.

# టిఎస్ యుపిఎస్ పాఠశాలల ఉపాధ్యాయులకు ఫౌండేషనల్ లెర్నింగ్ న్యూమరసీ రిమిడియేషన్ శిక్షణా కార్యక్రమం

**మీడియా టుడే వలిగొండ జూలై : 24**

విద్యార్థుల తెలుగు, ఆంగ్లం, గణిత సబ్జెక్టుల్లో అభ్యాస సామర్థ్యాన్ని మరింతమెరుగుపరచడం, ప్రాథమిక అభ్యాస నైపుణ్యాలను బలోపేతం చేయడం లక్ష్యంగా మండలంలోని టి.ఎస్.యూ.పి.ఎస్. పాఠశాలల ఉపాధ్యాయులందరికీ మూడు రోజుల ఎఫ్.ఎల్.ఎన్. రిమిడియేషన్ శిక్షణా కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ శిక్షణా కార్యక్రమానికి మండల విద్యాధికారి శ్రీ భాస్కర్ గారు కోర్స్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు.శిక్షణలో భాగంగా అల్లకుంట శ్రీనివాస్, వై.వి.ఎన్. రెడ్డి, కృష్ణమూర్తి, రమేష్ వనరుల వ్యక్తులుగా (రిసోర్స్ పర్సన్స్) పాల్గొని తెలుగు, ఆంగ్లం, గణిత బోధనలో అనుసరించాల్సిన సమర్థవంతమైన బోధనా పద్ధతులు, రిమిడియేషన్ వ్యూహాలు, విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరచే కార్యాచరణపై ఉపాధ్యాయులకు శిక్షణ అందించనున్నారు.ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలంధర్ రెడ్డి మండల తహసీల్దార్ దశరథ నాయక్ హాజరై ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, ఈ శిక్షణ ద్వారా బోధనా నైపుణ్యాలు మరింత మెరుగుపడి విద్యార్థుల



అభ్యాస స్థాయిలు గణనీయంగా పెరుగుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మూడు రోజుల శిక్షణ ద్వారా ఉపాధ్యాయులు ఆధునిక బోధనా విధానాలు, విద్యార్థుల అభ్యాస లోపాలను గుర్తించి వాటిని అధిగమించే రిమిడియేషన్ పద్ధతులను అవగాహన చేసుకొని, పాఠశాలల్లో సమర్థవ ంతంగా అమలు చేయడం ద్వారా విద్యార్థుల అభ్యాస సామర్థ్యాన్ని మరింత పెంపొంది ంచేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

# మీడియా టుడే కథనానికి స్పందన

మందమర్రి, జులై 24,మీడియా టుడే.



రోడ్డు పై గుంతతో పొంచి ఉన్న ప్రమాదం అనే కథనానికి స్పందించిన అధికారులు. రోడ్డుపై గుంతలను సంబంధిత అధికారులు శుక్రవారం పూడ్చివేశారు. దీనితో ఈ దారి గుండా ప్రయాణించే సింగరేణి కార్మికులు, గ్రామీణ ప్రజలు స్థానిక వ్యాపారులు హర్షం వ్యక్తం చేశారు.

# ఉజ్జయిని మహాంకాళి అమ్మవారిని దర్శించుకున్న బీజేపీ నేత అందెల శ్రీరాములు

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 24 న్యూస్,**



ఆషాఢ మాసం బోనాల ఉత్సవాల సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు కుటుంబ సభ్యులతో కలిసి సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని శ్రీ మహాంకాళి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, సుభిక్షం కలగాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ అర్చకులు అందెల శ్రీరాములు దంపతులకు వేద ఆశీర్వచనం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.బోనాల పర్వదినాన్ని పురస్కరించుకుని ఉజ్జయిని మహాంకాళి ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

# బాలాపూర్ డివిజన్‌లో SIR ప్రక్రియను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 24 న్యూస్,**



మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్‌ఎంసీ పరిధిలోని బాలాపూర్ డివిజన్‌లో కొనసాగుతున్న ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ (ూ×=) కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి పరిశీలించారు. డివిజన్ పరిశీలకులుగా విచ్చేసిన సురేష్ రెడ్డితో కలిసి వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించి, SIR ప్రక్రియ అమలును సమీక్షించారు.ఈ సందర్భంగా ఓటర్ల నమోదు, సవరణలు, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలపై నాయకులు వివరాలు తెలుసుకుని, కార్యక్రమం పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేలా పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు నిరుడు శ్రీరాములు, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చిగిరింత దయాసాగర్ రెడ్డి, నాయకులు బలింగని జంగయ్య, గొరిగే శ్రీశైలం, ఇక్కే శ్రీను, బద్దం రాము గౌడ్, టేకుల సుధాకర్ రెడ్డి, ఇక్కే కొండల్, సంరెడ్డి మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# SIR కార్యక్రమంలో ఓటర్ల సవరణ ప్రక్రియను పరిశీలించిన టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 24 న్యూస్,**

మహేశ్వరం నియోజకవర్గంలోని ప్రశాంతి హిల్స్ డివిజన్-58 పరిధిలోని లెనిన్ నగర్‌లో ఉన్న లేజెమ్ స్కూల్ పోలింగ్ స్టేషన్ల (బూత్ నంబర్లు 197, 199, 200)లో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ (SIR) కార్యక్రమాన్ని టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా బీఎల్‌ఏలు కాట్నే పద్మశ్రీ, సామిడి చరణ్ రెడ్డి, ఇన్‌చార్జి గుమ్మల రవీందర్ రెడ్డి, ఎర్రవల్లి అరుణతో పాటు బీఎల్‌వోలతో కలిసి ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, ఓటర్ల నుంచి పూర్తి చేసిన ఫారాలను స్వీకరించే ప్రక్రియను సమన్వయం చేశారు.ఓటర్లందరూ తమ వివరాలను సక్రమంగా నమోదు చేసి, గడువులోగా ఎన్యూమరేషన్ ఫారాలను సమర్పించాలని సామిడి గోపాల్ రెడ్డి కోరారు. ఓటరు జాబితా పారదర్శకంగా, తప్పులు లేకుండా రూపొందించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు

# డాక్టర్స్ కాలనీలో SIR కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్న కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు నల్లెంకి ధనరాజ్ గౌడ్



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 24 న్యూస్,**

మహేశ్వరం నియోజకవర్గం డాక్టర్స్ కాలనీ డివిజన్‌లో నిర్వహిస్తున్న ూ×= (ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ) కార్యక్రమంలో డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్లెంకి ధనరాజ్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాలనీవాసులను కలిసి ూ×= కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించి, ప్రతి అర్హ ఓటరు తమ వివరాలను సరిచూసుకుని అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని అవగాహన కల్పించారు. ప్రతి ఇంటికీ చేరుకుని ఓటరు నమోదు, సవరణ ప్రక్రియపై ప్రజలకు వివరాలు తెలియజేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని, ప్రతి అర్హ ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ూ×= కార్యక్రమంలో భాగస్వాములు కావాలని నల్లెంకి ధనరాజ్ గౌడ్ కోరారు.

## తుక్కుగూడలో ఏఐటీయూసీ నాలుగో జిల్లా మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ



**బాలాపూర్ మండలం(మీడియాటుడే రిపోర్టర్ ), జూలై 24 న్యూస్**
రంగారెడ్డి జిల్లాలో నిర్వహించనున్న ఏఐటీయూసీ (ఙూ×ఖజ) నాలుగో జిల్లా మహాసభల ప్రచార కార్యక్రమంలో భాగంగా, తుక్కుగూడ పట్టణ కేంద్రంలోని ఫ్యాబ్ సిటీ గేటు వద్ద శనివారం (ఆగస్టు 2) జరగనున్న మహాసభలకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, కార్మిక సమస్యల పరిష్కారమే ఏఐటీయూసీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కార్మికులు, సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షలపై రాజకీయాలు మానుకోవాలి

### బీజేవైఎం జిల్లా నాయకులు మజ్జిగ నరేష్

**మీడియా టుడే, జూలై24/ఆలేరు ఆర్సీ:**



నీట్ పరీక్షల అంశాన్ని రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించకుండా, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అన్ని రాజకీయ పార్టీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని బీజేవైఎం జిల్లా నాయకులు మజ్జిగ నరేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నీట్ పరీక్షల ముసుగులో కాంగ్రెస్ పార్టీతో పాటు కొన్ని ప్రతిపక్షాలు రాజకీయాలు చేస్తున్నాయని, దేశ ప్రజలు ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తున్నారని పేర్కొన్నారు. కొంతమంది రాజకీయ పార్టీలు, కమ్యూనిస్టు వర్గాలు దేశంలో విభజనాత్మక వాతావరణాన్ని సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఆర్టికల్ 370, ఆర్ఎస్ఎస్ వంటి అంశాలను నీట్ పరీక్షలతో ముడిపెట్టడం సరైంది కాదని, సనాతన ధర్మానికి, ఆర్ఎస్ఎస్‌కు, నీట్ పరీక్షలకు మధ్య సంబంధం ఏమిటో ప్రజలకు వివరించాలని ప్రతిపక్షాలను ప్రశ్నించారు .విద్యార్థుల భవిష్యత్తును రాజకీయ ప్రయోజనాల కోసం పణంగా పెట్టడం బాధ్యతారాహిత్యమని పేర్కొన్న ఆయన, దేశ ప్రయోజనాల విషయంలో భారతీయ జనతా పార్టీ రాజీపడదని అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని పేర్కొంటూ, రాజకీయ విమర్శలు ప్రజాస్వామ్య పరిధిలో ఉండాలని, వ్యక్తిగత దూషణలు మరియు విభజనాత్మక రాజకీయాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు.

## తుర్కపల్లి మండలంలో 100% ఓటర్ మ్యాపింగ్ పూర్తి చేసిన బిఎల్ఎలకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సన్మానం

**మీడియా టుడే, జూలై24/ ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) కార్యక్రమంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 100 శాతం ఓటర్ మ్యాపింగ్ పూర్తి చేసిన బూత్ లెవల్ ఏజెంట్లను (బిఎల్ఎలు) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రతి బిఎల్ఎలు చేసిన కృషిని అభినందించిన బీర్ల ఐలయ్య, ఓటరు జాబితా పటిష్టంగా ఉండటం ప్రజాస్వామ్యానికి బలమైన పునాది అని అన్నారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను ఖచ్చితంగా సేకరించి,100 శాతం మ్యాపింగ్ పూర్తి చేసిన బిఎల్ఎల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన బిఎల్ఎలకు సన్మానంతో పాటు నగదు ప్రోత్సాహకాలను అందజేసి వారి సేవలను గుర్తించారు. భవిష్యత్తులో కూడా ఇదే నిబద్ధతతో పార్టీ బలోపేతం, ఓటరు నమోదు కార్యక్రమాల్లో చురుకుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, బిఎల్ఎలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆగిపోయిన రహదారి పనులను పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

### రెండు మూడు రోజుల్లో పనులు ప్రారంభించకపోతే టెండర్ రద్దు చేసి ఇతరులతో పనులు చేయిస్తాం -- మంత్రి హెచ్చరిక

**మీడియా టుడే, జూలై24/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని ఆత్మకూరు(ఎం) మండలం నుంచి మోత్కూరు వెళ్లే ప్రధాన రహదారిలో సుమారు రెండు కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణ పనులు నిలిచిపోవడంతో,ఆ మార్గంలో ప్రయాణిస్తున్న తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు,రవాణా మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రోడ్డు పరిస్థితిని చూసిన వెంటనే అక్కడే ఆగి పరిశీలించారు. మంత్రితో పాటు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి కూడా రోడ్డు పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకుని, పనులు ఎందుకు నిలిచిపోయాయనే విషయంపై సంబంధిత కాంట్రాక్టర్‌కు మంత్రి ఫోన్ ద్వారా వివరణ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్‌తో మాట్లాడిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,రోడ్డు పనులు నిలిచిపోవడానికి గల కారణాలను తెలుసుకుని, ఎట్టి పరిస్థితుల్లోనూ మరో రెండు నుంచి మూడు రోజుల్లో పనులను తిరిగి ప్రారంభించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా యాదగిరిగుట్ట నుండి తుర్కపల్లి రోడ్డులో కొంతమేరకు రోడ్డు నిర్మాణం మిగిలిపోయిందని దానిని కూడా వెంటనే పూర్తి చేయాలని తెలిపారు."నిర్దేశించిన గడువులో పనులు ప్రారంభించకపోతే సంబంధిత టెండర్‌ను రద్దు చేసి, మరో ఏజెన్సీకి అప్పగించి రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయిస్తాం. ప్రజలకు అసౌకర్యం కలిగేలా నిర్లక్ష్యం సహించం" అని మంత్రి కాంట్రాక్టర్‌ను హెచ్చరించారు. దీనికి స్పందించిన కాంట్రాక్టర్, రెండు నుంచి మూడు రోజుల్లోనే రోడ్డు నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించి వేగంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అభివృద్ధి పనుల్లో ఎలాంటి జాప్యాన్ని సహించబోమని పేర్కొన్నారు. ఆలేరు నియోజకవర్గంలో చేపట్టిన ప్రతి అభివృద్ధి పనిని నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేసేలా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.

# వరుణ యాగంతో బీరంగూడ గుట్టలో ఆధ్యాత్మిక వైభవం

### రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలు, రైతులు సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు



**అమీన్పూర్, జూలై 24 (మీడియా టుడే):**
దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలో ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో శుక్రవారం వరుణ జపం, వరుణ హోమం, వరుణ యాగంతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ సుఖశాంతులు, సుభిక్షంతో జీవించాలని సంకల్పిస్తూ ఈ మహాయాగాన్ని నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి దేవనాదం, ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు ప్రహ్లాద్ మరియు వేద పండితులు వేదమంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. యాగంలో భాగంగా 108 పవిత్ర కలశాలను ప్రతిష్ఠించి వరుణ జపం, వరుణ హోమం, రుద్రాభిషేకాలు, కలశాభిషేకాలు నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి సమర్పించి రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రజలకు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఈఓ దేవనాదం మాట్లాడుతూ, దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగానే బీరంగూడ గుట్టలో వరుణ యాగాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రకృతి సమతుల్యత నెలకొని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ, నాల్గవ శతాబ్దానికి చెందిన చారిత్రాత్మక పుణ్యక్షేత్రమైన బీరంగూడ గుట్టలో స్వామివారి అనుగ్రహంతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, రైతులు ఆనందంగా జీవించాలని, ప్రజలందరికీ శాంతి, ఐశ్వర్యాలు కలగాలని సంకల్పించి ఈ యాగాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, వేద పండితులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**నడిగూడెం,జూలై 24(మీడియా టుడే):-**
కేటీఆర్ జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించిన నడిగూడెం బీఆర్ఎస్. కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకొని శు క్రవారం నడిగూడెం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గల సీఎస్సీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బి ఆర్ఎస్ పార్టీ నడిగూడెం మండల సమన్వయ సమితి కమిటీ సభ్యులు ఆనంతుల ఆంజనేయులు మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు, అవసరమైన అన్ని సౌకర్యాలు అందించాలని కోరారు. రోగులకు అవసరమైన వైద్య పరీక్షలను ఆలస్యం చేయకుండా వెంటనే నిర్వహించి, సకాలంలో చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని టీ-హబ్ తరహాలోనే ఆరోగ్య రంగానికి ప్రాధాన్యం ఇచ్చి ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రభుత్వ ఆసుపత్రులను మరింత అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా సీఎస్సీ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ పనిశ్వర రావును కలిసి, ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు, మందులు, పరీక్షలు, పరిశుభ్రమైన వాతావరణం మరియు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు బోనగిరి ఉపేందర్.



మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్. మండల మైనార్టీ నాయకులు జలీల్. ఉద్యమ నాయకులు దున్న ప్రవీణ్. మండల ఉపాధ్యక్షులు దున్న రవి. వార్డు సభ్యులు పోలబోయిన నాగరాజు.. మండవ అనిల్. హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

### దేశ ప్రధానమంత్రి మంత్రులదిష్టి బొమ్మలును తగలపెడుతున్నా

# సిఐఎస్ఐ స్పందించక పోవడం బాధాకరం

### డా జాడి రామరాజు నేత



**న్యూస్ మీడియా టుడే ఏటూరునాగారం**
కాంగ్రెస్ నాయకుల ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజల అభివృద్ధి పే చిత్తశుద్ధి ఉంటే దేవదుల లిఫ్ట్ ఇరిగేషన్ నుండి మైదానప్రాంతానికి తరలించుకు పోతున్నా మంత్రి దిష్టి బొమ్మ తగలపెట్టాలి కాంగ్రెస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే బస్సు డిపో రెవిన్యూ డివిజన్ కొండాయి బ్రిడ్జి పూర్తి చెయ్యాలని ధర్నా చెయ్యండి కానీ నాటి ఎమ్మెల్యే నేటి మంత్రి మెప్పుకోసం చెయ్యకండి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నా రాహుల్ బాబా రేవంతొద్దీన్ డిస్టబొమ్మలు తగలపెడితె బాగుండేది జులై 24 శుక్రవారం రోజున ఏటూరునాగారం మండల కేంద్రం లో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ దేశ ప్రధాన మంత్రిదైన మంత్రులైన నాయకుల దిష్టి బొమ్మలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తగలపెడుతుంటే సర్కిల్ ఇన్స్పెక్టర్ సబ్ ఇన్స్పెక్టర్ కాంగ్రెస్ కార్యకర్తలాగా చూస్తున్నారు కానీ కాంగ్రెస్ నాయకులను నివరించక పోవదానికి ప్రధాన కారణం ఏమిటో చెప్పాలని అన్నారు ప్రభుత్వ అధికారులే కాంగ్రెస్ కార్యకర్తలు గా మంత్రి మెప్పుకోసం పని చేస్తే ప్రజలకు ఏమి న్యాయం చేస్తారో ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఆలోచించాలని అన్నారు అదేవిదంగా కాంగ్రెస్ నాయకులకు ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాల రైతులఅభివృద్ధి పై చిత్తశుద్ధి ఉంటే దేవదుల లిఫ్ట్ ఇరిగేషన్ నుండి మైదాన ప్రాంతానికి నీళ్లు తీసుకెళ్తూ ఏజెన్సీ ప్రాంతాన్ని ఎడారిగా మారుస్తున్నా పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దిష్టి బొమ్మ తగలపెడితే బాగుండేది అన్నారు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల కు ఇచ్చిన హామీలు నెరవేర్చనందుకు రాహుల్ బాబా రేవోంతువోద్దీన్ దిష్టి బొమ్మలు తగలపెడితె బాగుండేది అన్నారు అదేవిదంగా నాటి ఎమ్మెల్యే నేటి తెలంగాణ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఆదేశాల మేరకు అవినీతికె అంబాసిడర్ గా ఉన్నా డీసీసీ అధ్యక్షులు పైడుకుల అశోక్ ఆదేశాలు మేరకు ధర్నా చెయ్యడం బంద్ పెట్టి ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ బస్సు డిపో కొండాయి బ్రిడ్జి పూర్తి చెయ్యాలని చెయ్యండి కానీ మంత్రి మెప్పు కోసం ధర్నాలు చేసి ఏజెన్సీ ప్రాంతం ను ఎడారిగా మార్చడానికి ప్రయత్నం చెయ్యకండి అన్నారు అదేవిదంగా కాంగ్రెస్ నాయకులు అధికారం లో ఉండి పాఠశాలు బంద్ పెట్టి ప్రజలను విద్యార్థులను రెచ్చగొట్టి సాధించేది ఏమి లేదాని అన్నారు అదేవిదంగా ఏజెన్సీ ప్రాంత కాంగ్రెస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ బస్సు డిపో కొండాయి బ్రిడ్జి ఎప్పుడు పూర్తి చేస్తారో మైదాన ప్రాంతనాయకురాలు ములుగు ఇప్పటికైనా ఏటూరునాగారం మంగపేట తాడ్వాయి కన్నాయిగూడెం ప్రజలకు ఏటూరునాగారం కన్నాయిగూడెం మంగపేట తాడ్వాయి వాజేడు వెంకటాపురం మండలం లోని అదివాసి దళిత బహుజన మైనార్టీ వర్గాల అభివృద్ధి పై మంత్రి ని నిల తియ్యండి అన్నారు అదేవిదంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్నా ధర్నాల ప్రజల ను నమ్మించి రాజకీయ లబ్ది కోసం ధర్నా చేస్తున్నా కాంగ్రెస్ పార్టీ ని ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలు అలోచించి భూస్థాపితం చెయ్యాలని బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షులు డా జాడి రామరాజు నేత అన్నారు

# నాయకుని తండాలో ఘనంగా తీజ్ పండుగ వేడుకలు

### - తండా వాసులతో కలిసి నృత్యం చేసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

**మీడియా టుడే, జూలై24/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం నాయకుని తండాలో బంజారా సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించిన తీజ్ పండుగ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సర్పంచ్ ధీరవత్ రవీందర్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తండా మహిళలు, యువతులు సంప్రదాయ బంజారా వస్త్రధారణలో తీజ్ పండుగ ప్రత్యేక నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తండా ప్రజలతో కలిసి సంప్రదాయ నృత్యంలో పాల్గొని సందడి చేశారు. ఆయన తండా వాసులతో కలిసి ఉత్సాహంగా నృత్యం చేయడం అక్కడి ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. స్థానికులు ఆనందోత్సాహాలతో ఆయనకు ఘన స్వాగతం పలికి, ప్రేమాభిమానాలను చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, తీజ్ పండుగ బంజారా సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే గొప్ప పండుగ అని అన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ,కుటుంబ ,సౌభాగ్యం,సుఖశాంతి,మంచి వర్షాలు, సమృద్ధి పంటల కోసం మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకోవడం విశిష్ట సంప్రదాయమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వారి ఆచార వ్యవహారాలను భావితరాలకు అందించే దిశగా అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. తండాల అభివృద్ధితో పాటు విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, విద్యుత్, ఉపాధి వంటి అన్ని రంగాల్లో గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని



అన్నారు. తీజ్ పండుగ సందర్భంగా నాయకుని తండా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి కుటుంబంలో ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖసం తోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గిరిజన సంఘాల ప్రతిని ధులు, మహిళలు, యువత, తండా పెద్దలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### జర్నలిస్టులకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు స్వాధీనం చేయాలని

# మంత్రికీ కోమటిరెడ్డి కి వినతిపత్రం

**మీడియా టుడే, జూలై24/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలంలోని జర్నలిస్టులకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు స్వాధీనం చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి వినతిపత్రం అందచేసిన జర్నలిస్టులు. వినతిపత్రం అందచేత కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఎస్ఎన్ చారి, కాయితాల నర్సిరెడ్డి, వెలిమినేటి జహంగీర్, మోత్కూర్ ప్రదీప్ శర్మ తదితరులు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డికి సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించినారు.



# వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలే మేలు!

**ఎల్‌నినో ప్రభావంతో మండలంలో తీవ్ర వర్షపాత లోటు**

**రైతులు నీటిని పొదుపుగా వినియోగించి ఆరుతడి పంటల సాగు చేపట్టాలి**

**వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి ముప్పిడి.అశోక్ కుమార్**



**మీడియా టుడే, జూలై24/ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని వ్యవసాయ విస్తరణ అధికారి ముప్పిడీ. అశోక్ కుమార్ సూచించారు. శుక్రవారం రోజు ఆత్మకూరు (ఎం)మండలంలోని రాఘావపురం గ్రామపంచాయతీ ఆవరణంలో రైతులకు ఎల్‌నినో వాతావరణ పరిస్థితులు, వర్షాభావ పరిస్థితుల్లో అనుసరించాల్సిన సాగు విధానాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో ఈ పంటకాలంలో సాధారణంగా కురిసే వర్షాలకు బదులు లోటు వర్షపాతం నమోదుకావడం జరిగింది.ఈ పరిస్థితుల్లో రైతులు అందుబాటులో ఉన్న నీటి వనరులను అత్యంత పొదుపుగా వినియోగిస్తూ సాగు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఒక ఎకరం వరి పంటకు వినియోగించే నీటితో మూడు నుంచి నాలుగు ఎకరాల వరకు ఆరుతడి పంటలను సాగు చేయవచ్చని వివరించారు. వరి స్థానంలో కందులు, పొద్దుతిరుగుడు, జొన్నలు, ఆముదం వంటి ఆరుతడి పంటలతో పాటు కూరగాయల సాగు కూడా చేపట్టాలని సూచించారు. అలాగే నీటి వనరులు అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు చేయవచ్చని తెలిపారు. ఒక ఎకరం వరికి అవసరమయ్యే నీటితో రెండు ఎకరాల వరకు ఆయిల్ పామ్ సాగు సాధ్యమవుతుందని, ఈ పంటకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎరుకల.యతీశ్వర్, వార్డ్ సభ్యులు,గ్రామ కార్యదర్శి, రైతులు పురుషోత్తం, నయిమ్, నర్సింహారెడ్డి,జాఫర్, ఆనంద్,బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మొటకొండూర్ మండలంలో విద్యాసంస్థల బంద్



**మీడియా టుడే, జూలై24/ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో దేశవ్యాప్తంగా నీట్ పేపర్ లీక్ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద లక్షలాది మందితో ధర్నా చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జి చేయడందుర్మార్గమని శుక్రవారం రోజు మోటకొండూరు మండల కేంద్రంలో విద్యాసంస్థల ఏబివైఎఫ్ ఏఐఎస్ఎఫ్ ఎస్ఎస్యూఐ విద్యాసంఘాలు మండలంలోని పాఠశాలను బందు పాటించడం జరిగింది.ఏఐఎస్ఎఫ్ ఏబివైఎఫ్ ఎన్ఎస్యూఐ విద్యార్థి సంఘాల నాయకులు ఆలేటి బాలరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము నీట్ పేపర్ లీక్ కారణమైన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఢిల్లీలో జంతర్మంతర్ వద్ద లక్షలాది విద్యార్థులు నిరసన కార్యక్రమం చేస్తుండగా కేంద్ర బలగాలతో లాఠీ చార్జీలు చేసి బాష్ప వాయువు ఉపయోగించి లాఠీలకు ఇనపసులను కొట్టి విద్యార్థులపై రాక్షస తత్వాన్ని చూపిస్తూ జంతర్ మంతర్ రక్తమడుగులై పారించి.రాళ్లతో విసురుతూ విద్యార్థులను చితకబాదిన కేంద్ర ప్రభుత్వం మూర్ఖత్వం అని ఖండిస్తూ నీటి విద్యార్థులకు ధర్మాలో నిరక్షితంగా కొట్టి కాళ్లు చేతులు విరిగిహాస్పటల్లో చికిత్స పొందుతున్న విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి.నీటి విద్యార్థులకు న్యాయం చేయాలి.కేంద్ర విద్యా శాఖమంత్రి ధర్మేందర్ ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ మోటకొండూరు మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలను విజయవంతంగా బంధు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు గాదగాని మణికంఠ బీస సాయి ఎన్ఎస్యూఐ విద్యార్థి సంఘం నాయకులు ఈప్పు మహేష్ ఏఐవైఎఫ్ మండల నాయకులు గొట్టిపాముల సునీల్ కుమార్ బీరకాయల మధు మారబోయిన భార్గవి దీక్షిత గాజరాజ అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# వరి వద్దు ప్రత్యామ్నాయ పంటలు ముద్దు

**మండల వ్యవసాయ అధికారి బోయినపల్లి రాము**



**మర్కూక్ జూలై 24(మీడియా టూ డే )** సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం దామరకుంట గ్రామంలో ఎల్‌నినో ప్రభావం పై రైతులకు అవగాహన కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి బోయినపల్లి రామునిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వానాకాలంలో ఎల్‌నినో ప్రభావం కారణంగా సాధారణం కంటే వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉండని రైతులకు తెలిపారు.ఈ పరిస్థితుల్లో అధిక నీటి అవసరమున్న వరి పంట సాగును తగ్గించి, తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలైన పత్తి, కంది, పెసర, మినుము, జొన్న, సజ్జ, మొక్కజొన్న వంటి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. అలాగే వాన నీటిని నిల్వ చేయడానికి ఫార్మ్ ఫాండ్ ( పంట కుంటలు) నిర్మించడం వల్ల ఆరుతడి పంటలకు నీటి వినియోగానికి ఉపయోగపడతాయి అలాగే చేపలు పెంపడానికి కూడా ఉపయోగపడతాయి అలాగే ఆయిల్ పామ్ పంట సాగు నిదానం మరియు దాని వల్ల కలుగు లాభాలను వివరించడం జరిగింది. అలాగే అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగిస్తూ నేల తేమను కాపాడే యాజమాన్య పద్ధతులను పాటించాలని, వ్యవసాయ శాఖ సూచించిన పంటలనే సాగు చేసి నష్టాలను తగ్గించుకోవాలనిరైతులకువివరించారు.రైతులు వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలని అవసరమైన సాంకేతిక సలహాల కోసం తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరసింహులు గారు ఉప సర్పంచ్ గారు టెక్నికల్ అసిస్టెంట్ కమలాకర్ రెడ్డి గారు మండల మెడికల్ ఆఫీసర్, ఏఎన్ఎం, పంచాయతీ సెక్రటరీ వార్డు సభ్యులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లాలో బాధితులు పోగొట్టుకున్న/చోరికి గురైన

## (65 లక్షల విలువ గల) 236 మొబైల్ ఫోన్లు బాధితులకు తిరిగి ఇవ్వడం జరిగినది

**ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్**

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూలై 24**

65 లక్షల విలువైన 236 పోయిన, చోరీ మొబైల్స్ రికవరీ బాధితుల ముఖాల్లో చిరునవ్వులు జిల్లాలో ఇప్పటివరకు 500 మొబైల్ ఫోన్లు బాధితులకు అప్పగించిన వనపర్తి పోలీసులు బాధితుల కృతజ్ఞతల మధ్య మొబైల్ ఫోన్ రికవరీ మేళా ఎంతో ఫోన్ పోయిందా. సీఈఐఆర్ లో ఫిర్యాదు చేయాలి పోగొట్టుకున్న మొబైల్స్ తిరిగి పొంది సంతోషం వ్యక్తం చేసి, జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలియజేసిన బాధితులు.ప్రజల కష్టార్జిత ఆస్తిని తిరిగి వారికి చేర్చడం పోలీసుల బాధ్యత మాత్రమే కాదు, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే బాధ్యత కూడా. ఆధునిక సాంకేతికతను సమర్థంగా వినియోగిస్తూ సీఈఐఆర్ వ్యవస్థ ద్వారా పోయిన, చోరీకి గురైన మొబైల్ ఫోన్లను గుర్తించి బాధితులకు అందించడం వనపర్తి జిల్లా పోలీసుల సేవాభావానికి నిదర్శనమని జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్., గారు అన్నారు.ప్రస్తుత సమాజంలో మొబైల్ ఫోన్ లేనిదే ఎలాంటి పని జరగని సందర్భంలో మన కు అత్యంత విలువైనది, తక్కువ సమయంలో ఎక్కువ పని చేసే సాంకేతిక పరికరం మొబైల్ ఫోన్. మొబైల్ ఫోన్లో అన్ని వివరాలు, అన్ని జ్ఞాపకాలు, అన్ని లావాదేవీలకు సంబంధించిన అప్లికేషన్లు ఉంటాయి, సాధారణంగా ప్రజలు మొబైల్ ఫోన్లను పోగొట్టుకోవడం, దొంగలించ బడటం జరుగుతుంది. తిరిగి వాటిని సంపాదించాలంటే, తిరిగి వాటిని సంపాదిం చాలంటే,ఈ బాధితులు వెంటనే https:// www. ceir.gov.in అనే వెబ్సైట్ లో లేదా దగ్గర్లో ఉన్న పోలీస్టేషన్లో సంప్రదించాలని ఎస్పీ గారు తెలియజేశారు. **వనపర్తి జూలై -24:** శుక్రవారం రోజున జిల్లా పోలీసు కార్యాలయం సమావేశ భవనంలో మొబైల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి జిల్లాలో ప్రజలు వివిధ బాధితులు దాదాపు మధ్యతరగతి కుటుంబీకులు, బీదవారు వారు ఎంతగానో కష్టపడి కొనుకుని వివిధ రూపాల్లో పోగొట్టుకొన్న, దొంగలించబడిన, మొబైల్ ఫోన్లను తిరిగి సంపాదించడం కోసం జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్., గారు ప్రత్యేక చొరవతో వనపర్తి సిసిఎస్ సీఐ, పవార్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లాలోని కొత్తకోట, వనపర్తి, ఆత్మకూరు, 3సర్కిళ్ల నుంచి 10మంది అధికారుల సిబ్బందితో కలిసి 3 ప్రత్యేక రికవరీ బృందాలను ఏర్పాటు చేసి నెల రోజుల వ్యవధిలో దాదాపు వివిధ రాష్ట్రాల నుండి జిల్లాలో మొబైల్ ఫోన్లను రికవరీ చేసి పోగొట్టుకున్న, చోరీకి గురైనటువంటి బాధితులకు 236 మొబైల్ ఫోన్లు (దాదాపు 65 లక్షల విలువ చేసే ) వివిధ ప్రాంతాల నుండి తెప్పించి బాధితులకు తిరిగి అందజేశారు, అట్టి మొబైల్ ఫోన్లు, తెలంగాణ -196 (ఫోన్లు), ఆంధ్రప్రదేశ్ -15, కర్ణాటక- 08 , కేరళ-02 , మధ్యప్రదేశ్-06, మహారాష్ట్ర -- 09 , రాష్ట్రాల నుండి ఈ మొబైల్స్ ను రికవరీ చేశారు. జిల్లాలో ఈ సంవత్సరం ఇప్పటివరకు 500 మొబైల్ ఫోన్లను బాధితులకు తిరిగి అందజేయడం జరిగింది. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని పోగొట్టుకున్నటువంటి మొబైల్ ఫోన్లను తిరిగి రాబట్టి బాధితులకు అందజేయడం జరుగుతుందని ఎస్పీ హామీ ఇచ్చారు. బాధితులు మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వెంటనే పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని ఫిర్యాదుకు ఎలాంటి మీసేవ సెంటర్లలో చలాన్లు కట్టవలసిన అవసరం లేదని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరికీ నిత్యావసరమైనది, దీనిని కమ్యూనికేషన్ కోసం, ఆన్లైన్ విద్య కోసం వినియోగిస్తున్నాం, మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాన్ వర్డ్స్, సోషల్ మీడియా అకౌంట్స్, వ్యక్తిగత ఫోటోలు మొదలైన వంటివి ఫోన్ లో నిక్షిప్తం చేసుకుంటున్నాము అన్నారు, మొబైల్ చోరీకి గురైనా, పోగొట్టుకున్నా అందులో ఉన్న సమాచారం పోతుంది. నేరగాళ్లు మొబైల్ దొంగిలించి, వీక్ పాస్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే, గూగుల్ పే తదితర మధ్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహా డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతున్నారు. సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికి ఇటీవల (డిపార్ట్మెంట్ ఆఫ్ టెలి-కమ్యూనికేషన్) జజ×= పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ఈపోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందని ఎస్పీ గారు వివరించారు. ఒక్కో మొబైల్ రికవరీ చేయడానికి సైబర్ వారియర్స్ పోలీస్, టెక్నికల్ టీం పోలీసు సిబ్బంది చాలా కృషి చేశారు. పోలీసు ప్రజల ఆస్తుల రక్షణలో అనుక్షణం ప్రజల పక్షాన పని చేస్తుంది, తప్పుడు ప్రవర్తన కలిగిన వ్యక్తులకు, నేరాలకు పాల్పడే వారికి ఫ్రెండ్లీ పోలీస్ ఉండదు, సామాన్యుల పట్ల మాత్రమే ఫ్రెండ్లీ పోలీస్ అన్నారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే జజ×= పోర్టల్ ( హ్ట్టు://ఒఒఒ.ఎఎఅఱ.గ్రశీఙ.ఱఅ ) నందు నమోదుచేసి ,



సంభందిత పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇచ్చి మొబైల్ ను బ్లాక్ చేయించాలన్నారు. ప్రజలు, వినియోగదారులు ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసేటప్పుడే అట్టి షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకో వాలని సూచించారు. సెల్ ఫోన్ దొంగలు దొంగిలించిన ఫోన్ లను మొబైల్ షాప్ లలో అమ్ముతున్నారని, తక్కువ ధరకు వస్తుందని దొంగిలించబడిన ఫోన్ అని తెలియక కొనుగోలు చేసి అమాయక ప్రజలు మోసాలకు గురి అవుతున్నారని అన్నారు. ఎవరైనా దొంగిలించబడిన ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసినట్టైతే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. పోలీసుశాఖ కృత నిశ్చయంతో పనిచేసి ఈరోజు పెద్దమొత్తంలో ఫోన్స్ రికవరీ చేసి ఇక్కడ భాధితులకు అందించడం జరిగిందని ఎస్పీ గారు అన్నారు. పోలీసుశాఖకు ధన్యవాదాలు తెలిపిన మొబైల్స్ పొందిన బాధితులు.. పోయిన మొబైల్ ఫోన్లు మళ్లీ దొరకడనుకున్న బాధితులు జిల్లా పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంభందిత బాధితులు జిల్లా ఎస్పీ గారికి, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ చోరీ మొబైల్స్ రికవరీలో ప్రతిభ చూపిన సీసీఎస్, పోలీసు మరియు ప్రత్యేక పోలీసు బృందాలు సిసిఎస్ సీఐ, పవార్ అశోక్ కుమార్, ఎస్సై, రామరాజు, ఏఎస్ఐ, తిరుపతిరెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు: ఎన్.రాజగౌడ్, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణయ్య, బాలయ్య, రాఘవేందర్, కానిస్టేబుళ్లు: బిర్లడి స్వామి, మురళి కృష్ణ, సమరసింహారెడ్డి, మురళి, సత్యనారాయణ, భూపాల్ లను ఎస్పీ గారు క్యాష్ రివార్డ్ అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, గిరిబాబు, వనపర్తి డిఎఆర్ డిఎస్పీ, బాలాజీ నాయక్, సిసిఎస్ సీఐ, పవార్ అశోక్ కుమార్, డిసిఆర్బి బ్రాంచ్ సీఐ, నరేష్, వనపర్తి సీఐ, సుగంధర రత్నం, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూరు సీఐ, శివకుమార్, వనపర్తి సిసిఎస్ ఏఎస్సై, తిరుపతి రెడ్డి, ప్రత్యేక బృందం పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ట్రో సమస్యలపై నిర్లక్ష్యం వద్దు

**ముందస్తు జాగ్రత్తలే ప్రాణరక్షణ**

**వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు, సెల్యూలైటిస్‌పై అప్రమత్తంగా ఉండాలి**

**జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో మెడికవర్ వైద్యుల అవగాహన సదస్సు**



**జగిత్యాల మీడియా టుడే జూలై 24**

జీర్ణకోశ సంబంధిత వ్యాధులు, కాలేయం, ప్యాంక్రియాస్ సమస్యలు, సెల్యూలైటిస్‌తో పాటు వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల విషయంలో ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వైద్య నిపుణులు సూచించారు. శుక్రవారం జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మెడికల్ గ్యాస్ట్రో నిపుణుడు డాక్టర్ దిలీప్ రెడ్డి, క్రిటికల్ కేర్ నిపుణుడు డాక్టర్ ఉపేందర్ రెడ్డి, అనస్థీషియా విభాగాధిపతి డాక్టర్ వినయ్ పాల్గొని ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించారు.వైద్యులు మాట్లాడుతూ... వర్షాకాలం ప్రారంభం కాగానే డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికున్‌గున్యా, వైరల్ జ్వరాలు, గ్యాస్ట్రో ఇన్‌ఫెక్షన్లు అధికంగా నమోదవుతున్నాయని తెలిపారు. జ్వరం వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించకుండా స్వయంగా మందులు వాడటం లేదా మెడికల్ షాపుల్లో మాత్రలు కొనుగోలు చేసి వాడటం ప్రమాదకరమని హెచ్చరించారు.గ్యాస్ట్రో సమస్యల్లో చిన్న పేగు, పెద్ద పేగు, కాలేయం (లివర్), ప్యాంక్రియాస్‌కు సంబంధించిన వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తిస్థాయిలో నయం చేసే అవకాశం ఉంటుందన్నారు. మద్యపానం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ఆధునిక జీవనశైలి కారణంగా జీర్ణకోశ వ్యాధులు వేగంగా పెరుగుతున్నాయని పేర్కొన్నారు.పొట్ట పైభాగంలో తీవ్రమైన నొప్పి వచ్చి వెన్ను వైపు వ్యాపిస్తే దానిని ప్యాంక్రియాటైటిస్‌గా అనుమానించాలని, వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అలాగే కాలేయంలో ఏర్పడే లివర్ సిస్టులు స్కానింగ్ ద్వారా గుర్తించి మందులు లేదా అవసరమైతే చిన్న శస్త్రచికిత్స ద్వారా శాశ్వతంగా తొలగించవచ్చని వివరించారు.

**సెల్యూలైటిస్‌ను నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయం**

చర్మం కింద ఉండే కణజాలానికి బ్యాక్టీరియా సోకడం వల్ల వచ్చే సెల్యూలైటిస్ వ్యాధి ఎక్కువగా కాళ్లలో కనిపిస్తుందని వైద్యులు తెలిపారు. చర్మం ఎర్రబడటం, వాపు, తీవ్రమైన నొప్పి, వేడి పుట్టడం ప్రధాన లక్షణాలని చెప్పారు. మధుమేహంతో బాధపడేవారు, కాలిన గాయాలు లేదా చిన్న గాయాలు ఉన్నవారు ఎక్కువగా ఈ వ్యాధి బారిన పడే అవకాశం ఉందన్నారు. ప్రారంభ దశలో యాంటీబయోటిక్ చికిత్సతో పూర్తిగా నయం చేయవచ్చని, నిర్లక్ష్యం చేస్తే ఇన్ఫెక్షన్ రక్తంలోకి వ్యాపించి సెప్సిస్‌కు దారితీసి ప్రాణాపాయ పరిస్థితులు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు.రోగులకు శస్త్రచికిత్స పేరుతో భయపడాల్సిన అవసరం లేదని, అత్యాధునిక సాంకేతికతతో నాణ్యమైన వైద్య సేవలను మెడికవర్ అందిస్తోందని వైద్యులు తెలిపారు.మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, చంద్రశేఖర్, సాయితేజ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటం,నిరసిస్తే లాఠీచార్జ్, దాడులా?

**మోదీ ప్రభుత్వం సమాధానం చెప్పాలి!**

**విద్యార్థి యువజన సంఘాల డిమాండ్**



**మీడియా టుడే, జూలై24/ఆలేరు ఆర్సీ:** నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ఘటన, విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం ఆడుకుంటున్న తీరు, న్యాయం కోసం పోరాడుతున్న విద్యార్థులను పట్టించుకోకుండా వారిపై అణచివేతకు పాల్పడడం, పార్లమెంట్ సమీపంలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రగతిశీల యువజన సంఘం పి.వై.ఎల్. రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్, ఏ ఐ వై ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పేరబోయిన మహేందర్ లు అన్నారు. విద్యార్థి సంఘాలు ఇచ్చిన రాష్ట్రవ్యాప్త బంద్ పిలుపులో భాగంగా శుక్రవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో విద్యాసంస్థల బంద్ ను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పేరబోయిన మహేందర్ లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో ముడిపడి ఉన్న నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ని వెంటనే పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణలో వరుస వైఫల్యాలు, విద్యార్థుల భవిష్యత్తుపై నిర్లక్ష్యం, న్యాయం కోసం పోరాడుతున్న విద్యార్థులపై అణచివేత చర్యలు ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని అన్నారు. నీట్ అక్రమాల కారణంగా విద్యార్థులు తీవ్ర మానసిక వేదనకు గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నా, అనేక మంది విద్యార్థులు న్యాయం కోసం నిరాహార దీక్షలు చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం స్పందించకుండా ఉండడం దుర్మార్గమని విమర్శించారు. పైగా తమ హక్కుల కోసం పార్లమెంట్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయించడం ప్రజాస్వామ్య హక్కులపై దాడి అని అన్నారు. నీట్ పేపర్ లీకేజీ, పరీక్షల నిర్వహణలో జరిగిన వైఫల్యాలు, విద్యార్థుల ప్రాణనష్టాలు, నిరసన తెలిపిన విద్యార్థులపై జరిగిన పోలీసు దాడులకు ప్రధానమంత్రి నైతిక బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలని బేజాడి కుమార్, పేరబోయిన మహేందర్ లు డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి, నీట్ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థి, యువజన, ప్రజాసంఘాలు ఐక్యంగా పోరాటాలను మరింత ఉధృతం చేస్తాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి, ఉపాధ్యక్షులు కంబాల వెంకటేష్,తోటకూరి శేఖర్, నాయకులు కోనేరి శ్రీనివాస్, రవికుమార్,వెంకటేష్, రంజిత్,తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావం -- ప్రత్యామ్నాయ పంటల ప్రభుత్వ రాయితీలపై రైతులకు అవగాహన సదస్సు



**మీడియా టుడే వలిగొండ జూలై : 24**

వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ మరియు ఆయిల్‌ఫెడ్ సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు ఎల్‌నినో ప్రభావం, ప్రత్యామ్నాయ పంటల సాగు, ఆయిల్ పామ్ సాగు, కూరగాయల సాగు, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి అంజనీ దేవి మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. వరికి బదులుగా జొన్న, సజ్జ, రాగి, కందులు, పెసర, మినుములు, వేరుశెనగ, నువ్వులు, ఆముదం వంటి తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. శాస్త్రీయ యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా దిగుబడి నష్టాలను తగ్గించవచ్చని తెలిపారు. ఆయిల్‌ఫెడ్ జిల్లా మేనేజర్ ప్రవీణ్ రెడ్డి ఆయిల్ ఫామ్ ప్రాముఖ్యతను వివరిస్తూ, మొదటి సంవత్సరం నుంచే సరైన యాజమాన్య పద్ధతులు, సమయానికి తగిన మోతాదులో ఎరువులు, నీటి నిర్వహణ చేపడితే అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ఒకసారి ఆయిల్ పామ్ తోటను ఏర్పాటు చేస్తే సుమారు 30 సంవత్సరాల పాటు స్థిరమైన ఆదాయం పొందే అవకాశం ఉంటుందని, రైతులు ఆయిల్ పామ్ సాగుపై దృష్టి సారించాలని కోరారు. ఆయిల్ పామ్ మొక్కలు రైతులకు ఒక్కో మొక్కకు 20 రూపాయలు మాత్రమే చెల్లించి ఆయిల్‌ఫెడ్ నర్సరీల ద్వారా అందజేయబడతాయని తెలిపారు. డ్రిప్ సేద్యానికి ఎస్సీ/ఎస్టీ రైతులకు 90%, బీసీ రైతులకు 80%, ఓసీ రైతులకు 5 ఎకరాల వరకు 80%, 5 ఎకరాలకు పైబడిన వారికి 70% సబ్సిడీ అందజేయబడుతుందని వివరించారు. అదనంగా ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు మొదటి నాలుగు సంవత్సరాల పాటు యాజమాన్య ఖర్చులు, అంతర పంటల సాగు కోసం ఎకరానికి 4,200/- రూపాయల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేయబడుతుందని తెలిపారు. ఉద్యానవన శాఖ అధికారి కవిత మాట్లాడుతూ, ఎఐడిహెచ్ పథకం కింద మామిడి, జామ, నిమ్మ, బత్తాయి, డ్రాగన్ ఫ్రూట్ వంటి పండ్ల తోటల ఏర్పాటుకు సబ్సిడీ అందజేయబడుతుందని తెలిపారు. అలాగే మల్చింగ్ వినియోగించే రైతులకు మరియు బంతిపూల సాగు చేసే రైతులకు ఎకరానికి 8,000/- రూపాయల వరకు రాయితీ అందుబాటులో ఉందని వివరించి, రైతులు ఉద్యానవన శాఖ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏర్పుల వెంకటేష్, ఉప సర్పంచ్ అంబటి సాయి, ఆయిల్‌ఫెడ్ జిల్లా మేనేజర్ ప్రవీణ్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి అంజనీ దేవి ఉద్యానవన శాఖ అధికారి కవిత, వ్యవసాయ విస్తరణ అధికారి (ఎఇఓ) కిరణ్, ఉద్యానవన విస్తరణ అధికారి (హెచ్ఇఓ) నర్సింహ, ప్రశాంత్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పులిపల్పుల రాములు, రసూల్, జడిగ సత్తయ్య , బాలయ్య తో పాటు పలువురు రైతులు పాల్గొని అధికారులతో తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని వాతావరణ మార్పులకు అనుగుణంగా శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అవలంబించి అధిక ఆదాయం పొందాలని అధికారులు రైతులకు పిలుపునిచ్చారు.

# దేశ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి

## మండల కేంద్రంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

**మీడియా టుడే వలిగొండ జూలై : 24**

నీట్ పేపర్ లీకేజీ ఘటనకు నిరసనగా, దేశ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, ఎన్‌టిఏ (నాటా)ను రద్దు చేయాలని, ఢిల్లీలో విద్యార్థులు, యువతపై జరిగిన దాడులపై పారదర్శకంగా విచారణ జరిపించాలని, దేశంలో విద్యా కేంద్రీకరణ విధానాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం రోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పిలుపునివ్వడం జరిగినది. ఈ పిలుపులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్, మోడల్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలను బంద్ చేసి నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వేముల నాగరాజు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు వెల్లంకి మహేష్ మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీ దేశ విద్యా వ్యవస్థపై విద్యార్థుల విశ్వాసాన్ని దెబ్బతీసిందని అన్నారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్‌టిఏను రద్దు చేసి పారదర్శకమైన, విశ్వసనీయమైన పరీక్షల నిర్వహణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన చేపట్టిన విద్యార్థులు, యువతపై జరిగిన దాడులను తీవ్రంగా ఖండిస్తూ ఆ ఘటనలపై నిష్పాక్షికంగా, పారదర్శకంగా విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా దేశంలో విద్యా కేంద్రీకరణ విధానాలను వెంటనే వెనక్కి తీసుకొని, రాష్ట్రాల హక్కులను పరిరక్షించే ప్రజాస్వామ్య, సమాన విద్యా విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు అలాగే, నీట్ పేపర్ లీకేజీ కారణంగా మనస్థాపానికి గురై మరణించినట్లు పేర్కొనబడుతున్న 20 మంది విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 1 కోటి చొప్పున నష్టపరిహారం అందించడంతో పాటు, వారి కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు సాయి, నాయకులు బత్తిని మధు, కార్తీక్, ఎస్ఎఫ్ఐ నాయకులు నాగిళ్ల కార్తీక్, చంద్ర, వరికుప్పల ఉదయ్, భువనగిరి సాయి, ఏఐవైఎఫ్ మండల నాయకులు కనకబోయిన నందు, ఏఐఎస్ఎఫ్ కో కన్వీనర్ కన్నబోయిన శివసాయి, తోట దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.







## జాతీయ పిలుపు మేరకు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో

# ఘనంగా భారత్ బంద్ విజయవంతం

**విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్- నీట్ అక్రమాలు, పేపర్ లీకేజీలు,**

**విద్యార్థులపై పోలీసుల దాడులను ఖండించిన విద్యార్థి సంఘాలు.**

**మీడియా టుడే అచ్చంపేట (జూలై 24):**

దేశవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ తదితర వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల జాతీయ పిలుపు మేరకు నిర్వహించిన భారత్ బంద్ నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో విజయవంతమైంది. బంద్‌కు విద్యార్థులు, యువజనులు, ప్రజాసంఘాలు విశేషంగా మద్దతు తెలపగా, జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. విద్యార్థి సంఘాల నాయకులు భారీ ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వ విద్యా విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం నిరసన సభ నిర్వహించి కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి బలుమల ప్రేమ్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారా సింగ్ లు మాట్లాడుతూ దేశ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే విధానాలను విద్యార్థి సంఘాలు ఎన్నటికీ సహించబోవని స్పష్టం చేశారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే నీట్ వంటి జాతీయ స్థాయి పరీక్షల్లో వరుసగా వెలుగుచూస్తున్న పేపర్ లీకేజీలు, అక్రమాలు, అవకతవకలు దేశ విద్యా వ్యవస్థపై తీవ్ర అనుమానాలను కలిగించాయని అన్నారు. విద్యార్థులు రాత్రింబవళ్లు కష్టపడి చదివినా, పరీక్షల నిర్వహణలో జరుగుతున్న నిర్లక్ష్యం వల్ల వారి భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ పరీక్షల అక్రమాలపై దేశ అత్యున్నత స్థాయిలో సమగ్ర, నిష్పక్షపాత విచారణ జరిపి అసలు బాధ్యులను గుర్తించి కఠిన చర్యలుతీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జాతీయ పరీక్షల నిర్వహణలో పూర్తి పారదర్శకత, బాధ్యతాయుత వ్యవస్థను నెలకొల్పాలని, విద్యార్థుల విశ్వాసాన్నిపునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్ అక్రమాలు, పేపర్ లీకేజీలపై నిరసన తెలపడానికి శాంతియుతంగా చేరుకున్న విద్యార్థి, యువజన సంఘాల నాయకులు, కార్యకర్తలపై పోలీసులు వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండించారు. ఎలాంటి హింసకు పాల్పడని విద్యార్థులను బలవంతంగా చెదరగొట్టడం, లాఠీలతో దాడి చేయడం, ఈడ్చుకుంటూ పోలీసు వాహనాల్లోకి ఎక్కించడం, మహిళా నాయకులను సైతం అడ్డుకోవడం, పలువురు నాయకులను అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్య విలువలను కాలరాసే చర్యలని అన్నారు. ప్రశ్నించే గొంతులను లాఠీలతో అణచివేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నప్పటికీ, విద్యార్థి ఉద్యమాలను ఎవరూ అణచలేరని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి, ముఖ్యంగా విద్యార్థులకు శాంతియుతంగా నిరసన తెలిపే రాజ్యాంగబద్ధ హక్కు ఉందని, ఆ హక్కును హరించే ప్రతి చర్యను దేశ ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. విద్యను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించు కోవాలని, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని, విద్యకు తగిన నిధులు కేటాయించాలని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని, ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన, సమాన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత పాటించి విద్యార్థుల భవిష్యత్తుకు పూర్తి భరోసా కల్పించాలని కోరారు. అవసరమైతే దేశవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని, విద్య హక్కు పరిరక్షణ కోసం చివరి వరకు పోరాడుతామని హెచ్చరించారు. ఈ భారత్ బంద్ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు, విద్యార్థి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని బంద్‌ను విజయవంతం చేశారు. వివిధ విద్యాసంస్థల విద్యార్థులు స్వచ్ఛందంగా నిరసనలో పాల్గొని విద్యా వ్యవస్థను కాపాడాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




# విజయవంతంగా ముగిసిన విద్యా సంస్థల బంద్!



**త్రిపురారం మండలం నల్లగొండ జిల్లా**
**మీడియా టుడే రిపోర్టర్**

విద్యార్థులపై జరుగుతున్న అన్యాయాలకు , శ్రీచీజుజు అక్రమాలకు ,విద్యార్థులపై లాఠీచార్జీ విద్యార్థులకు మద్దతుగా నిలిచిన లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారు మరియు ప్రియాంక గాంధీలా అక్రమ అరెస్టు పై నిరసనగా నేడు టిపిసిసి మరియు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల బంద్ పిలుపు మేరకు సాగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్ రెడ్డి భాను చందర్ రెడ్డి గారి ఆదేశానుసారం త్రిపురారం మండలంలోని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండెబోయిన వేణు గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థుల బంద్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ,విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్ర ప్రభుత్వం పై కాంగ్రెస్ అగ్రనేత పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పకుండా వ్యవహరిస్తున్న బిజెపి ప్రభుత్వం నిర్బంధ ధోరణి అవలంబిస్తుందని మండిపడ్డారు. మోడీ ఇంటి ముందు ప్రతిపక్ష నేతలు రాహుల్ గాంధీ గారు మరియు ప్రియాంక గాంధీలను ధర్నా చేస్తున్న సందర్భంలో అక్రమంగా అరెస్టులకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. పరీక్షల లీకేజీతో మంది విద్యార్థుల భవిష్యత్తు అధికారంలోకి నెట్టబడిందని ఈ వైఫల్యానికి బాధ్యత వహిస్తూ తక్షణమే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలన్నారు. దేశ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ విద్యార్థుల ,పేద వర్గాల పక్షాన గళం విప్పుతోందని పేర్కొన్నారు. అనంతరం అక్రమ అరెస్టులను ఖండించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ నాయకులు ,గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు ,యూత్ కాంగ్రెస్ కార్యకర్తలున్నారు.

## వ్యవసాయ రంగంలో వాతావరణ మార్పులకు అనుగుణంగా రైతులు శాస్త్రీయ సాగు పద్ధతులను అవలంబించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ సూచించారు.




**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూలై 24**

శుక్రవారం పానగల్ మండలంలోని రాయిన్‌పల్లి, బుసిరెడ్డిపల్లి గ్రామాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి రైతులతో అవగాహన సమావేశం నిర్వహించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవడంతో పాటు, నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ వాతావరణ సహిత వ్యవసాయ పద్ధతులను పాటించాలని రైతులకు సూచించారు. అలాగే, భూమి ఆరోగ్యం పట్ల రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మట్టి నమూనాలను క్రమం తప్పకుండా పరీక్షించి, భూసార పరీక్షల నివేదికల ఆధారంగా ఎరువుల వినియోగం చేపట్టాలని సూచించారు. భూసారాన్ని కాపాడడం ద్వారా దిగుబడులు పెరగడంతో పాటు వ్యవసాయం స్థిరమైన అభివృద్ధి దిశగా సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, పి.డి. డీఆర్డిఒ ఉమాదేవి, తహసిల్దార్, ఎంపీడీఓ, క్షేత్ర స్థాయి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## కోడిత్యాల నరేందర్ గుప్తా-పద్మ దంపతులను, సోలిపురం మల్లారెడ్డిలను సన్మానించిన పల్లెర్ల చేనేత సహకార సంఘం పాలక వర్గం



**మీడియా టుడే, జూలై24/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పల్లెర్ల చేనేత సహకార సంఘం పాలక వర్గ సభ్యుల ఆధ్వర్యంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు కోడిత్యాల నరేందర్ గుప్తాని వారి సతీమణి పిఏసిఎస్ డైరెక్టర్ కోడిత్యాల పద్మ నరేందర్ గుప్తాని , మాజీ ఎంపీటీసీ సభ్యులు సోలిపురం మల్లారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు . అనంతరం మాజీ జడ్పీటీసీ సభ్యులు కోడిత్యాల నరేందర్ గుప్తా మాట్లాడుతూ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో చేనేత సహకార సంఘ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని అన్నారు . ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం , మాజీ అధ్యక్షులు ఏలూరి సుదర్శన్ , కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ , కోశాధికారి సాయిని పురుషోత్తం , డైరెక్టర్లు గుర్రం మల్లేష్ , వట్నాల వెంకటేష్ , ఏలూరి ధనలక్ష్మి వెంకటేశ్వర్లు , రాపోలు శ్వేత వెంకటేష్ , మాజీ ఉపాధ్యక్షులు సాయిని అశోక్ , మాజీ డైరెక్టర్ గుర్రం వాసుదేవ్ , చేనేత నాయకులు ఏలే విశ్వనాథం , గుర్రం నారాయణ , సాయిని వెంకటేష్ , ఏలూరి సిద్దిరాములు , ఏలూరి లక్ష్మయ్య , పొడుగు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ అనుమతి పొందిన దుకాణాల్లోనే ఎరువులు కొనాలి

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 24):**

ప్రభుత్వ అనుమతి పొందిన దుకాణాల్లోనే ఎరువులు కొనాలి నాగర్ కర్నూల్ డీఎస్పీ బుర్రి శ్రీనివాసులు రైతులకు సూచించారు. ఎరువులు కొనుగోలు చేసే ప్రతి రైతు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని అన్నారు. నకిలీ ఎరువుల సమాచారం వెంటనే వ్యవసాయ శాఖ లేదా పోలీసులకు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.



## యూరియా పేరుతో రైతుల ను దోపిడీ

### సద్గురు ఫర్టిలైజర్స్‌పై రైతుల ఆగ్రహం

### - ఒక బస్తాకు 66 రూపాయల దోపిడీ

**మీడియాటుడే గరిడేపల్లి జూలై 24:**

గరిడేపల్లి మండలంలోని గానుగబండ గ్రామంలో ఉన్న సద్గురు ఫర్టిలైజర్స్ దుకాణంలో యూరియా బస్తాలను ప్రభుత్వ నిర్ణయించిన ధర కంటే అధిక ధరకు విక్రయిస్తున్నారంటూ రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం యూరియా బస్తా రూ. 264కే విక్రయించాల్సి ఉండగా, దుకాణ యజమాని హనుమంతరావు ఒక్కో బస్తాకు రూ. 330 వసూలు చేస్తున్నారని రైతులు ఆరోపించారు. లేబర్, రవాణా ఖర్చుల పేరుతో ఒక్కో బస్తాపై సుమారు రూ. 60కు పైగా అదనంగా వసూలు చేస్తున్నారని తెలిపారు. అధిక ధర ఎందుకు వసూలు చేస్తున్నారని ప్రశ్నించగా, “మాకు గిట్టుబాటు కావడం లేదు. లారీ, రవాణా ఖర్చులు పెరిగాయి. మా కస్టమర్లకు కోసమే యూరియా తెప్పించాం. మీరు బుక్ చేసుకుంటున్నారు బుక్ చేసిన ఇస్తాం కానీ ఈ ధరకే అమ్ముతాం” అని సమాధానం చెబుతున్నారని రైతులు పేర్కొన్నారు. అయితే ప్రభుత్వ ధరకు విరుద్ధంగా ఇలా అదనపు మొత్తం వసూలు చేయడానికి ప్రభుత్వం ఏదైనా అనుమతి ఇచ్చిందా? దీనికి సంబంధించిన జీవో లేదా నిబంధనలు ఉన్నాయా? అని రైతులు ప్రశ్నిస్తున్నారు. అధిక ధరలకు యూరియా విక్రయించడం ఎరువుల నియంత్రణ నిబంధనలకు విరుద్ధమైతే, సద్గురు ఫర్టిలైజర్స్‌పై వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే విచారణ చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే లైసెన్స్ రద్దుతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా, ఈ విషయంపై సంబంధిత అధికారులను ప్రశ్నించగా “గిట్టుబాటు లేకపోతే కొంత అదనంగా అమ్ముకుంటారు” అనే సమాధానం రావడం రైతుల్లో మరింత ఆగ్రహానికి దారితీసింది. ప్రభుత్వం నిజంగా అలాంటి అనుమతి ఇచ్చిందా? లేక అధికారుల నిర్లక్ష్యంతో రైతులు దోపిడీకి గురవుతున్నారా? అనే సందేహాలకు వ్యవసాయ శాఖ వెంటనే స్పష్టత ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

మీడియా టుడే
శనివారం, జూలై 25, 2026

# లొద్ది మల్లయ్య పుణ్యక్షేత్రాన్ని దర్శించుకునేందుకు అటవీ శాఖ అనుమతి.




**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 24)**

తెలంగాణ రాష్ట్రంలోని నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం లొద్ది మల్లయ్య దేవస్థానంలో ప్రతి సంవత్సరం తొలి ఏకాదశి పర్వదినాన ప్రత్యేక పూజలు నిర్వహించడం ఎన్నో సంవత్సరాలుగా ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా నల్లమల ప్రాంత ప్రజలు, చెంచు గిరిజనులు మరియు వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పరమశివునికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శనం చేసుకుంటారు.అయితే ఆలయం అటవీ ప్రాంతంలో ఉన్నందున, అటవీ శాఖ అనుమతులు లేవని, భక్తులు ఆలయానికి వెళ్లరాదని నిన్న అటవీ అధికారులు పత్రికా ప్రకటన విడుదల చేశారు. దీంతో భక్తుల్లో ఆందోళన నెలకొంది.ఈ నేపథ్యంలో నేడు బలరాంలాల్, రాజన్న మరియు ఇతర హిందూ బంధువులు కలిసి జిల్లా అటవీ అధికారి డీఎఫ్ఓ ని కలిసి వినతిపత్రం సమర్పించారు, లొద్ది మల్లయ్య దేవస్థానం పట్ల ఈ ప్రాంత ప్రజలకు ఉన్న విశ్వాసం, ఆలయ చారిత్రక ప్రాముఖ్యత, ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న తొలి ఏకాదశి ప్రత్యేక పూజల సంప్రదాయాన్ని వివరించారు. వారి విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించిన డీఎఫ్ఓ , భక్తుల మనోభావాలను గౌరవిస్తూ శనివారం ఒక్క రోజు మాత్రమే ప్రత్యేక అనుమతులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు.కావున నల్లమల ప్రాంత ప్రజలు, హిందూ బంధువులు, భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లొద్ది మల్లయ్య దేవస్థానానికి చేరుకుని పరమశివుని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందవలసిందిగా మనవి చేశారు. అలాగే అటవీ శాఖ అధికారులు సూచించే నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ, ప్రకృతి పరిరక్షణకు సహకరిస్తూ, ప్రశాంతంగా దర్శనం చేసుకోవాలని కోరారు.

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామా రావు గారి జన్మదిన వేడుకలు

**హాలియా టౌన్ నల్లగొండ జిల్లా మీడియా టుడే రిపోర్టర్**



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామా రావు గారి జన్మదినం సందర్బంగా హాలియా మున్సిపాలిటీ రామాలయం మరియు హనుమాన్ టెంపుల్ లో మాజీ బి ఆర్ ఎస్ అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి గారి ఆధ్వర్యం లో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం మొక్క నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ఎక్కలూరి శ్రీనివాస్ రెడ్డి,మాజీ మండలపార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు రాష్ట్ర నాయకులు కర్ణ నర్సి రెడ్డి,4వ వార్డు కౌన్సిలర్ సలహాదారులు శ్రీనివాస్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్,మాజీ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వర్ర వెంకట్ రెడ్డి,మాజీ ఎంపిటిసి వెంకటయ్య,మున్సిపల్ వార్డు ఇంచార్జి లు చిట్టీమల్ల శ్రీనివాస్,అన్నేపాక శ్రీనివాస్,పిల్లి వెంకట్ యాదవ్,శ్రీనివాస్ చారి,పెరుమాళ్ళ రాంబాబు,నాయకులు బొమ్మిశెట్టి ఆంజనేయులు ,సురభి రాంబాబు,దొరెపల్లి వెంకటేశ్వర్లు,చాపల సైదులు,గడ్డం సోము,కూరాకుల రవి,కొండేటి అశోక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# పరిశుభ్రత లోపాలతో గరిడేపల్లి ఫేమస్ బేకరీ



**మీడియా టుడే గరిడేపల్లి జూలై 24 :**

గరిడేపల్లి మండలంలోని పలు బేకరీలపై సూర్యాపేట ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో అధికారులు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.తనిఖీల సందర్భంగా పరిశుభ్రత ప్రమాణాలు పాటించని బేకరీలను గుర్తించి తాత్కాలికంగా సీజ్ చేశారు. అలాగే ఆహార భద్రతా నిబంధనలను ఉల్లంఘించిన బేకరీలపై చర్యలు చేపట్టారు. ఆహార పదార్థాల నాణ్యత, తయారీ విధానం, నిల్వ విధానం, పరిశుభ్రత తదితర అంశాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు.తనిఖీలలో లోపాలు గుర్తించి ఫేమస్ బేకరీపై రూ.5,000 జరిమానా విధించి, తాత్కాలికంగా సీజ్ చేశారు.ఈ సందర్భంగా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి బేకరీ యజమాని ఆహార భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ తనిఖీల్లో గరిడేపల్లి ఎస్సై బత్తిని శ్రీకాంత్ గౌడ్, గ్రామపంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, గ్రామపంచాయతీ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నీటి లభ్యతకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలు సాగు ప్రోత్సహించాలి

### జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్




**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 24 ):**

ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో వర్షాభావ పరిస్థితులను ముందుగానే అంచనా వేసి, రైతులను అప్రమత్తం చేయడంతో పాటు నీటి లభ్యతకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల సాగును విస్తృతంగా ప్రోత్సహించాలని నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే అందరూ విద్యార్థులకు ఆగస్టు, 15లోగా ఏకరూప దుస్తులు అందజేయాలి

**విద్యార్థి కొలతలు తీసుకొని విద్యార్థులకు నాణ్యమైన దుస్తులు కుట్టి ఇవ్వాలి**

**ఎల్ నీ నో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు వరి సాగు చేసి నష్టపోకుండా చూడాలి**

**జిల్లాలో వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతకు అనుగుణంగా రైతులు పంట మార్పిడిని ప్రోత్సహించడం**

**- అందుకు సరిపడ విత్తనాలు, ఎరువులు అందజేయాలి - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**




**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి శ్రీ రమేష్ రెడ్డి 24**

ప్రభుత్వ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ, గురుకులాలు, మోడల్ స్కూళ్లలో చదువుకుంటున్న విద్యార్థులకు ఆగస్టు 15 లోగా కొత్త ఏకరూప దుస్తులు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పి.డి. డీఆర్డిఒ ను ఆదేశించారు. శుక్రవారం విద్యార్థుల ఏకరూప దుస్తుల అందజేత పై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి వివరిస్తూ ఈసారి విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా లెట్ బ్లూ షర్ట్, డార్క్ బ్లూ ప్యాంట్ తో కూడిన ఒక్కొక్కరికి రెండు జతల ఏకరూప దుస్తులు అందజేయడం జరుగుతుందని, అందుకు అనుగుణంగా టిజికో/మఫత్ లాల్ ద్వారా మండలాలకు బట్ట అందజేయడం జరుగుతుందని తెలిపారు. నాణ్యమైన దుస్తులు కుట్టడానికి ఇప్పటికే మాస్టర్ టైలర్ ల ద్వారా గుడ్డ కత్తిరించడం, కుట్టడం పై స్వయం సహాయక సంఘాల టైలర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, సకాలంలో నాణ్యమైన దుస్తులు కుట్టించి ప్రతి విద్యార్థికి అందజేసే విధంగా జిల్లా కలెక్టర్లు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలోని 512 పాఠశాలల్లో 38653 విద్యార్థులు, 15 కేజీబీవీల్లో 4531 మంది విద్యార్థులు, 3 మోడల్ స్కూళ్లకు 1919 విద్యార్థులు, గురుకులాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు రెండు జతల ఏకరూప దుస్తులు ఇవ్వడానికి ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో శిక్షణ పొందిన 358 స్వయం సహాయక సంఘాల టైలర్లను గుర్తించడం జరిగిందని, మండలాలకు ఇప్పటి వరకు వచ్చిన గుడ్డను ఎప్పటికప్పుడు విభజించి దుస్తులు కుట్టేందుకు టైలర్లకు అందజేయడం జరుగుతుందని తెలిపారు.విద్యార్థులకు ఆగస్ట్ 15 లోగా ప్రతి విద్యార్థికి ఒక జత ఏకరూప దుస్తులు, ఆగస్టు 25 లోగా రెండవ జత అందజేసే విధంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీఆర్డిఒ ను ఆదేశించారు. వ్యవసాయ శాఖ సమీక్షను పురస్కరించుకొని కలెక్టర్ జిల్లాలో ఇప్పటి వరకు కురిసిన వర్షాలు, సమస్యాత్మక గ్రామాలు, ఇప్పటి వరకు జరిగిన సాగు విస్తీర్ణం పై వ్యవసాయ అధికారికి దిశా నిర్దేశం చేశారు. ఈసారి ఎల్నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు పండించాల్సిన పంటల పై రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. పంట వారిగా సరైన ప్రణాళిక వేసుకోవాలని అందుకు తగ్గట్టు విత్తనాలు, ఎరువులు అందజేయాలని సూచించారు. కందులు, నువ్వులు, వేరుసెనగ వంటి పంటలు వేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో కూరగాయల సాగు సైతం పెంచే విధంగా రైతులను ప్రోత్సహించాలని వ్యవసాయ, ఉద్యానవన అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో హైదరాబాద్ నుండి స్పెషల్ చీఫ్ సెక్రటరీ గ్రామీణాభివృద్ధి శాఖ దానకిషోర్, విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దివ్య దేవరాజ్, వనపర్తి జిల్లా నుండి అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్ ఖీమ్యా నాయక్, ఇంచార్జి జిల్లా విద్యా శాఖ అధికారి యాదయ్య, పి.డి. డీఆర్డిఒ ఉమాదేవి, వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు, ఉద్యానవన అధికారి విజయభాస్కర్, సంక్షేమ శాఖల అధికారులు తదితరులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# ఎన్ఎస్యూఐ ఆధ్వర్యంలో జరిగిన విద్యాసంస్థల బంద్ విజయవంతం



**మీడియా టుడే, జూలై24/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన దాడిని ఖండిస్తూ శుక్రవారం రోజు మండల కేంద్రంలో గల విద్యాసంస్థల బంద్ చేసి విద్యార్థులకు నీట్ పేపర్ లీకేజీ పైన ఢిల్లీలో జరుగుతున్న నిరసనలో భాగంగా ఢిల్లీలో విద్యార్థి యువతపై జరిగిన దాడులను గురించి తెలియజేయడం జరిగింది.అలాగే కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, ఎన్టిఏ ను రద్దు చేయాలని, ఢిల్లీలో విద్యార్థి యువతపై జరిగిన దాడులపై పారదర్శకంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. విపక్ష నాయకులు రాహుల్ గాంధీని అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటని పేపర్ లీకేజీతో విద్యార్థుల భవిష్యత్తు నాశనమైందని గల మెత్తితే అరెస్టు చేస్తారా అంటూ ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యూఐ మండల అధ్యక్షులు యాస సుభాష్ రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షులు లోడి మహేష్ గౌడ్,ఎన్ఎస్యూఐ నాయకులు ఎలిమినేటి సురేష్, గడ్డం హరీష్, కోల మనోజ్, వేముల నవీన్, చేపూరి సోమేశ్వరసాయి, కట్టెకోల లక్ష్మణ్, పంజాల వివేక్, ఏనుగు అరుణ్, కందడి మధు, ఎలాగందుల పవన్, ఎలాగందుల సాయి, బాసాని నితిన్, ఎలిమినేటి పవన్, మల్లం సాయి, ఉగ్గే ప్రమోద్, వరికోప్పల మణి, వరికోప్పల మనోజ్, ఎలాగందుల చరణ్, బబ్లు, వినయ్, సాయి, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**నూతన భవన నిర్మాణానికి ఆదేశాలు - తాత్కాలికంగా బీసీ హాస్టల్‌కు పీహెచ్‌సీ తరలింపుపై పరిశీలన**

**నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జీ జులై 24(మీడియా టుడే న్యూస్ )**

ఖానాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి నూతన భవన నిర్మాణం, మౌలిక వసతుల కల్పన, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంపై ప్రధానంగా సమీక్ష నిర్వహించారు.ప్రస్తుతం ఉన్న పాత భవనాన్ని పూర్తిగా తొలగించి, అదే స్థానంలో నూతన భవన నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.కొత్త భవనం పూర్తయ్యే వరకు ప్రజలకు వైద్య సేవల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు ఆసుపత్రికి సమీపంలోని ఖాళీగా ఉన్న బీసీ హాస్టల్ భవనాన్ని పరిశీలించారు. ఆ భవనంలో అవసరమైన మరమ్మతులు, పరిసరాల శుభ్రత పనులకు అయ్యే వ్యయంపై అంచనాలు సిద్ధం చేసి నివేదిక సమర్పించాలని పీఆర్ శాఖ ఇంజనీర్లకు సూచించారు. నివేదిక అందిన వెంటనే మరమ్మతులు పూర్తి చేసి, పీహెచ్‌సీని తాత్కాలికంగా అక్కడికి తరలించి నూతన భవన నిర్మాణాన్ని ప్రారంభిస్తామని తెలిపారు.పరిశీలనలో భాగంగా వ్యాక్సిన్ స్టోర్ రూమ్, మందుల నిల్వలు, హాజరు రిజిస్టర్లను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి, వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఐ. ప్రకాష్, ఖానాపూర్ వైద్యాధికారి



డాక్టర్ జ్యోతి, పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీర్లు, పీఆర్ శాఖ సిబ్బంది మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ - -బ్లాక్‌స్పాట్లలో భద్రతా పనులు త్వరితగతిన పూర్తి చేయాలి**

**-ప్రమాదాల కారణాలపై సమగ్ర అధ్యయనం చేసి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి**

**-ప్రతి నెల మూడవ శుక్రవారం సమీక్ష - -ఖమ్మం కార్పొరేషన్, కల్లూరు, మధిర, సత్తుపల్లి, ఏదులాపురం, వైరా పట్టణాల్లో వీధి వ్యాపారాలకు రెడ్‌జోన్ ప్రాంతాలు గుర్తించాలి.**

**-మున్సిపల్ ప్రాంతాల్లో శాస్త్రీయ పార్కింగ్ విధానం అమలు చేయాలి - -రోడ్డు భద్రతా చర్యలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, రోడ్డు భద్రతా విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పోలీస్, జాతీయ రహదారులు, రోడ్లు భవనాలు, మున్సిపల్, తదితర శాఖల అధికారులతో రోడ్డు భద్రతా చర్యలపై సమీక్షించారు.సమావేశం ప్రారంభంలో గత సమావేశంలో ఇచ్చిన ఆదేశాల అమలు నివేదిక (యాక్షన్ టేకెన్ రిపోర్టర్ )ను కలెక్టర్ సమీక్షించారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూజిల్లాలో గుర్తించిన బ్లాక్‌స్పాట్లలో చేపట్టిన అన్ని రోడ్డు భద్రత పనులను అత్యంత త్వరగా పూర్తి చేయాలని, జాతీయ రహదారులపై చేపట్టాల్సిన పనులను సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని పూర్తి చేయాలని, రోడ్డు భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. జాతీయ రహదారుల వార్షిక నిర్వహణ పనులు నాణ్యతతో చేపట్టాలని సూచించారు.పోలీస్ శాఖ సమర్పించిన గణాంకాలను కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో బ్లాక్ స్పాట్లను గుర్తించి సరిదిద్దే చర్యలు చేపట్టినప్పటికీ, ఇప్పటికీ దాదాపు ప్రతి రోజూ ఒకరు ప్రాణాలు కోల్పోతుండటం ఆందోళన కలిగించే అంశమన్నారు. ప్రాణాంతక ప్రమాదాలకు గల కారణాలను శాస్త్రీయంగా విశ్లేషించి సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి వాటి నివారణకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, అత్యవసర చర్యలు అవసరమైన చోట్ల యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని సూచించారు.ప్రతి నెల మూడవ శుక్రవారం రోడ్డు భద్రత సమీక్ష సమావేశం నిర్వహిస్తామని, పోలీస్, జాతీయ రహదారుల శాఖ, ఆర్ అండ్ బి అధికారులు సంయుక్తంగా రోడ్లను పరిశీలించి, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, ప్రతిపాదనలు, ప్రణాళికలతో నివేదిక సమర్పించాలని ఆదేశించారు.వేగ నియంత్రణ కోసం ప్రతిచోటా స్పీడ్ బ్రేకర్లకే పరిమితం కాకుండా, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో జిగ్‌జాగ్ ట్రాఫిక్ మూవ్‌మెంట్ వంటి ప్రత్యామ్నాయ ఇంజనీరింగ్ చర్యలను అమలు చేసే అవకాశాలను పరిశీలించాలని, క్షేత్ర స్థాయిలో పరిశీలించి ప్రాధాన్యతా పనులపై నివేదిక ఇవ్వాలని సూచించారు.జాతీయ రహదారుల వెంట హోటళ్లు, ధాబాల వద్ద ట్రక్కులు రోడ్లపైనే పార్కింగ్ చేయడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నా యని పేర్కొంటూ, అలాంటి ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారులపై పార్కింగ్ జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ట్రాఫిక్ నిబంధనలను పదేపదే ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే వారి డ్రైవింగ్ లైసెన్సులను రద్దు చేయాలని సూచించారు. చట్టాన్ని ఉల్లంఘించే వారికి గట్టి సందేశం వెళ్లేలా వ్యవహరించాలని తెలిపారు. బెల్ట్ షాపులు, బార్ల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను ఆదేశించారు.జాతీయ రహదారులపై గుర్తించిన అక్రమ ఆక్రమణలను వెంటనే తొలగించాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న యాక్సెస్ రోడ్లను తొలగించాలని, అనుమతులు లేని హోటళ్లు, ధాబాల వద్ద ఏర్పాటు చేసిన అక్రమ ప్రవేశ మార్గాలను కూడా తొలగించాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో విస్తృతంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.రోడ్లపై ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించే స్టాళ్లను సున్నితంగా తొలగించాలని, వీధివ్యాపారుల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుంటూనే ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగించే ప్రాంతాల్లో వ్యాపారాలను నియంత్రించాలని సూచించారు. ప్రధాన కూడళ్లు, రెడ్‌జోన్ ప్రాంతాల్లో మాత్రం వీధి వ్యాపారాలను అనుమతించరాదని, అవసరమైతే ప్రత్యామ్నాయ స్థలాలను గుర్తించాలని తెలిపారు.ఖమ్మం, కల్లూరు, మధిర, సత్తుపల్లి, ఏదులాపురం, వైరా పట్టణాల్లో వీధి వ్యాపారాలకు రెడ్‌జోన్ ప్రాంతాలను స్పష్టంగా గుర్తించాలని, ఆ ప్రాంతాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ వీధి వ్యాపారాలను అనుమతించరాదన్నారు. వచ్చే సమీక్ష సమావేశం నాటికి అన్ని పట్టణ ప్రాంతాల్లో నో-వెండింగ్/రెడ్‌జోన్ ప్రాంతాలను గుర్తించి నివేదిక సమర్పించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.మున్సిపల్ ప్రాంతాల్లో పార్కింగ్‌ను పూర్తిగా ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం ఎక్కడపడితే అక్కడ వాహనాలు పార్కింగ్ చేయడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొంటూ, బెంగళూరులో అమలవుతున్న శాస్త్రీయ పార్కింగ్ విధానాన్ని ఆదర్శంగా తీసుకొని జిల్లాలో కూడా అమలు చేయాలని సూచించారు. వచ్చే మూడు నుంచి ఆరు నెలల్లో దశలవారీగా స్పష్టమైన మార్పు కనిపించేలా కార్యాచరణ చేపట్టాలని తెలిపారు. ఈ చర్యలు నిషేధం కోసం కాదని, క్రమబద్ధీకరణ కోసమేనని స్పష్టం చేశారు. ప్రైవేట్ ఆసుపత్రులు, పెద్ద షాపింగ్ సముదాయాల వద్ద కూడా పార్కింగ్‌ను సక్రమంగా నియంత్రించాలని ఆదేశించారు.రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు దేశవ్యాప్తంగా అమల్లో ఉన్న రూ.1.50 లక్షల వరకు క్యాష్‌లెస్ అత్యవసర వైద్య చికిత్స సదుపాయంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదం జరిగిన తొలి గంటను 'గోల్డెన్ అవర్ గా పరిగణిస్తారని, ఆ సమయంలో బాధితులకు వెంటనే చికిత్స అందితే ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని అన్నారు.ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డీఆర్ఓ సి.హెచ్. రామ్మూర్తి, నేషనల్ హైవే ప్రాజెక్ట్ డైరెక్టర్ దివ్య, డీఎంహెచ్‌వో డాక్టర్ రామారావు, ఐఆర్ఏడి డి.ఆర్.ఎం.ఎస్ హరి బాబు, పోలీస్, రోడ్లు భవనాల శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్వే పై అవగహన



**రాయికల్-మీడియా టుడే-జూలై 24:**
రాయికల్ మండలం వీరపూర్ గ్రామంలో శుక్రవారం భూభారతి భూ రీ సర్వేపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి ఎస్ లత మాట్లాడుతూ రీసర్వేకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగార్జున, ఎంపీడీఓ చిరంజీవి, ఆర్ఐ పద్మయ్య, సర్పంచ్ దిండిగాల గంగమ్మ, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించే శక్తులపై బీజేపీ పోరాటం కొనసాగుతుంది

**రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసిన బీజేపీ నాయకులు**

**- బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**



**నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జులై 24(మీడియా టుడే న్యూస్ ).** దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న శక్తులకు కాంగ్రెస్ పార్టీ పరోక్షంగా మద్దతు ఇస్తోందని ఆరోపిస్తూ, నర్సంపేట నియోజకవర్గంలోని వరంగల్ రోడ్ సర్కిల్ వద్ద భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలకే కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యం ఇస్తోందని విమర్శించారు. దేశ వ్యతిరేక భావజాలాన్ని ప్రోత్సహించే శక్తులను సమర్థించే వైఖరిని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు.

**నీట్ అంశంపై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి**

జాతీయ స్థాయి వైద్య ప్రవేశ పరీక్ష అయిన నీట్ విషయంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఒక విధంగా, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరో విధంగా వ్యవహరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ఆయన ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తును పట్టించుకోకుండా రాజకీయ లబ్ధి కోసమే నీట్ పేపర్ లీక్ అంశాన్ని ఉపయోగించుకుంటోందని పేర్కొన్నారు. ఈ అంశంపై పార్లమెంటులో చర్చకు రావాలని కాంగ్రెస్ నాయకులను సవాల్ చేశారు.తెలంగాణలో విద్యార్థులు, రైతులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పక్కనబెట్టి ప్రజలను మభ్యపెట్టే రాజకీయాలు చేయడం కాంగ్రెస్‌కు అలవాటైందని ఆయన విమర్శించారు.దేశ సమగ్రత, జాతీయ భద్రత, రాజ్యాంగ పరిరక్షణ విషయంలో భారతీయ జనతా పార్టీ ఎలాంటి రాజీ పడదని, దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించే శక్తులపై తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి స్పష్టం చేశారుఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.

## బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన వ్యక్తికి రెండు రోజుల కమ్యూనిటీ సేవ

**- నాచారం పోలీసుల చర్య.. ఎల్‌బీ నగర్ కోర్టులో హాజరు**

**- స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొనాలని న్యాయస్థానం ఆదేశం**



**ఉప్పల్, జూలై 24 ( మీడియా టుడే ప్రతినిధి):** నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని ఎల్‌బీ నగర్ కోర్టులో హాజరుపరిచారు.పోలీసుల వివరాల ప్రకారం, జీడిమెట్లలోని దూల్లపల్లికి చెందిన రాహుల్ కుమార్ (26), తండ్రి కర్నేశ్వర్ రాయ్, వృత్తిరీత్యా కూలీ. నాచారం ప్రాంతంలో బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తుండగా పోలీసులు గుర్తించి కేసు నమోదు చేశారు. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరుపరచగా, గౌరవనీయులైన న్యాయమూర్తి రెండు రోజుల పాటు స్వచ్ఛ భారత్ (కమ్యూనిటీ సర్వీస్) కార్యక్రమంలో పాల్గొనాలని ఆదేశించారు.

## బ్లూచిప్ ద్వారా పెన్షనర్లకు ఉచిత సేవలు

**ఎస్జిపిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
సీనియర్ సిటిజనులకు, పెన్షనర్లకు ఉచిత సేవలు అందిస్తున్న బ్లూచిప్ సంస్థ తన సేవలు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మరింతగా విస్తృత పరచాలనిరాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిపిఏటి)జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య కోరారు.ఖమ్మం బ్రాంచి పదమూడవ వార్షికోత్సవం సందర్భముగా ఏర్పాటు చేసిన కేక్ ను ఎస్జిపిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య కట్ చేసారు. బ్లూచిప్ సంస్థ పెన్షనర్లకు ఉచిత సేవలు అందించడం సంతోషంగా ఉందని, ఇప్పటికే వందలాది పెన్షనర్లకు ఎస్జిపిపిఏటి కార్యాలయం కృషిభవన్ లో బ్లూచిప్ సిబ్బంది సేవలు అందించారని ఎస్జిపిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య తెలిపారు.ఖమ్మం మామిళ్ళగూడెంలో బ్రాంచి కార్యాలయం లో జరిగిన వార్షికోత్సవ వేడుకలో జోనల్ మేనేజర్ సతీష్, ఏరియా మేనేజర్ రఘుపతి, మేనేజర్ సౌందర్య తోపాటు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా సంయుక్త అధ్యక్షులు కనపర్తి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఊడగు వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు బెల్లం రాధాకృష్ణ మూర్తి, కనపర్తినాగప్రసాద్, పివిఆర్కేప్రసాదరావు, సీనియర్ పెన్షనర్స్ పికోటేశ్వరరావు, జయకర్, కృష్ణ, కోట్యా, కార్యాలయ సిబ్బంది శ్రీనివాసరావు, అనిల్కుమార్, హుస్సేన్, శివాజీ, తారుణ్య, ఉమ, కవిత పాల్గొన్నారు.

# జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

**-కలెక్టర్ చిత్రా మిశ్రా**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , జూలై 24 :**
కరీంనగర్ లోఎల్ నినో ప్రభావంతో జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. మిషన్ భగీరథతో పాటు ఇతర తాగునీటి సరఫరా వ్యవస్థల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ అధికారులతో తాగునీటి సరఫరాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థలు, మున్సిపాలిటీల పరిధిలో రోజువారీ నీటి అవసరాలు, సరఫరా పరిస్థితులు, నీటి పొదుపు కోసం చేపడుతున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఎక్కడైనా తాగునీటి పైపులైన్లకు లీకేజీలు ఏర్పడితే వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. వార్డుల వారీగా పనిచేస్తున్న బోర్లు, వినియోగంలో లేని బోర్లను గుర్తించి అవసరమైన మరమ్మతులు చేసి తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు.కార్పొరేషన్ పరిధిలోని కొత్తపల్లి-ఎలగందుల, బొమ్మకల్, విద్యారణ్యపురి, అలుగునూరు, చింతకుంట ప్రాంతాలతో పాటు ఇటీవల విలీనమైన గ్రామాల్లో తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే జమ్మికుంట, హుజురాబాద్, చొప్పదండి మున్సిపాలిటీలు, గంగాధర, గన్నేరువరం మండలాల్లో నీటి అవసరాలు, వినియోగం, సరఫరా పరిస్థితులను సమీక్షించారు.ఎల్ఎండీ రిజర్వాయర్లో నీటి నిల్వలను ప్రతిరోజూ పర్యవేక్షించాలని, డెడ్ స్టోరేజ్ పరిస్థితి ఏర్పడకముందే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గన్నేరువరం మండలంలోని హనుమాజిపల్లి--జంగంపల్లి ప్రాంతాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని సూచించారు. అలాగే గంగాధర మండలంలోని నారాయణపూర్ చెరువు నీటిని గంగాధర, చొప్పదండి మండలాల తాగునీటి అవసరాలకు వినియోగించే అంశాన్ని పరిశీలించాలని ఆదేశించారు.సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా ఓవర్‌హెడ్ ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని, పైపులైన్ లీకేజీలు, నిర్వహణ లోపాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ నల్లా కనెక్షన్లను తొలగించి నీటి వృథాను అరికట్టాలని అధికారులకు ఆదేశించారు.జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ప్రజల్లో నీటి పొదుపుపై విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కరించాలని, అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఈలు రామ్‌కుమార్, సందీప్‌కుమార్, పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్‌రావు, నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

**ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు జయ్యారపు అఖిల్ డిమాండ్ - అమరవీరుల స్థూపం వద్ద విద్యార్థి సంఘాల ధర్నా**

**నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జులై 24(మీడియా టుడే న్యూస్ )**
కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నర్సంపేట పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో విద్యార్థి సంఘాలు ధర్నా నిర్వహించాయి.ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు జయ్యారపు అఖిల్ మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణలో ఘోరంగా విఫలమైన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)ను రద్దు చేసి, పారదర్శకమైన పరీక్షా విధానాన్ని అమలు చేయాలని కోరారు.ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు వ్యవహరించిన తీరును ఆయన ఖండించారు. దాడికి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు సంఘీభావం తెలిపేందుకు వెళ్లిన రాహుల్ గాంధీ పట్ల అమానుషంగా ప్రవర్తించడం అన్యాయమని పేర్కొన్నారు. ఆయనను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని విద్యార్థి సంఘాల తరఫున తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు."ధర్మాన్ని కాపాడుతాం" అంటూ అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ప్రస్తుతం ధర్మేంద్ర ప్రధాన్‌ను కాపాడేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటని విమర్శించారు. నీట్ పేపర్ లీకేజీ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో



ఎన్ఎస్‌యూఐతో పాటు ఏఐఎస్ఎఫ్ , పీడీఎస్‌యూ , ఏబీఎస్ఎఫ్ , ఎస్ఎఫ్ఐ తదితర విద్యార్థి సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 26న పురిమళ్ల సునంద ఉద్యోగ విరమణ ఆత్మీయ కలయిక




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ఈ నెల 26న ప్రముఖ రచయిత పురిమళ్ల సునంద ఉద్యోగ విరమణ ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు భోగోజు ఉపేందర్‌రావు, అక్షరాల తోవ సాహిత్య సంస్థ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసురోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మంలోని బోడేపూడి విజ్ఞాన కేంద్రంలో ఆదివారం ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయురాలిగా, పాఠ్య పుస్తక రచయితగా, బాలసాహితీవేత్తగా, రచయితగా పురిమళ్ల సునంద పేరొందారని తెలిపారు. తను పని చేసిన ప్రతి పాఠశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ తన సోదరి జ్ఞాపకార్థం బహుమతులు అందచేసేవారని, బాలకవులను తయారు చేశారని పేర్కొన్నారు. అనేక మార్లు విద్యార్థుల్లో దాగి వున్న సాహిత్య ప్రతిభను వెలికి తీసి వారి రచనలను తన సొంత ఖర్చుతో పుస్తకాలుగా ముద్రించారని తెలిపారు. పురిమళ్ల ఫౌండేషన్‌ను స్థాపించి అటు బాలసాహిత్యాన్ని, ఇటు వర్ధమాన కవులను పోత్సహిస్తూ సాహితీ సేవ చేస్తున్నారని పేర్కొన్నారు. గత 8 సంవత్సరాలుగా పురిమళ్ల పద్మజ, పురిమళ్ల శ్రీరాములు స్మారకార్థం అంతర్జాతీయ స్థాయిలో కవితల, కథల పోటీలు నిర్వహించి నగదు బహుమతులు అందజేయడమే గాకుండా విజేతల రచనలను పుస్తకాలుగా ముద్రించారని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని లబ్ధిప్రతిష్టులైన సాహితీ వేత్తలకు భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక పురస్కారం అందచేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారని తెలిపారు. అటు ఉపాధ్యాయురాలిగా, ఇటు సాహితీవేత్తగా పురిమళ్ల సునంద ఎనలేని సేవలు చేసి కీర్తిప్రతిష్టలు పొందారని, ఆమెతో ఉన్న అనుబంధాన్ని నెమరువేసుకునేందుకు ఈ కార్యక్రమానికి సాహితీవేత్తలు, ఉపాధ్యాయులు,సాహిత్యాభిమానులు, కవులు, రచయితలు హాజరై జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.

# విద్యతోనే భవిష్యత్‌కు బాటలు పడతాయి

KLR : **ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన సాయికిరణ్‌కు ఘన సన్మానం**

**-- TPCC ఎస్సీ డిపార్ట్‌మెంట్ కార్యదర్శి ఓం ప్రకాశ్‌కు అభినందనలు**

**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ )**
, జూలై 24: విద్య ద్వారానే జ్ఞానం, మంచి పేరు, సమాజంలో గుర్తింపు, కుటుంబ గౌరవం, వ్యక్తిగత అభివృద్ధి సాధ్యమవుతాయని లీడ్ ఇండియా అధినేత, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (KLR) అన్నారు.కందుకూరు మండలం ఆకులమైలారం గ్రామానికి చెందిన బీడీఎల్ ఉద్యోగి రాణా ప్రతాప్ కుమారుడు అనేమోని సాయికిరణ్ ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక కావడం నేటి యువతకు ఆదర్శప్రాయమని ఖూ= పేర్కొన్నారు. సాయికిరణ్‌కు ఇన్‌కమ్ ట్యాక్స్ సూపరింటెండెంట్, జూనియర్ అసిస్టెంట్, గూడ్స్ ట్రైన్ మేనేజర్ ఉద్యోగాలు రావడం అభినందనీయమని, ఆయన ఇన్‌కమ్ ట్యాక్స్ శాఖలో చేరేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు.తుక్కుగూడలోని కార్యాలయంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అండేకార్ సురేందర్ ఆధ్వర్యంలో సాయికిరణ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఖూ= మాట్లాడుతూ, ప్రతిభావంతులైన యువతకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు.నియమితులైన కొండ్ర ఓం ప్రకాశ్ను ఖూ= శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. పార్టీ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, సోషల్ మీడియా, సీనియర్ నాయకులు, కార్యకర్తలతో



సమన్వయం చేసుకుని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన

# మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్



**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, జులై 24 :**
అమీన్ పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో వారి నివాసంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, (ఎన్ఎన్ జీ) యువసేన సభ్యుల సమక్షంలో మాజీ మంత్రి , సిరిసిల్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (కల్వకుంట్ల తారక రామారావు) జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఐటీ రంగాన్ని విశ్వవ్యాప్తం చేయడంలో, పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి పథంలో నడిపించడంలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారన్నారు. ఎన్నో దేశాల నుంచి భారీ పెట్టుబడులను తెలంగాణకు రప్పించి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన మహనీయుడని కొనియాడారు. కేటీఆర్ మరిన్ని పుట్టినరోజులు జరుపుకుంటూ, ప్రజలకు మరింత సేవ చేసేలా దేవుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు ఎన్ఎన్జీ యువసేన సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థుల హాజరుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### డిటిడిఓ కె జానార్ధన్



కులకచర్ల(మీడియా టుడే) జులై 24 :విద్యార్థుల హాజరుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డిటిడిఓ కె జానార్ధన్ అన్నారు.శుక్రవారంనాడు మండలంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల బండవెల్లికిచెర్ల గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు,ఉపాధ్యాయులతో తరగతుల నిర్వహణ, మెనూ ప్రకారం భోజనం,హాజరు పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని సూచించారు.అనంతరం వికారాబాద్ జిల్లాకు నూతనంగా డిటిడీఒ భాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుందర్ రాజ్ ఉపాధ్యాయులతో కలిసి శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేందర్ రాథోడ్, సతీష్, గోపాల్, రమేష్, రాముడు, నర్సింలు, వంశీకృష్ణ, శ్రీకాంత్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## గాలి లేకుండానే విరిగిపడిన భారీ రావిచెట్టు కొమ్మ

**ఆ సమయంలో ఆ ప్రాంతంలో జనాలు**

**ఏవ్వరు లేకపోవడంతో ఏలాంటి ప్రమాదం జరగలేదు**



మీడియా టుడే, జూలై24/ఆలేరు ఆర్సీ:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం ముత్యాలమ్మ గుడిలో వంద సంవత్సరాలపైన వయస్సు కలిగి ఉన్న రావిచెట్టు కొమ్మ గాలి వీచకుండానే విరిగిపడింది.ఆ సమయంలో ఆ ప్రాంతంలో ఏవ్వరు జనాలు లేకపోవడంతో ఏలాంటి ప్రమాదం జరగలేదు. ముత్యాలమ్మ గుడికి కొద్ది దూరంలో కుర్చున్న వృద్ధ మహిళలు భయభ్రాంతులకు గురైనట్లు తెలిపారు.వారు మాట్లాడుతూ ముత్యాలమ్మ చల్లని చూపులు ఉండటం వలన ఎలాంటి ప్రమాదం జరగలేదని అన్నారు.

## ఇటీవల మృతిచెందిన ఎలుగు సందీప్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



మీడియా టుడే, జూలై24/ఆలేరు ఆర్సీ:
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం దత్తప్పగూడెంలో మాజీ ఎంపీటీసీ ఎలుగు యాదయ్య- పార్వతమ్మ దంపతుల కుమారుడు సందీప్ ఇటీవల జరిగిన ప్రమాదంలో మృతి చెందిన నేపథ్యంలో శుక్రవారం రోజు వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.ఈ సందర్భంగా సందీప్ చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ విషాదాన్ని ధైర్యంగా ఎదుర్కొనే మనోబలం కలగాలని ఆకాంక్షిస్తూ,కాంగ్రెస్ పార్టీ మరియు ప్రభుత్వం వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భరోసా కల్పించారు.

## ఘనంగా అంకిరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ సూర్వి మల్లేష్ గౌడ్ జన్మదిన వేడుకలు



మీడియా టుడే యాదాద్రి భువనగిరి జులై 24:
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల పరిధిలోని అంకిరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ సూర్వి మల్లేష్ గౌడ్ జన్మదిన వేడుకలను గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సర్పంచ్‌కు పుష్పగుచ్ఛాలు అందజేస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.గ్రామాభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తూ,ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా సూర్వి మల్లేష్ గౌడ్ సేవలను పలువురు కొనియాడారు. ఆయన నాయకత్వంలో గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల గ్రామంలో సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వంటి అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేపట్టబడ్డాయి.ఈ సందర్భంగా సూర్వి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచిన గ్రామ ప్రజల ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ సమగ్ర అభివృద్ధే తన లక్ష్యమని, ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,వార్డు సభ్యులు, యువకులు, మహిళలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగా ఎన్నికైన డివిజన్ అధ్యక్షులకు తీగల కృష్ణారెడ్డి దిశానిర్దేశం



బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ), జూలై 24:
మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని మీర్‌పేట్ ప్రాంతానికి చెందిన కొత్తగా ఎన్నికైన ముగ్గురు డివిజన్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రశాంతి హిల్స్ డివిజన్ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, మీర్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు చల్ల బాల్‌రెడ్డి, జిలేల్‌గూడ డివిజన్ అధ్యక్షుడు సిద్ధాల శ్రీశైలంలు మీర్‌పేట్‌లోని తీగల కృష్ణారెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లాలని సూచించారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. అలాగే పార్టీ కార్యకర్తలు, నాయకులతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నూతన డివిజన్ అధ్యక్షులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సరూర్‌నగర్ మండల ఎంపీటీసీల ఫోరమ్ మాజీ అధ్యక్షుడు సిద్ధాల దశరథ్, మీర్‌పేట్ మాజీ సర్పంచ్ పల్లె పాండు గౌడ్, సీనియర్ నాయకుడు కుంచె నాగేందర్ గౌడ్తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ వెంటనే రాజీనామా చేయాలి

### బుర్ర ఉపేంద్ర సాహు, బి.ఎస్.పి.జిల్లా అధ్యక్షులు



మీడియా టుడే ఖమ్మం ఆర్సీ
ఖమ్మం: నీట్ పరీక్ష పత్రాల లికేజికీ నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని మోడీ వెంటనే రాజీనామా చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేంద్ర సాహు డిమాండ్ చేశారు. ఢిల్లీ లో విద్యార్థుల పై పోలీసుల లాఠి ఛార్జ్ నీ వ్యతిరేకిస్తూ బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని అంబేద్కర్ సెంటర్లో నిరసన ప్రదర్శన నిర్వహించారు.జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేంద్ర సాహు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నీట్ పరీక్ష పత్రాల లికేజి వల్ల లక్షలాది మంది విద్యార్థుల జీవితాలు రోడ్డున పడ్డాయని, అనేకమంది విద్యార్థులు మళ్ళీ సీటు రాదేమోననే భయం తో ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. దేశంలో విద్యా వ్యవస్థ భ్రష్టు పట్టిందని అన్నారు.తక్షణమే విద్యా శాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని అన్నారు.దేశంలో ఏ పోటీ పరీక్షలు జరిగినా,ఉద్యోగ అర్హత పరీక్షలు జరిగినా ఆ పరీక్ష పత్రాలు లీక్ అవుతున్నాయని, బజార్లో, జిరాక్స్ సెంటర్ లలో పరీక్ష పత్రాలు అమ్ముకుంటున్నారని అన్నారు. ఈ విధంగా పరీక్ష పత్రాలు అమ్ముకోవడం వలన కష్ట పడి చదివిన పేద విద్యార్థులు చివరికి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. విద్యార్థుల జీవితాలను బలితీసుకుంటున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ, విద్యా శాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని అన్నారు. ఢిల్లీ లో లక్షలాది మంది విద్యార్థులు తమకి న్యాయం చేయాలని, విద్యాశాఖా మంత్రి రాజీనామా చేయాలని శాంతియుత నిరసన తెలుపుతుంటే ఢిల్లీ పోలీసులు పోలీసుల ముసుగులో ఉన్న ఆర్. ఎస్. ఎస్. గుండాలు విద్యార్థులపై లాఠి ఛార్జ్ చేయడం దారుణం అన్నారు.పోలీసులు జరిపిన దాడిలో ఓ విద్యార్థిని తీవ్రంగా గాయపడి మరణించడం అత్యంత బాధాకరం అన్నారు. ఓ పక్క విద్యార్థుల ప్రాణాలు పోతున్నా ప్రధాని పట్టించుకోక పోవడం సిగ్గుచేటు అన్నారు.ఇప్పటికైనా ప్రధాని,విద్యాశాఖా మంత్రి ఇద్దరూ వెంటనే తమ పదవులకు రాజీనామా చేయాలని అన్నారు. సుప్రీం కోర్ట్ ఈ వ్యవహారాన్ని సుమెటో గా తీసుకొని విచారణ జరిపి బాద్యులపై కఠిన చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ కర్రి కృష్ణ, పార్లమెంట్ ఇంచార్జ్ చెరుకుపల్లి నాగేశ్వరరావు,సీనియర్ నాయకులు పల్లెపోగు విజయ్ కుమార్,జిల్లా నాయకులు మిరియాల నాగరాజు,బి.ఉపేందర్, దారెల్లి రమేష్,కారుమంచి నాగరాజు,రావురి రమేష్, వెన్నబోయిన రమేష్, నల్లగట్టు సతీష్, కొమ్ము పూలే, మంద అర్జున్, ఈదర చంటిబాబు, రాజారత్నం,దాసరి రాజశేఖర్, బంక వీరభద్రం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సార్ ప్రక్రియను నిర్లక్ష్యం చేయవద్దు

### ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును కాపాడుకోవాలి - మంత్రి జూపల్లి కృష్ణారావు

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 24):
సర్ ప్రక్రియను నిర్లక్ష్యం చేయవద్దని ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును కాపాడుకోవాలని మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. ఓటర్ సవరణ సర్ ప్రక్రియను వేగవంతం చేయాలని, గడువులోగా ఎన్యుమరేషన్ ఫారాలు నింపి అధికారులకు సమర్పించి తమ ఓటు హక్కును కాపాడుకోవాలని పర్యాటక శాఖ మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. బిఎల్వోలు, బిఎల్ఎలు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేసే అర్హులైన ఒకరి ఓటు కూడా తొలగిపోకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ పట్టణంలో జరుగుతున్న ఎస్ ఐ ఆర్ ప్రక్రియను శుక్రవారం పరిశీలించారు. వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన డెస్క్ను సందర్శించి ఓటర్లతో పార్టీ నాయకులతో కార్యకర్తలతో మాట్లాడారు. ఫారాల పంపిణీ స్వీకరణ నమోదు ప్రక్రియ పై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ ప్రతి వార్డు గ్రామంలోని బిఎల్ఎ లు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఓటరు జాబితా సవరణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అర్హులైన స్థానిక ఓటర్ల పేర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ జాబితా నుంచి తొలగిపోకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి స్పష్టం చేశారు. పారదర్శకమైన ఓటరు నమోదు ప్రక్రియలో బిఎల్ఓ బిఎల్ పాత్ర అత్యంత కీలకమని మంత్రి పేర్కొన్నారు. అనంతరం ఎఫ్ ఐ ఆర్ ప్రక్రియ పై నిర్వహించిన సమీక్ష లో డిఎల్ఏల పనితీరును మంత్రి పరిశీలించారు. వారాల పంపిణీ ప్రక్రియ సజావుగా జరుగుతుందా నిప్పిన ఫారాలను సజావుగా తిరిగి సేకరిస్తున్నారా అని అధికారులు అడిగి మంత్రి తెలుసుకున్నారు. ఫారాల స్వీకరణ డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని వారు ఆదేశించారు. డిజిటలైజేషన్లో ఎలాంటి తప్పిదాలు చోటు చేసుకోకుండా ఆపరేటర్లతో అత్యంత జాగ్రత్తగా పని చేయించాలని సూచించారు. ఓటర్ల నుంచి అందిన ఫారాలను వెంటనే డిజిటల్ చేయాలని పారాలను నింపడంలో ఓటర్లకు పూర్తి



అవగాహన కల్పించి అవసరమైన సహకారం అందించాలని మంత్రి బిఎల్ఓ లను ఆదేశించారు. పిల్ల వద్ద అందుబాటులో లేని ఓటర్లకు ఫోన్ చేసి సంప్రదించి వివరాలు సేకరించాలని సూచించారు. బిఎల్ఓ లకు కేటాయించిన పరిధిలో అందుబాటులో లేరు ఓటర్ల వివరాలను వెంటనే సూపర్వైజర్లు దృష్టికి తీసుకెళ్లాలని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు.

# ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తాం

### ఎమ్మెల్సీ చిన్నమైల అంజిరెడ్డి



అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, జులై 24 :
ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను వినడమే నిజమైన ప్రజా సేవ... సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యం ఎమ్మెల్సీ అంజిరెడ్డి అన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్ పూర్ మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు శ్రీ ఈర్ల రాజు ముదిరాజ్ నివాసానికి ఎమ్మెల్సీ శ్రీ చిన్నమైల అంజిరెడ్డి విచ్చేసి అమీన్ పూర్ మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ, అమీన్ పూర్ మండలంలోని అనేక కాలనీలు డ్రైనేజీ, రోడ్లు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాల కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని వెంటనే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్సీ చిన్నమైల అంజిరెడ్డి శనివారం ఉదయం 7:30 గంటల నుండి 11:00 గంటల వరకు సంబంధిత అధికారులతో కలిసి అమీన్ పూర్ మండలంలోని ప్రతి కాలనీలో పర్యటించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శ్రీ ఈర్ల రాజు ముదిరాజ్ మండల ప్రజలకు పిలుపునిస్తూ... " మీ సమస్యలను మీరే నేరుగా ప్రజాప్రతినిధి దృష్టికి తీసుకువచ్చే అరుదైన అవకాశం ఇది. ప్రతి కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ ప్రాంత సమస్యలను ఎమ్మెల్సీ గారి దృష్టికి తీసుకురావాలి. " అలాగే భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జిలు, యువమోర్చా, మహిళా మోర్చా మరియు పార్టీ శ్రేణులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు అంజిరెడ్డి , మండల ఉపాధ్యక్షులు చీమలదారి శ్రీహరి, రాజేందర్ గౌడ్, వడ్డే రమేష్, చిన్న రొయ్యల కృష్ణ ముదిరాజ్.ఈర్ల భాస్కర్ ముదిరాజ్, వేణుగోపాల్, సృజనా గౌడ్, శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ కుమార్ గౌడ్, జయ బాలరాజ్. బూత్ అధ్యక్షులు రాములు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనం మెచ్చిన నేత కేటీఆర్

**- మమతలో ఘనంగా జన్మదిన వేడుకలు - పువ్వాడ ఆధ్వర్యంలో కేక్ కటింగ్.. అభిమానుల రక్తదానం**

**- విజనరీ లీడర్‌కు శుభాకాంక్షల వెల్లువ**

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :
తెలంగాణను ఐటీ, పారిశ్రామిక రంగాల్లో ప్రపంచపటంలో నిలిపి, నవతరం ఆలోచనలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన విజనరీ లీడర్, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలు ఖమ్మం నగరంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఖమ్మంలోని మమత హాస్పిటల్ ఆవరణలో ఘనంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. నాయకులు, అభిమానుల నడుమ సంబరాలు అంబరాన్నంటాయి. వేడుకలకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతతో నిర్వహించిన రక్తదాన శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, యవత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి తమ నాయకుడిపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం మాట్లాడుతూ తెలంగాణను అభివృద్ధి పథంలో పరుగులు తీర్పించిన యువ నాయకుడు కేటీఆర్ ఐటీ, పరిశ్రమల రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టి, లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. నవతరం రాజకీయాలకు కేటీఆర్ ఒక దిక్సూచిలా నిలిచారని కొనియాడారు. పట్టుదల, భవిష్యత్ ప్రణాళిక, ప్రజలకు సేవ చేయాలనే తపన ఉన్న నాయకుడు కేటీఆర్ అన్నారు. ఆయన మరెన్నో ఏళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,



భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించి రాష్ట్రాన్ని మరింత పురోగతి వైపు నడిపించాలి అని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు ఆర్ జె సి కృష్ణ, దేవభక్తుని కిషోర్ బాబు, గొల్లపూడి రాంప్రసాద్, కూరాకుల వలరాజు, నాగండ్ల కోటి, పగడాల నాగరాజు, బి రెడ్డి నాగచంద్రారెడ్డి, బిక్కసాని ప్రశాంత లక్ష్మి, షేక్ మక్బుల్, కర్నాటి కృష్ణ, షేక్ షకీనా, వాంకుడోత్ సురేష్, కందాల వీరేంద్ర, ఉస్మాన్, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, వెంకట్, తమ్మి రమేష్, పరిమళ ప్రవీణ్, షేక్ యూసుఫ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయం చేశారు.

# ప్రతి ఒక్కరూ మొక్కను నాటి సంరక్షించాలి

## చైర్ పర్సన్ తిరుపతమ్మ సుదీర్



నడిగూడెం, జూలై 24(మీడియా టుడే)–: ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ కోరారు. శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలో వనమోత్సవ కార్యక్రమం సందర్భంగా మొక్కలు నాటిన అనంతరం మాట్లాడుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్,సర్పంచ్ దున్నా శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి,వార్డు సభ్యులు బాణాల సతీష్ కుమార్, కాసాని మాధవి గోపీనాథ్,షేక్ నాజియా రియాజ్,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను,నాయకులు పందిరి వెంకటరెడ్డి,చిల్లంచర్ల సత్యనారాయణ,శ్రీరాములు శ్రీనివాస్,పల్లపు గోపాల్,దున్నా రవి,ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ,ఉపాధి కూలీలు అభిమన్యు,వీరమ్మ, సుక్కమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

# దరఖాస్తులకు ఆహ్వానం




కరీంనగర్ (ఇరుకుల్ల ) మీడియా టుడే జూలై 24 : తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల 5 వ తరగతిలో మిగిలిన సీట్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఇంచార్జ్ ప్రిన్సిపాల్ బి శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు. ఎస్ టీ –03, ఎస్సీ –03 చొప్పున పైన పేర్కొన్న కేటగిరిలలో 5 వ తరగతి లో సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం అర్హులైన వారు దరఖాస్తు సమర్పించే వారు పాఠశాల సమయంలో ఈ నెల 30 వ తేదీ లోపు మైనారిటీ గురుకుల పాఠశాల ఇరుకుల్లలో సంప్రదించాలని కోరారు. మరిన్ని వివరాలకు 9949116470 నంబర్ లో సంప్రదించాలని కోరారు.

# కేంద్ర విద్యా శాఖ మంత్రి దర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి



కేంద్ర విద్యా శాఖ మంత్రి దర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి నాగలి గిద్ద మండల్ మోర్గి ఒష్రశీశీశ్రీ కాలేజీ బంద్ చేయడం జరిగిందిఈ సందర్భంగా మాజీ ఎస్.యఫ్.ఐ నాయకులు సంతోష్ మాట్లాడుతూ నీట్ పేపర్ లీక్ చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కేంద్ర శాఖ మంత్రి ని బర్తడఫ్ చేయాలనీ డిమాండ్ చేసారు బర్తడఫ్ చేయకుండా బీజేపీ వెనుకేసుకు రావడం సరైంది కాదని ఢిల్లీ జనతార్ మంతర్ వద్ద విద్యార్తుల మీద లాఠీ ఛార్జి చేయడం సిగ్గు చేటు విద్యా శాఖ మంత్రిని తపించకుంట్టే బీజేపీ కి పుట్టగాతులుందవని అన్నారు

# నీట్ ప్రశ్నపత్రం లీకేజీపై సమగ్ర దర్యాప్తు జరపాలి

**- ట్యాంక్‌బండ్‌లో బీఎస్పీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిరసన**

**- విద్యార్థులపై లాఠీచార్జ్‌ను ఖండిస్తూ ప్రభుత్వానికి డిమాండ్లు**



ఉప్పల్, జూలై 24 ( మీడియా టుడే ప్రతినిధి): నీట్ ప్రశ్నపత్రం లీకేజీ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) తెలంగాణ రాష్ట్ర శాఖ డిమాండ్ చేసింది. ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌ను ఖండిస్తూ శుక్రవారం ట్యాంక్‌బండ్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించింది.

**విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలి**

బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ, ప్రశ్నపత్రం లీకేజీతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందన్నారు. ఈ ఘటనపై నిష్పక్షపాత దర్యాప్తు జరిపి, బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

**ప్రజాస్వామ్య హక్కులను గౌరవించాలి**

శాంతియుతంగా ఆందోళన చేసిన విద్యార్థులపై బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని నాయకులు విమర్శించారు. విద్యార్థుల ప్రజాస్వామ్య హక్కులను ప్రభుత్వం పరిరక్షించి, వారి సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని కోరారు.

**ప్రధాన డిమాండ్లు**

నీట్ ప్రశ్నపత్రం లీకేజీపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులపై లాఠీచార్జ్‌కు కారణమైన అధికారులపై చర్యలు చేపట్టాలని, విద్యార్థుల ప్రజాస్వామ్య హక్కులను గౌరవించాలని బీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీరామ్, ప్రధాన కార్యదర్శి బానోత్ రవీందర్ నాయక్, పార్లమెంట్ బాధ్యుడు మొల్లంగిరి శ్రీహరి చారి, మేడ్చల్––మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు మల్లెపోగు విజయరాజు, ఉప్పల్ నియోజకవర్గ బాధ్యుడు గౌడ సుదర్శన్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్నా చౌక్‌కి కదిలిన పటాన్ చెరు యువతరం

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నేతృత్వంలో 300కు పైగా వాహనాలతో భారీ ర్యాలీ**

**విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటం -ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రశ్నించడమే నేరమా**

**విద్యార్థుల పోరాటానికి బిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు - పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**



పటాన్ చెరు ప్రతినిది, మీడియా టుడే, జులై 24 : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ.. ప్రశ్నించిన వారిపై దమనకాండ కొనసాగిస్తోందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ భవిష్యత్తు కోసం పోరాటం చేస్తున్న విద్యార్థి లోకానికి బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు. దేశ రాజధాని ఢిల్లీలో విద్యార్థులు, యువతపై కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న దమనకాండకు వ్యతిరేకంగా శుక్రవారం భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ధర్నా చౌక్ లో చేపట్టిన నిరసన కార్యక్రమానికి పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వందలాదిమంది విద్యార్థులు, యువకులు ద్విచక్ర వాహనాలు, 300 పైగా కార్లలో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ వద్ద జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం విద్యారంగాన్ని భ్రష్టు పట్టిస్తోందని విమర్శించారు. గత 12 సంవత్సరాల ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో 158 పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని పేర్కొన్నారు. నీట్ వంటి కీలకమైన జాతీయ స్థాయి పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ కావడం మూలంగా లక్షలాది మంది విద్యార్థుల జీవితాలు అగమ్యగోచరంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పనితీరులో పారదర్శకత కరువైందని.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రశ్నాపత్రాల లీకేజీ అంశంలో న్యాయం చేయాలంటూ లక్షలాదిమంది విద్యార్థులు ఢిల్లీ జంతర్ మంతర్ వేదికగా శాంతియుత నిరసన ప్రదర్శనలు చేపడుతుంటే.. అత్యంత పాశవికంగా లాఠీచార్జీలు, టియర్ గ్యాస్ ప్రయోగిస్తూ కేంద్ర ప్రభుత్వం నియంత పరిపాలన కొనసాగిస్తుందని దుయ్యబట్టారు. ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రశ్నించడమే నేరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల పోరాటానికి బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువత, విద్యార్థి విభాగం కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రెండు గంటల్లోనే మిస్సింగ్ బాలుడి ఆచూకీ కనిపెట్టిన నాచారం పోలీసులు

**మొబైల్ ఫోన్ ట్రాకింగ్‌తో చర్లపల్లిలో గుర్తింపు**

**సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగింపు.. పోలీసులకు కుటుంబ సభ్యుల కృతజ్ఞతలు**




ఉప్పల్, జూలై 24 ( మీడియా టుడే ప్రతినిధి): ఇంటి నుంచి వెళ్లిపోయిన ఓ ఇంటర్మీడియట్ విద్యార్థిని నాచారం పోలీసులు అత్యంత వేగంగా స్పందించి కేవలం రెండు గంటల్లోనే మొబైల్ ఫోన్ ట్రాకింగ్ సాయంతో గుర్తించి సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. పోలీసుల సమయోచిత చర్యతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.

**బైక్ విషయంలో తండ్రితో గొడవ.. ఇంటి నుంచి వెళ్లిపోయిన విద్యార్థి**

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్లాపూర్‌లోని వెంకటరమణ కాలనీకి చెందిన కందకంచి భార్గవ్ రాజు (17), తండ్రి మల్లేశం, విశ్వ చైతన్య కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. ఈ నెల 23వ తేదీ రాత్రి సుమారు 10 గంటల సమయంలో బైక్ కావాలని తండ్రితో వాగ్వాదానికి దిగాడు. బైక్ ఇవ్వకపోవడంతో మొబైల్ ఫోన్ తీసుకుని ఇంటి నుంచి వెళ్లిపోయాడు. అనంతరం అతని మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ కావడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురై పోలీసులను ఆశ్రయించారు.

**ఫోన్ ట్రాకింగ్‌తో వేగంగా గాలింపు**

ఫిర్యాదు అందుకున్న నాచారం పోలీసులు వెంటనే అప్రమత్తమై, మొబైల్ ఫోన్ చివరి లొకేషన్ ఆధారంగా గాలింపు చర్యలు చేపట్టారు. హెడ్ కానిస్టేబుల్ మట్టయ్య ఆధ్వర్యంలో హోమ్ గార్డ్ గాంధీ, పోలీస్ కానిస్టేబుల్ సతీష్ బృందం చర్లపల్లి ప్రాంతంలో రాత్రి సుమారు 12 గంటల సమయంలో బాలుడిని గుర్తించి సురక్షితంగా అదుపులోకి తీసుకుంది.

**సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగింత**

అనంతరం బాలుడిని పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. కేవలం రెండు గంటల్లోనే బాలుడి ఆచూకీ గుర్తించి సురక్షితంగా అప్పగించిన నాచారం పోలీసుల తక్షణ స్పందన, సమర్థవంతమైన చర్యలను కుటుంబ సభ్యులు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘటనలో పోలీసుల వేగవంతమైన స్పందన మరోసారి ప్రజల్లో విశ్వాసాన్ని పెంచిందని స్థానికులు పేర్కొన్నారు.

# తల్లి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు నిర్వహించిన సర్పంచ్

మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూలై 24: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల పరిధిలోని మసీద్‌గూడెం గ్రామానికి చెందిన కీ.శే.మర్రి సరస్వతి వైఫ్ ఆఫ్ మర్రి శ్యాంసుందర్ రెడ్డిని స్మరించుకుంటూ, వారి కుమారుడు మసీద్‌గూడెం గ్రామ సర్పంచ్ మర్రి వంశీదర్ రెడ్డి, కుమార్తె కల్లెం మానస రెడ్డి, అల్లుడు కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.తమ తల్లి చిన్నతనంలో విద్యాభ్యాసం చేసిన నేలపట్ల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్,పెన్నులు, పెన్సిళ్లు, పండ్లు, స్వీట్లు పంపిణీ చేయడంతో పాటు పాఠశాల అవసరాల కోసం ఒక బీరువాను ఉపాధ్యాయులకు అందజేశారు.అనంతరం పెద్దకొండూర్‌లోని సాయి యాదాద్రి సేవా ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి, ఆశ్రమ వినియోగం కోసం ఒక బీరువాను అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, తల్లిదండ్రుల జ్ఞాపకాలను సమాజ సేవ ద్వారా చిరస్థాయిగా నిలుపుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మర్రి రాంరెడ్డి, నేలపట్ల సర్పంచ్ గంగాపురం నగేష్, మందోళ్లగూడెం ఉపసర్పంచ్ సుర్కంటి శ్రీధర్ రెడ్డి, పెద్దకొండూర్ మాజీ ఎంపీటీసీ బద్దం కొండల్ రెడ్డి, పెద్దకొండూర్ ఉపసర్పంచ్ పిన్నిటి శ్రీనివాస్ రెడ్డి, కుటుంబ సభ్యులు పడమటి ఉమాదేవి, పడమటి బలవంత్ రెడ్డి, సుర్కంటి సురేందర్ రెడ్డి, వాకిటి శివారెడ్డి,



రామిడి జంగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నారగుట్టపై మైనింగ్ క్రషర్ అనుమతి రద్దు చేయాలి

**"నమాత్ పల్లి, ఎర్రం బల్లి" గ్రామాలలో సర్పంచుల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ**

**పర్యావరణం, ప్రజారోగ్యం దెబ్బతీసే క్రషర్ ఏర్పాటును అనుమతి ఇవ్వద్దు - రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజ్**



మీడియా టుడే, జూలై24/ఆలేరు ఆర్సీ: యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని గౌస్ నగర్ తొక్కాపురం , ఎర్రంబెల్లి , నమాత్ పల్లి గ్రామాల మధ్య విస్తరించి ఉన్న,,"నారగుట్టపై" మైనింగ్ క్రషర్ అనుమతించొద్దని కోరుతూ మండలంలోని నమాత్ పల్లి, ఎర్రంబల్లి గ్రామాలలో నారగుట్ట పై మైనింగ్ క్రషర్ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజ్, కన్వీనర్ దయ్యాల నరసింహ మాట్లాడుతూ నాలుగు గ్రామాలతో పాటు పక్కన విస్తరించి ఉన్న పది కిలోమీటర్ల పరిధిలోని గ్రామాలలో ఈ క్రషర్ ఏర్పాటు వలన మూగజీవాలు పశువులు గొర్రెలు మేకలు, మేత వనరులు, కోల్పోయే ప్రమాదం పొంచి ఉందని, బ్లాస్టింగ్ చేయడం వలన ఇండ్లు నెర్రెలు బారడం,బోర్లు, బావులు,భూగర్భ జలాలు అడుగంటి పోవడం, దుమ్ము ధూళి వలన కాలేయ సంబంధిత ఊపిరితిత్తుల వ్యాధులు, కిడ్నీలు చెడిపోవడం డస్ట్ ఎలర్జీలు తదితర ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని తెలిపారు. తరతరాల జీవన వైవిధ్యం కలిగిన అనేక వృక్షజాతులు పశుపక్షాదులు వన్యప్రాణులు, ఆయుర్వేద వనమూలికలు కలిగిన ఈ నారగుట్టను ధ్వంసం చేయొద్దని తెలిపారు.నారగుట్టపై క్రషర్ అనుమతి ఉపసంహరించకుంటే ప్రజా ఉద్యమం తప్పదు అన్నారు. ప్రజా జీవితాలు వ్యవసాయం నాశనమవుతాయి. నారగుట్టపై స్టోన్ క్రషర్ (మైనింగ్) ప్రైవేట్ వ్యక్తులకు ప్రభుత్వం అనుమతి ఇవ్వవద్దని భువనగిరి మండలంలోని గౌస్ నగర్, తుక్కాపూర్, ఎర్రంబల్లి, నమాత్ పల్లి, జనావాసాల మధ్య క్రషర్ ప్రతిపాదన ఉపసంహరించకుంటే ఈనెల 28న భువనగిరి మండలంలోని సర్వేనెంబర్ 119 , 139 లో ప్రభుత్వానికి చెందిన నారగుట్టపై క్రషర్ వ్యతిరేక సంతకాల సేకరణ కార్యక్రమంలో నమాత్ పల్లి , ఎర్రంబల్లి గ్రామాల సర్పంచ్ లు అతికం అరుణా,గాదె యశోద,మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ గౌడ్,ఉప సర్పంచ్ ఎల్లమ్మల బాల మల్లేష్ యాదవ్,జిట్టా అంజిరెడ్డి,బత్తిని కుమార్, ఎల్లంల వెంకటేష్ , గొర్ల స్వామి, పెద్దింటి లక్ష్మారెడ్డి, గుత్తూరు శంకరప్ప, గొర్ల ఐలయ్య, గాదె సత్తయ్య, నోముల రాములు, నాలపట్ల నవనీత,ఐతరాజు కిష్టయ్య,కంబాలపల్లి జంగయ్య,ఎల్లమ్మ జంగయ్య , కొండాపురం సుధాకర్, కంబాలపల్లి యాదగిరి, మాలపల్లి ఎల్లయ్య, స్వరూపంగ మహేందర్, పిసాటి అనిత,గొర్ల రాములు, సురుపంగ వినోద్,మట్ట కాటంరాజు, పబ్బతి కనకయ్యనమాత్ పల్లి, ఎర్రంబల్లి, గ్రామాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# KGBV, URS ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలి

## TSUTF ప్రతినిధుల డిమాండ్

మెదక్, మీడియా టుడే, జూలై 24, 2026: కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు (ఖ+డీఎ), అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్ (ఖ=ూ)లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని ఝాఖుఖీ నర్సాపూర్ మండల ప్రధాన కార్యదర్శి గంగాధర్ రావు, మండల కోశాధికారి రమేష్ రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఝాఖుఖీ నర్సాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఖ+డీఎ ఉపాధ్యాయులు, ఉద్యోగులు తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు పోస్టుకార్డుల ద్వారా వినతిపత్రాలు పంపించారు.ఈ సందర్భంగా గంగాధర్ రావు మాట్లాడుతూ, గత 15 సంవత్సరాలుగా ఖ+డీఎ ఉద్యోగులు తక్కువ వేతనాలతో, ఎలాంటి ఉద్యోగ భద్రత లేకుండా 24 గంటలపాటు విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. వారి సమస్యలను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఉద్యోగుల సేవలను క్రమబద్ధీకరించి రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా సెలవులు కల్పించాలని, మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని, రాత్రి విధుల నుంచి మినహాయిస్తూ కేర్‌టేకర్లను నియమించాలని, వార్షిక ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, 29 రోజుల సమ్మె కాలానికి సంబంధించిన వేతనాలను చెల్లించాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, ఉద్యోగుల కేడర్‌కు అనుగుణంగా హోదాలను నిర్ణయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో



ఝాఖుఖీ మండల కోశాధికారి రమేష్ రాజు, కాంప్లెక్స్ కన్వీనర్ వస్రం, ఝాు కన్వీనర్ అప్పలనాయుడు, మోహన్‌తో పాటు ఖ+డీఎ ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక శోభతో 95వ ఆషాడి ఉత్సవాలు ప్రారంభం

**పాండురంగాశ్రమంలో అఖండ భగవాన్ నామంభక్తులతో నిండిన పాండురంగాశ్రమం**

**హరికథలు ప్రవచనాలతో భక్తులకు ఆధ్యాత్మిక విందు - ఉపవాస భక్తుల కోసం అన్నప్రసాదం ఉపహారాలు**

**క్షీరాభిషేకం పుష్పార్చనలతో వైభవం -ఆషాడి జోష్ మొదలైంది**

**భక్తి వెల్లివిరిసిన ఆశ్రమం -అఖండ నామంతో మార్మోగిన ఆశ్రమం**

**తొలి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు భక్తులకు విస్తృత ఏర్పాట్లు**



మర్కూక్ జూలై 24(మీడియా టూ డే )

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం బావనందాపూర్ గ్రామంలోని శ్రీ పాండురంగ ఆశ్రమంలో 95వ ఆశాడి త్రిరాత్రోత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.ఆశ్రమ ప్రాంగణంలో నెలకొల్పిన భక్తుల విగ్రహాలకు తొలుత పూజ చేసి పూలహారాలు వేసి భక్తో త్సవాన్ని సంప్రదాయబద్ధంగా ప్రారంభించారు.గణపతి పూజా పుణ్యాహవాచనంతో క్రతువు మొదలైంది.అనంతరం అఖండ అఖండ భగవన్నామం ప్రారంభం కార్యక్రమం భక్తి పూర్వకంగా ప్రారంభమైంది.శుక్రవారం ఉదయం ప్రారంభమైన ఈ అఖండ భగవన్నామం మూడు రోజుల పాటు నిర్విరామంగా పగలు రాత్రి లేకుండా నిరంతరం కొనసాగుతుంది.అఖండ అఖండ భగవన్నామం మొదలుకాగానే రుక్మిణి పాండురంగ మూలవర్యులకు క్షీరాభిషేకం,పురుష సూక్త విధాన పూజ విశేష పుష్పార్చన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి తీర్థప్రసాదాలు భోజన ప్రసాదాన్ని స్వీకరించారు.మధ్యాహ్నం వరకు నిర్వహించిన కార్యక్రమాల అనంతరం సాదమంటపంలో సాంస్కృతిక కార్యక్రమాలు మొదలయ్యాయి.హరికథ కవిరాజు రుక్మాబట్ల నరసింహస్వామి తనయుడు సత్యనారాయణ శర్మచే తందనాన రామాయణ గానం భక్తులందరినీ ఆకట్టుకుంది.అనంతరం రఘురామశాస్త్రి పౌత్రుడు సోమనాధ సిద్ధాంతిచే ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం కొనసాగింది.అనంతరం తిగుళ్ల వాసుదేవ శర్మ బావానంద చరిత్ర కథాగానామ్ చేశారు.రాత్రికి వావిలాల నాగరాణి భాగవతారిని హరికథ అమృతం కొనసాగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి,స్థానిక సిఐ రవికుమార్,ఎస్ఐ యూసుఫ్ అహ్మద్ ఆలీ పోలీస్ సిబ్బంది పాండురంగ స్వామిని దర్శించుకున్నారు.

# చిన్నారి యశ్న అన్నప్రాశన వేడుకలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**- ఆలేటి రమేశ్ కుమార్తెకు ఆశీర్వాదాలు అందజేసిన ఎమ్మెల్యే**

**- కుషాయిగూడ శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో నిర్వహణ**



**ఉప్పల్, జూలై 24 ( మీడియా టుడే ప్రతినిధి):**

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వ్యక్తిగత సహాయకుడు ఆలేటి రమేశ్ కుమార్తె యశ్న అన్నప్రాశన మహోత్సవం శుక్రవారం కుషాయిగూడలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

**చిన్నారికి ఎమ్మెల్యే ఆశీర్వాదం**

ఈ శుభకార్యానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిన్నారి యశ్నకు అన్నప్రాశనం నిర్వహించి ఆశీర్వదించారు. ఆమె ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో పెరిగి కుటుంబానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొని చిన్నారికి శుభాకాంక్షలు తెలిపారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన మాజీ సర్పంచ్ నగేష్

**మీడియా టుడే, జూలై24/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రం అభివృద్ధి లక్ష్యంగా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ వినతిపత్రంలో ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని దుబ్బబావి నుంచి విద్యుత్ సబ్‌స్టేషన్ వరకు రోడ్డును విస్తరించి, ఆధునిక డివైడర్‌తో పాటు సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు.ఈ అభివృద్ధి పనులు ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు,రోడ్డు భద్రత కల్పించడంతో పాటు మండల కేంద్రానికి మరింత ఆధునిక రూపాన్ని తీసుకురావడానికి దోహదపడతాయని వివరించారు. వినతిపై స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రతిపాదనకు సానుకూలంగా స్పందిస్తూ, త్వరలోనే అవసరమైన నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందడి అనంత రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు, నాయకులు దిగోజు నరసింహాచారి,ఎద్దు వెంకన్న, పోతగాని మల్లేష్,చెరుకు శ్రీనివాస్,ఎలగందుల మహేశ్, తొండల అనిల్ కుమార్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# ప్రత్యామ్నాయ పంటల సాగును ఉద్యమంలా చేపట్టాలి

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు. - జూలై 27 నుంచి 29 వరకు రైతు వేదికల్లో ప్రత్యామ్నాయ పంటల విత్తన మేళాలను విజయవంతం చేయాలి.**

**ప్రతి విద్యార్థికి ఆగస్టు 30 నాటికి రెండు జతల పాఠశాల యూనిఫాంలు అందించాలి.**

**నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి.**

**పాఠశాల యూనిఫాంల తయారీలో నాణ్యతపై ఎలాంటి రాజీ ఉండరాదు. - జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.**




**ములుగు కలెక్టరేట్ జులై24(మీడియా టుడే)**

రాష్ట్రంలో నెలకొన్న సూపర్ ఎల్‌నినో పరిస్థితులను అవకాశంగా మలుచుకొని రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు విస్తృతంగా మళ్లించాలని, అదే సమయంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాంలను నిర్ణీత గడువులో నాణ్యతతో అందించేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణతో పనిచేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిశోర్ , సెర్ప్ సీఈవో దివ్య, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ తో కలిసి పాఠశాల యూనిఫాంల కుట్టు పనుల పురోగతి, సీజనల్ పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహం పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వానికి పంటల వైవిధ్యీకరణ అత్యంత ముఖ్యమైన అజెండా అని అన్నారు. గత ఏడాది ఇదే తేదీ నాటికి రాష్ట్రంలో సుమారు 52 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగిందని, ఈ ఏడాది ఇప్పటివరకు కేవలం 14 లక్షల ఎకరాల్లో మాత్రమే వరి విత్తనం పూర్తైందని తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 1.39 కోట్ల ఎకరాల్లో సాగు జరగాల్సి ఉండగా ఇప్పటివరకు సగం విస్తీర్ణంలో మాత్రమే సాగు పూర్తైందని, మిగిలిన భూముల్లో సాధ్యమైనంత వరకు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సంక్షోభ పరిస్థితులను అవకాశంగా మలుచుకుని భూములను బీడుగా వదిలిపెట్టకుండా రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ప్రోత్సహించాలని సూచించారు.జూలై 27 నుంచి 29 వరకు రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికల్లో నిర్వహించే ప్రత్యామ్నాయ పంటల విత్తన మేళాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, పంటల వైవిధ్యీకరణలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన జిల్లాలను ప్రభుత్వం అభినందిస్తుందని, వారు అమలు చేసిన కార్యాచరణను ఇతర జిల్లాల్లో కూడా అమలు చేస్తామని తెలిపారు.కంది, పెసర, మినుములు, ఇతర పప్పుధాన్యాలు, అలసందలు, పొద్దుతిరుగుడు, కూరగాయలు, చిరుధాన్యాలు వంటి పంటలను పెద్దఎత్తున ప్రోత్సహించాలని సూచించారు. ఇప్పటివరకు వరి సాగు జరగని సుమారు 38 లక్షల ఎకరాల్లో అధిక భాగాన్ని ప్రత్యామ్నాయ పంటల కిందకు తీసుకురావాలని, భూగర్భ జలాలు క్రమంగా తగ్గుతున్నందున బోరు నీటిపై ఆధారపడిన వరి సాగును నిరుత్సాహపరచాలని ఆదేశించారు.ఆగస్టు 30 నాటికి ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫాంలు అందేలా పకడ్బందీ ప్రణాళికతో పనిచేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచించారు. పాఠశాల యూనిఫాంల సరఫరా ప్రభుత్వానికి అత్యంత ప్రాథమిక బాధ్యత అని పేర్కొంటూ, నిర్ణీత గడువులో ఈ ప్రక్రియ పూర్తికావాలని అన్నారు. వస్త్రాల సరఫరా, వస్త్రాల కటింగ్, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా కుట్టు పనులు, యూనిఫాంల నాణ్యత తదితర ప్రతి దశను జిల్లా, మండల స్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఎలాంటి జాప్యం లేకుండా యూనిఫాంలను విద్యార్థులకు అందించాలని సూచించారు.పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిశోర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రభుత్వ, రెసిడెన్షియల్ విద్యాసంస్థల విద్యార్థులందరికీ ఆగస్టు 30 నాటికి 2 జత యూనిఫాం తప్పనిసరిగా అందించాలని తెలిపారు. ఇందుకోసం జిల్లా స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచించారు. యూనిఫాంల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్లు కుట్టు పనులను ప్రతిరోజూ పర్యవేక్షించాలని, యూనిఫాంల వస్త్రాల కటింగ్ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు .వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ మాట్లాడుతూ, సూపర్ ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలోని జలాశయాల్లో నీటి నిల్వలు గణనీయంగా తగ్గాయని, దాదాపు 40 శాతం వర్షపాతం లోటు నమోదైందని, భూగర్భ జలాలు కూడా తగ్గుముఖం పట్టాయని తెలిపారు. ఈ పరిస్థితులపై రైతులకు విస్తృత అవగాహన కల్పించి ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రోత్సహించాలని సూచించారు. ఇటీవల కురిసిన వర్షాలతో ఆరు తడి పంటలు సాగు చేయవచ్చని తెలిపారు. జూలై 27 నుంచి 29 వరకు మూడు రోజుల పాటు అన్ని రైతు వేదికల్లో ప్రత్యామ్నాయ పంటల విత్తన మేళాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహిస్తూ ఆయిల్ పామ్ తోటలు, డ్రిప్ వ్యవస్థల ఏర్పాటును నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. మండల, గ్రామ స్థాయిలో కంటింజెన్సీ ప్రణాళికలు సిద్ధం చేసి రైతులకు వాతావరణ సూచనలను ఎప్పటికప్పుడు అందించాలని తెలిపారు. వాతావరణ నిపుణుల అంచనాల ప్రకారం ఆగస్టులో కొంత వర్షం కురిసే అవకాశం ఉన్నప్పటికీ వరి వంటి అధిక నీటి అవసరమున్న పంటలకు అది సరిపోదని, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో కూడా వర్షాభావ పరిస్థితులు కొనసాగే అవకాశం ఉందని వివరించారు.సెర్ప్ సీఈవో దివ్య మాట్లాడుతూ, యూనిఫాం వస్త్రాలను మండల కేంద్రాలకు సరఫరా చేయనున్నట్లు, గత రెండేళ్ల మాదిరిగా కాకుండా పాఠశాలల వారీగా వస్త్రాల కటింగ్‌ను మండల స్థాయిలో శిక్షణ పొందిన మాస్టర్ టైలర్లతో పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం విద్యార్థుల కొలతలకు అనుగుణంగా మహిళా టైలర్లు కుట్టు పనులు చేపట్టాలని సూచించారు. కుట్టు పనులు మండల హబ్‌లలో లేదా టైలర్ల ఇళ్ల వద్ద నిర్వహించవచ్చని, ప్రతి మండలంలో అందుబాటులో ఉన్న బటన్ హోల్, బటన్ ఫిక్సింగ్ యంత్రాలను వినియోగించి యూనిఫాంలను పూర్తిచేసి విద్యార్థులకు అందించాలని ఆదేశించారు.జిల్లా, మండల స్థాయిలో మహిళా టైలర్లతో కలిసి ప్రత్యేక వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి పనుల పురోగతిని ప్రతిరోజూ సమీక్షించాలని సెర్ప్ సీఈవో సూచించారు. టిడ్కో, మఫత్‌లాల్ సంస్థల ద్వారా వస్త్రాల సరఫరాను రోజువారీగా పర్యవేక్షించాలని, సరఫరాలో ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే రాష్ట్ర స్థాయికి తెలియజేయాలని ఆదేశించారు. యూనిఫాంల నాణ్యతపై ముఖ్యమంత్రి స్వయంగా విద్యార్థుల నుంచి వాట్సాప్ లింక్ ద్వారా ఫీడ్‌బ్యాక్ తీసుకుంటారని, నాణ్యత సరిగా లేకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు. కేజీబీవీ విద్యార్థులకు మొదటి జత యూనిఫాం దాదాపు పూర్తయిందని, రెండో జత పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. పోర్టల్‌లో నమోదైన 26 వేల మంది మహిళా టైలర్లకు వెంటనే పనులు కేటాయించాలని, గత రెండు నుంచి మూడు నెలలుగా వారికి శిక్షణ ఇచ్చామని, అవసరమైతే స్థానికంగా అదనపు శిక్షణ కూడా అందించాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పాఠశాల యూనిఫాంల కుట్టు పనులను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. యూనిఫాంల వస్త్రాల సరఫరా, కటింగ్, మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా కుట్టు పనులు, నాణ్యత పర్యవేక్షణ తదితర ప్రతి దశను నిరంతరం పర్యవేక్షిస్తూ ఎలాంటి జాప్యం లేకుండా విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాంలను అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా, జిల్లాలో ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని వరి మినహా ఇతర ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. రైతు వేదికలు, క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా ప్రత్యామ్నాయ పంటలపై ప్రచారం నిర్వహించి, రైతులు ఎక్కువ సంఖ్యలో వాటి సాగు చేపట్టేలా ప్రోత్సహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, జిల్లా సహకార అధికారి రామ్మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, అదనపు డీఆర్‌డీఓ రవీందర్, ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు, డి ఎం హెచ్ ఓ గోపాల్ రావు, ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ బిక్షపతి, జిల్లా ఇరిగేషన్ శాఖ అధికారి అప్పలనాయుడు, డి డబ్ల్యూ ఓ ప్రేమ లత, ఆర్ డబ్ల్యూ ఎస్ డి ఈ సునీత, ఏపీడీవో శివకృష్ణ, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి భవిష్యత్ విస్తరణకు కార్యాచరణ వేగవంతం చేయాలి

**- మణుగూరులో భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్, పీకే ఓసీ గనిని సందర్శించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.**

**- రాష్ట్ర విద్యుత్ రంగానికి సింగరేణి వెన్నెముక... సంస్థ అభివృద్ధికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం**

**మణుగూరు, జులై 24(మీడియా టుడే):**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో విస్తృతంగా పర్యటించారు. ముందుగా భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను సందర్శించిన ఆయన విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియ, బొగ్గు వినియోగం, యంత్రాల నిర్వహణ, భద్రతా ప్రమాణాలు, సెంట్రల్ కంట్రోల్ యూనిట్ పనితీరును పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం భద్రాద్రి పవర్ ప్లాంట్ టౌన్‌షిప్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన డి.ఏ.వి. పాఠశాలను ప్రారంభించి, విద్యార్థులకు కల్పించిన మౌలిక వసతులను పరిశీలించారు.

**పీకే ఓసీలో బొగ్గు ఉత్పత్తి, నాణ్యతపై సమీక్ష..**

అనంతరం ప్రకాశ్ ఖని (పీకే ఓసీ) ఓపెన్‌కాస్ట్ గనిని సందర్శించిన ఉప ముఖ్యమంత్రి గనిలో జరుగుతున్న బొగ్గు తవ్వకాలు, ఉత్పత్తి, నాణ్యత, యంత్రాల పనితీరు, భద్రతా ప్రమాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 1976లో ప్రారంభమైన గని చరిత్ర, ఇప్పటివరకు జరిగిన ఉత్పత్తి, ప్రస్తుతం ఉన్న బొగ్గు నిల్వలు, గని జీవితకాలం తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గనిలో బొగ్గును స్వయంగా పరిశీలించిన ఆయన, రాష్ట్ర విద్యుత్ రంగానికి సింగరేణి వెన్నెముకలాంటి సంస్థ అని పేర్కొన్నారు.

**కొత్త బొగ్గు బ్లాకుల సాధనపై ప్రత్యేక దృష్టి..**

భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని బొగ్గు నిల్వల పెంపు, ఉత్పత్తి విస్తరణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. రానున్న బొగ్గు బ్లాకుల వేలం ప్రక్రియలో సింగరేణి చురుగ్గా పాల్గొని కొత్త బ్లాకులను సొంతం చేసుకునేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పోటీ ప్రపంచంలో సింగరేణి దేశంలోనే అగ్రగామి బొగ్గు సంస్థగా మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

**పీకే ఓసీ డిప్‌సైడ్ బ్లాక్ కేటాయింపుపై విజ్ఞప్తి..**

ఈ సందర్భంగా అధికారులు తాడిచెర్ల బొగ్గు బ్లాక్ సింగరేణికి కేటాయించడంతో సంస్థలో ఉత్సాహం నెలకొందని ఉప ముఖ్యమంత్రికి వివరించారు. అలాగే సంస్థ దీర్ఘకాలిక అభివృద్ధి, భవిష్యత్ ఉత్పత్తి అవసరాలను దృష్టిలో ఉంచుకుని పీకే ఓసీ డిప్‌సైడ్ బ్లాక్‌ను కూడా సింగరేణికే కేటాయించేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.

**సింగరేణి అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం..**

దీనిపై స్పందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సింగరేణి ప్రయోజనాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని స్పష్టం చేశారు. రాష్ట్ర విద్యుత్ అవసరాలు,



పారిశ్రామికాభివృద్ధి, వేలాది మంది కార్మికుల ఉపాధిలో సింగరేణి కీలక పాత్ర పోషిస్తోందన్నారు. సంస్థ విస్తరణ, కొత్త బొగ్గు బ్లాకుల సాధన, ఉత్పత్తి సామర్థ్యాల పెంపు, ఉద్యోగుల సంక్షేమం వంటి అన్ని అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.ఈ పర్యటనలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, మాలోత్ రాందాస్ నాయక్, ఎస్సీసీఎల్ సీఎండీ జ్యోతి బుద్ధ ప్రకాష్, టీఎస్‌జెన్‌కో సీఎండీ హరీష్, ఎస్సీసీఎల్ డైరెక్టర్ (పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ ఒ వెల్ఫేర్) గౌతమ్ పొట్రూ తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం భోజనం అందించాలి



**రాయికల్-మీడియా టుడే -జూలై 24:**

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని జడ్పి సీఈవో మండల ప్రత్యేక అధికారి గౌతమ్ రెడ్డి సూచించారు. రాయికల్ మండలం అల్లిపూర్ జ్యోతిబా పూలే బీసీ రెసిడెన్షియల్ పాఠశాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతను తనిఖీ చేశారు. ఆహార ధాన్యాల నిల్వతో పాటు స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి, రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం పాఠశాల మరుగుదొడ్లను తనిఖీ చేసి, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, వారికి అందిస్తున్న ఆహార నాణ్యతపై ఆరా తీశారు.విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన డైట్ మెనూ ప్రకారమే పోషకాహారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్య కార్య నిర్వహణాధికారి నరేష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి చిరంజీవి, ప్రజాప్రతినిధులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈసీఐఎల్‌లో కిసాన్ ఫ్యాషన్ మాల్ ప్రారంభం

**- ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పాల్గొనిక**

**- స్థానికులకు నాణ్యమైన వస్త్రాలు, యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అభిప్రాయం**



**ఉప్పల్, జూలై 24 ( మీడియా టుడే ప్రతినిధి):** ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కిసాన్ ఫ్యాషన్ మాల్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, నిజామాబాద్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ శుక్రవారం సంయుక్తంగా ప్రారంభించారు.

**విభాగాల పరిశీలన**
ప్రారంభోత్సవం అనంతరం మాల్‌లోని వివిధ విభాగాలను సందర్శించి, అందుబాటులో ఉన్న వస్త్రాలు, వసతులను పరిశీలించారు.

**స్థానికులకు ఉపయోగకరం**
ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ఈసీఐఎల్ ప్రాంతంలో ఆధునిక వసతులతో కూడిన వస్త్ర విక్రయ కేంద్రం ప్రారంభం కావడం స్థానిక ప్రజలకు ఎంతో ప్రయోజనకరమని అన్నారు. ఒకేచోట కుటుంబ సభ్యులందరికీ నాణ్యమైన దుస్తులు అందుబాటు ధరల్లో లభించేలా ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.

**ఉపాధి అవకాశాలు పెరుగుతాయి**
బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు మాట్లాడుతూ, ఇలాంటి వాణిజ్య సంస్థలు హైదరాబాద్ తూర్పు ప్రాంత అభివృద్ధికి దోహదపడటంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కూడా పెంచుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు సోమశేఖర్ రెడ్డి, మహేష్ గౌడ్, కిసాన్ ఫ్యాషన్ మాల్ యాజమాన్యం, స్థానిక నాయకులు, వ్యాపారవేత్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులపై అణచివేతను నిలిపివేయాలి

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**- ఇందిరా పార్క్ వద్ద బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నిరసనలో పాల్గొన్న ఎమ్మెల్యే**

**- విద్యార్థుల ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్**



**ఉప్పల్, జూలై 24 ( మీడియా టుడే ప్రతినిధి):** ఢిల్లీలో విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న అణచివేత ధోరణిని నిరసిస్తూ బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద శుక్రవారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే. తారక రామారావుతో కలిసి ఆయన ఆందోళనలో పాల్గొన్నారు.

**విద్యార్థుల హక్కులను కాపాడాలి**
ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల గొంతును అణచివేసే చర్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో విద్యార్థులకు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు ఉందని, వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.

**భారీగా పాల్గొన్న నాయకులు**
ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, విద్యార్థి విభాగం నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాచారంలో 'ఎన్ఎస్ బైక్ జోన్' ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**- ద్విచక్ర వాహనాల సేవా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

**- యువతకు ఉపాధి కల్పించే సంస్థలను ప్రోత్సహించాలని సూచన**



**ఉప్పల్, జూలై 24 ( మీడియా టుడే ప్రతినిధి):** నాచారం శ్రీనగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన 'ఎన్ఎస్ బైక్ జోన్' ద్విచక్ర వాహనాల సేవా కేంద్రాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే సంస్థ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

**ఉపాధికి దోహదం చేయాలి**
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ఇటువంటి నూతన వ్యాపార సంస్థలు ప్రాంత అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. నాణ్యమైన సేవలు అందిస్తూ వినియోగదారుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా సంస్థను నిర్వహించాలని సూచించారు.

**అన్ని సేవలు ఒకేచోట**
ఈ సేవా కేంద్రంలో ద్విచక్ర వాహనాలకు సర్వీసింగ్, విడిభాగాల విక్రయం, నీటి శుభ్రపరిచే సేవలు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు, వ్యాపారవేత్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థలు బంద్

**నీట్ పెపర్ లీక్ , విద్యార్థుల పై లాఠీ చార్జి - కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా కి డిమాండ్‌బి**

**ఎన్.ఎస్.యు.ఐ చిగురుమామిడి మండల అధ్యక్షులు పచ్చిమట్ల అజయ్ కుమార్ గౌడ్**



**చిగురుమామిడి మండల రిపోర్టర్ మీడియా టుడే , జూలై 24 :** నీట్ (చీజుజు) పేపర్ లీక్ ఘటనపై ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీఛార్జి కి నిరసనగా మరియు పేపర్ లీక్ పై సంబంధించిన విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ (చీూఖ×) పిలుపు మేరకు చిగురుమామిడి మండలంలో అన్ని బిగ్రామాల విద్యాసంస్థలు బంద్ విజయవంతం కొనసాగింది ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ చిగురుమామిడి మండల అధ్యక్షులు పచ్చిమట్ల అజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ దేశరాజధాని ఢిల్లీలో విద్యార్థుల పై జరిగిన అమానుషమైన లాఠీచార్జిని, అలాగే దేశ విద్యావ్యవస్థ పట్ల కేంద్ర ప్రభుత్వం వహిస్తున్న తీవ్ర నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ... నీట్ (చీజుజు) పేపర్ లీక్ ఘటనపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ.... లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ విద్యార్థుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా చేస్తున్న పోరాటానికి పూర్తిగా తీసుకొని ప్రతి ఒక్క విద్యార్థి పక్షాన నిలబడతామని తెలుపుతూ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలని వారి రాజీనామా చేసే అంతవరకు మా డిమాండ్లు పరిష్కారం అయ్యేంతవరకు మేము నిరసనలు కొనసాగిస్తామని అన్నారు డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేని ఎడల బిజెపి మంత్రులైన నాయకులైన రోడ్లమీద తిరిగే పరిస్థితి ఉండదని హెచ్చరిస్తున్నాము."నేను దేశంలోని ప్రతి విద్యార్థి పక్షాన నిలుస్తాను" అని మా నాయకులు, విద్యార్థి గొంతుక రాహుల్ గాంధీ ఇచ్చిన భరోసాను,స్ఫూర్తిని గుండెల్లో నింపుకొని దేశంలో ఉన్న ప్రతి ఒక్క విద్యార్థుల తరపున. ఎన్ ఎస్ యు ఐ. నిరంతరం పనిచేస్తామని తెలుపుతూ ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అందె సురేష్. యూత్ అధ్యక్షులు వేణుగోపాల్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బోయిని వంశీ క్రిష్ణ జెరిపోతుల రాజు యూత్ నాయకులు ఠాకూర్ రణప్రతాప్ సింగ్ గొట్టే రఘుబాబు బోయిని ప్రశాంత్ అందె ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న బిజెపి

**ప్రశ్నిస్తే గాంధీ భవన్ పై దాడిచేస్తారా! -జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**



**మీడియా టుడే ఖమ్మం ఆర్సీ**
ఖమ్మం: దేశంలో ప్రస్తుతం నెలకొన్న నీట్ పరీక్ష అవకతవకలు, పేపర్ లీకేజీలు, నిరుద్యోగం మరియు నిత్యావసర ధరల పెరుగుదలపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ విమర్శించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ గౌడ్ స్థానికంగా మాట్లాడుతూ...లక్షలాది విద్యార్థుల కష్టాన్ని, కలలను బిజెపి ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఆరోపించారు. నీట్ లో జరిగిన అక్రమాలపై సరైన విచారణ చేయకుండా, బాధ్యులపై చర్యలు తీసుకోకుండా విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు. ప్రతి ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ గాల్లో కలిసిపోయిందని, యువత రోడ్లపైకి వస్తుంటే బిజెపి మాత్రం ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తోందని అన్నారు. పెట్రోల్, డీజిల్,నిత్యావసర ధరలతో సామాన్యుడు బతకలేని పరిస్థితి వచ్చిందని తెలిపారు. విద్య, వైద్యాన్ని కార్పొరేట్లకు అప్పగించి పేద విద్యార్థులకు అన్యాయం చేస్తున్న బిజెపి విధానాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోన్న కాంగ్రెస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని, అదే విధంగా ఓట్ చోరీ,సీటు చోరీకి నిదర్శనంగా మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ వంటి నిర్వాహకాలు నిర్వహిస్తూ అప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకుంటూ కార్పొరేట్లకు కొమ్ము కాస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న కాంగ్రెస్ నాయకులపై దాడులు చేయడం దారుణమని అన్నారు. శాంతియుత మార్గంలో మోడీ ఇంటి వద్ద నిరసన చేస్తున్న లోక్ సభ పక్షనేత ఏ ఐ సి సి అగ్రనాయకులు రాహుల్ గాంధీ పై బీజేపీ గుండాలు దాడి చేసి గాయపరచారని ఇది ప్రజాస్వామ్యనికి మాయని మచ్చ గా నిలుస్తుందని అన్నారు. అంతే కాకుండా నీట్ విదార్థులకు న్యాయం చేయమని అడిగినందుకు బిజెపి నేతలు గాంధీ భవన్ పై దాడి చేయడం సిగ్గు మలిన చర్య అని అన్నారు. అక్రమాలు చేస్తాం ఎదురొస్తే దాడి చేస్తాం అంటే ప్రజలు చూస్తూ ఊరుకోరని త్వరలోనే బీజేపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు.

# ఆరుతడి పంటలకు రైతులు ప్రాధాన్యంఇవ్వాలి

**ఎల్ నినో ప్రభావంపై పెద్దమారూర్‌లో అవగాహన సదస్సు**



**చిన్నంబావి, మీడియా టుడే న్యూస్ జులై 24**
ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాల నేపథ్యంలో రైతులు అధిక నీటి అవసరమున్న పంటలకు బదులుగా ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని పెద్దమారూర్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి ఏఈఓ బి. ప్రశాంత్ కుమార్ సూచించారు. చిన్నంబావి మండలం పెద్దమారూర్ గ్రామ రైతు వేదికలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో ఎల్నినో ప్రభావం, ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి సంరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ శ్రీనివాస్, ఏఈఓ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ జూలై 31 నుంచి ఆగస్టు 15 వరకు వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున వరి సాగును పరిమితం చేసి, కంది, పెసర, మినుము, అలసంద, జొన్న, సజ్జ, కొర్ర, రాగి, నువ్వులు, ఆముదం వంటి తక్కువ నీటి అవసరమున్న పంటలను సాగు చేయాలని సూచించారు. కనీసం 50 నుంచి 75 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైన తర్వాతే విత్తనాలు వేయాలని, తేమ కొరత ఉన్న పరిస్థితుల్లో మొక్కజొన్నను కొత్తగా విత్తవద్దని రైతులకు సూచించారు. ఇప్పటికే సాగులో ఉన్న పంటల్లో తగిన తేమ ఉన్నప్పుడే యూరియా పైపూత వేయాలని, కలుపు నివారణ, మల్చింగ్ వంటి యాజమాన్య చర్యలు చేపట్టాలని చెప్పారు. ఫాల్ ఆర్మీవార్మ్ ఉధృతిని ఎప్పటికప్పుడు గమనించి అవసరమైన నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. నీటి లభ్యత ఉన్న ప్రాంతాల్లో మాత్రమే వరి సాగు చేయాలని, నీటి కొరత ఉన్న చోట్ల పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, నూనెగింజల పంటలను ప్రత్యామ్నాయంగా సాగు చేయడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని వివరించారు. సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి, సర్పంచ్ కేతపాగ జయమ్మ, లక్ష్మయ్య ఉపసర్పంచ్ నరేష్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి బి. శ్రీనివాసులు, వార్డు సభ్యులు, అన్నలదాసి పురేందర్, పురేందర్ నాయుడు, కిరణ్, మాజీ సర్పంచ్ కల్వకోల్ ఉషయ్య, మాజీ ఎంపిటిసి కె చంద్రయ్య, అంగన్‌వాడీ సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, రైతులు ప్రభాకర్ రెడ్డి, మొలకలపల్లి కురుమయ్య, గొల్ల కురుమయ్య తదితరులు పాల్గొన్నారు."వర్షాభావాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం సూచించిన ప్రత్యామ్నాయ పంటల సాగు విధానాలను రైతులు తప్పకుండా పాటించాలి" అని సర్పంచ్ కేతపాగ జయమ్మ లక్ష్మయ్య కోరారు.

# చేనేత సహకారం సంఘం పాలక వర్గం ప్రమాణ స్వీకారం



**మీడియా టుడే, జూలై24/ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల చేనేత సహకార సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం ఆధ్వర్యంలో మోత్కూర్ పట్టణ కేంద్రంలోని ఎస్ ఎం ఫంక్షన్ హాల్లో నిర్వహించిన చేనేత సహకార సంఘ పాలక వర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని అధ్యక్షులు వంగరి రాములుని మరియు పాలక వర్గ సభ్యులను శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం , కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ , కోశాధికారి సాయిని పురుషోత్తం , డైరెక్టర్లు గుర్రం మల్లేష్ , వట్నాల వెంకటేష్ , రాపోలు శ్వేత వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు .

# మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే కబడ్డీ టోర్నమెంట్ బ్రోచర ఆవిష్కరించిన డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి

**కోదాడ :--యబశ్రీఎ 24(మీడియా టుడే )**




కోదాడ లో సూర్యాపేట మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సూర్యాపేట జిల్లా స్థాయి టోర్నమెంట్ టోర్నమెంట్ ఈనెల 25.26 తేదీలలో అండర్ 17 బాయ్స్ మెగా మోడ్రన్ కబడ్డీ టోర్నమెంట్ బ్రోచర్లను కోదాడ డిస్ పి శ్రీ శ్రీనివాసరెడ్డితో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుంచి జాతీయస్థాయి క్రీడలకు ప్రో కబడ్డీ క్రీడలకు వెళ్లిన క్రీడాకారులు చాలామంది ఉన్నారు గ్రామీణ ప్రాంతంలో యువకులు చెడు అలవాట్లకు చెడు వ్యసానాలకి బానిసలు కాకుండా క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుంటే ఆరోగ్యంగానూ మానసికంగానూ బలంగా ధైర్యంగా ఉంటారని యువతకు ఆటలు ఎంతో ఆత్మీయ ధైర్యాన్ని ఉల్లాసాన్ని ఇస్తాయని క్రీడల ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించినటువంటి క్రీడాకారులు ఎంతో మంది ఉన్నారని యువకుల్ని క్రీడలకు ప్రేరేపిస్తే అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనరని ఈ సందర్భంగా మాట్లాడారు. ఇట్టి ఈ కార్యక్రమంలో మోర్తాల నాగిరెడ్డి సూర్యాపేట జిల్లా మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వీ. సైదిరెడ్డి గారు పాల్గొనడం జరిగింది..

# వెంకట సాయి నగర్ కాలనీలో బాక్స్ కల్వర్ట్ ప్రారంభం

**ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు త్వరలో పూర్తి చేస్తామని హామీ**



**ఉప్పల్, జూలై 24 ( మీడియా టుడే ప్రతినిధి)** రామంతపూర్ భగాయత్ పరిధిలోని వెంకట సాయి నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన బాక్స్ కల్వర్ట్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ నూతన కమిటీ సభ్యులు, గౌరవ సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**అభివృద్ధికి ప్రాధాన్యం**
ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, వెంకట సాయి నగర్ కాలనీ సమగ్ర అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

**పెండింగ్ పనులు పూర్తి చేస్తాం**
కాలనీలో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ లైన్ల పనులను త్వరలోనే పూర్తి చేయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అవసరమైన నిధులు మంజూరు చేయించి దశలవారీగా అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గంధం నాగేశ్వరరావు, ఎండి జాంగీర్, డాక్టర్ బి.వి. చారి, కాలనీ అధ్యక్షుడు ఎ. విజయేందర్ రెడ్డి, కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సూర్యాపేట కోర్టు చౌరస్తాలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు




**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: జూలై 24.**
జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తాలో సూర్యాపేట టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ (రా×) పర్యవేక్షణలో సిబ్బంది ఈ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వాహన చోదకుల లైసెన్సులు, వాహనాల పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నంబర్ ప్లేట్లు సరిగ్గా లేని, ద్విచక్ర వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న, హెల్మెట్ ధరించని వారిపై కేసులు నమోదు చేశారు. పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలను కాపాడడానికే ఈ నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

# బీజేవైఎం జిల్లా అధ్యక్షులుగా నియామకమై తొలిసారి మండలానికి విచ్చేసిన దయ్యాల కుమారస్వామికి సన్మానం




**మీడియా టుడే, జూలై24/ఆలేరు ఆర్సీ:**
భారతీయ జనతా యువ మోర్చా జిల్లా అధ్యక్షులుగా నియమితులై తొలిసారిగా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి విచ్చేసిన దయ్యాల కుమారస్వామిని మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్,చేనేత కార్మిక నాయకులు చేనేత అధ్యక్షులు పొడుగు వెంకటేశం,యువ మోర్చా అధ్యక్షులు పైల ప్రశాంత్,బండారు సాయి, యాస వెంకట్ రెడ్డి,యాస శ్రీనివాస్ రెడ్డి,ఎండి అబ్బాస్, తదితరులు పాల్గొన్నారు.

# సోలిపేట విద్యుత్ సబ్ స్టేషన్ ను సందర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూలై 24**



యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల పరిధిలోని సోలిపేట గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌ను మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు సందర్శించి, రైతులకు విద్యుత్ కోతలపై ప్రభుత్వాన్ని నిలదీశారు.?రైతులకు 24 గంటల నాణ్యమైన కరెంట్ ఇవ్వకుండా 10-12 గంటలకే పరిమితం చేస్తున్నారని, పలుమార్లు ట్రిప్పింగ్స్ అవుతున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వం వద్ద బొగ్గు నిల్వలు లేకపోవడం, నిర్లక్ష్యం వల్లే యాదాద్రి,భద్రాద్రి థర్మల్ ప్లాంట్లలో విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయిందని ఆరోపించారు.?కేసీఆర్ కిట్, రైతుబీమా, గొర్రెల పంపిణీ పథకాల్లో కోతలు పెడుతున్నారని విమర్శించారు. కరెంట్ కోతలు లేవన్న డిప్యూటీ సీఎం వ్యాఖ్యలను తప్పుబడుతూ, హైదరాబాద్ తరహాలోనే రైతులకు కూడా ఉచిత 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మెమోరండం అందజేత

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూలై 24**



ఉస్మానియా యూనివర్సిటీ సాక్షిగా చుక్కా రామయ్య ఆశీస్సులతో ఏర్పడ్డ తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సెక్రటేరియట్ వద్ద గల తెలంగాణ అమరవీరుల స్మారక స్తూపం వద్ద రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేశవరావు అధ్యక్షతన తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీలో కోదండరాంకి, రాములు నాయక్ కి, మోతే శోభన్ రెడ్డికి మెమొరండం ఇవ్వడం జరిగింది. మెమొరండంలో తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారులను గుర్తించి తెలంగాణ సాధనలో వాళ్ళు చేసిన త్యాగం వారు చేసిన పోరాటాలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం తరపున వారికి తగిన సహాయం మరియు గుర్తింపు ఇవ్వాలని మెమొరండం ఇవ్వడం జరిగింది. అలాగే అన్ని కార్పొరేషన్లలో ముఖ్యముగా తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ లో కేవలం తెలంగాణ ఉద్యమకారులకు మాత్రమే పదవులు ఇవ్వాలని ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చిన వారికి పదవులు ఇస్తే ఊరుకునేది లేదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ యజ్ఞం పవన్ కుమార్ శర్మ, పోచంపల్లి రమణ రావు, నారప రాజు రజిని, ఊరే ప్రసాద్ రావు, గూడ రాజేశ్వరరావు, గంప రామారావు శర్మ, గుడా జయరాం, మాజేటి వేణుగోపాల శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి మురళి

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం 24 జులై**



పిట్లం మండల ప్రత్యేక అధికారి, జిల్లా పంచాయతీ డీపీఓ) మురళి శుక్రవారం. గోద్మేగాం గ్రామపంచాయతీని సందర్శించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి, పనులను వేగవంతం చేసి నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా గ్రామంలో అమలు చేస్తున్న ఘన వ్యర్థాల (చెత్త) సేకరణ, నిర్వహణ విధానాలను పరిశీలించి, చెత్తను తడి, పొడి వ్యర్థాలుగా వేరు చేసి సక్రమంగా సేకరించే విధానంపై అవగాహన కల్పించారు. గ్రామ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు.గోద్మేగాం లో ( గ్రామపంచాయతీలో మొత్తం 17 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, వాటిలో 3 ఇళ్లను తొలగింపు కోసం ప్రతిపాదించారు. ఇప్పటికే 2 ఇళ్ల నిర్మాణం పూర్తికాగా, మరో 3 ఇళ్లు వారంలో పూర్తయ్యే దశలో ఉన్నాయి. మిగిలిన ఇళ్ల నిర్మాణ పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులు త్వరగా గృహ ప్రవేశం చేసేలా చర్యలు తీసుకోవాలని డీపీఓ మురళి ఆదేశించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలు, పరిశుభ్రత, సంక్షేమ పథకాల అమలులో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# కుంభి గ్రామంలో డ్రై డే ఫ్రైడే నిర్వహణ

**కుంభి జూలై 24 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**



కుంభి గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ హల్దే విజయ్ కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఆరోగ్య శాఖ అధికారుల ఆధ్వర్యంలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాల్లో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నిల్వ నీటి కారణంగా దోమలు వ్యాప్తి చెంది డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని వివరించారు.అలాగే గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి ఆవరణలో ఉన్న అనవసర వస్తువులు, నీటి నిల్వలను తొలగించాలని సూచించారు. గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల ద్వారా గ్రామంలోని పలు ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించి పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు.ప్రజలంతా ఆరోగ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని, ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని పాటించి దోమల నివారణకు సహకరించాలని ఆరోగ్య శాఖ అధికారులు కోరారు.

# నిరసనకు వెళ్తుండగా మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి గృహ నిర్బంధం

**- బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆందోళనకు వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు**

**- ప్రజాస్వామ్య హక్కులను హరించడమేనని పన్నాల దేవేందర్ రెడ్డి విమర్శ**

**ఉప్పల్, జూలై 24 ( మీడియా టుడే ప్రతినిధి):**



ఢిల్లీలో నీట్ బాధిత విద్యార్థులకు మద్దతుగా బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమానికి వెళ్తుండగా మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డిని పోలీసులు శుక్రవారం ఆయన నివాసంలో గృహ నిర్బంధం చేశారు.

**నిరసనకు వెళ్లకుండా అడ్డివేత**

బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే. తారక రామారావు పిలుపు మేరకు నిర్వహించిన ఆందోళనలో పాల్గొనేందుకు సిద్ధమైన సమయంలో పోలీసులు తనను గృహ నిర్బంధం చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పన్నాల దేవేందర్ రెడ్డి ఆరోపించారు.

**ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలి**

శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కు అని, అలాంటి హక్కును కాలరాసే విధంగా వ్యవహరించడం సరికాదని ఆయన అన్నారు. ప్రజల గొంతుకను అణచివేసే ప్రయత్నాలు ఎంత చేసినా విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# పట్టుచేనేత సహకార సంఘం బాధ్యతల స్వీకరణ

**మీడియా టుడే ప్రతినిధి**



**నిజామాబాద్ జిల్లా జూలై 24 :** ఆర్మూర్ పట్టణంలోని పట్టు చేనేత సహకార సంఘం పదవి బాధ్యతల స్వీకరణ జరిగింది. శుక్రవారం పట్టణంలోని గోల్ బంగ్లా శివాజీ చౌక్ వద్దగల పట్టుచేనేత సహకార సంఘం కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. సంఘం పర్సనల్ ఇన్‌చార్జ్ పోహార్ మోహన్, కార్యదర్శి కర్తన్ గణేశ్యాం, మాజీ డైరెక్టర్ డమాంకర్ దశరథ్ సమక్షంలో గత రికార్డులను, బాధ్యతలను స్వీకరించి, సంతకాలు చేశారు. ఈ సందర్భంగా సంఘం యొక్క నగదు నిల్వలు, బ్యాంక్ పాస్ బుక్కులు, స్టాక్ రిజిస్టర్ లను సరిచూసుకున్నారు. పదవి బాధ్యతలు స్వీకరించినట్లు స్థానిక సహకార శాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు బొచ్కర్ గంగా మోహన్ చక్రు మాట్లాడుతూ పట్టు చేనేత కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పట్టు వస్త్రాల సంఘాన్ని లాభాల బాటలో నడిపిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి చేనేత కుటుంబానికి అందేలా కృషి చేస్తామని నూతన కార్యవర్గం తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు షికారి శ్రీనివాస్, కార్యదర్శి బొచ్కర్ వందన లక్ష్మీనారాయణ, క్యాషియర్ బదాం రాజ్ కుమార్, డైరెక్టర్లు పడాల్ నరేందర్, బచ్చేవాల్ రెడ్డి శ్రీనివాస్, పడాల్ గణేష్, పోహార్ శైలేష్, ఖాందేష్ సత్యనారాయణ, చేనేత కార్మికులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కేటీఆర్ జన్మదిన వేడుకలు: పిట్లంలో మొక్కల నాటకం.. అల్లాపూర్‌లో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం 24 జులై**





బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలో బీఆర్ఎస్ నాయకులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు .పిట్లం మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయం ప్రాంగణంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వాసారి రమేష్ ఆధ్వర్యంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ చేపడుతున్న హరిత కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకుని మొక్కలను నాటి సంరక్షించాలని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.అదే విధంగా అల్లాపూర్ గ్రామంలో కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అంబారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు విద్యా సామగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాము మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మల్లు గౌండ, మారుతిరావు, శివాజీరావు, సుధాకర్, సాయిసుధీర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన ప్రజాసేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

# మాడల్ సూల్క్ విద్యార్థుల రవాణ సౌకర్యం కోసం పరిష్కారం చూపిన తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, పొన్నం ప్రభాకర్




**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 24**

: నవాబుపేట గ్రామం నుండి ముల్కనూర్ మోడల్ స్కూల్‌కు వెళ్లే విద్యార్థులు ప్రతిరోజూ రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించి సంబంధిత డిపో మేనేజర్ తో మాట్లాడి మా గ్రామం నుండి ప్రత్యేక ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేయించారు.విద్యార్థుల సమస్యను ఎంతో త్వరగా పరిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు నవాబుపేట గ్రామ ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. అని గ్రామ సర్పంచ్ గుళ్ల రజిత రాజు అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మడ శ్రీనివాస్ , నారాయణపురం మల్లేశం , పొలవేని సంపత్ , పిల్లి స్వామి, దుర్గం వెంకటేశం , మండల నాయకులు బోయిని వంశీకృష్ణ , గుళ్ల శ్రావణ్ , గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# పిట్లంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం శుభ శ్రీ ఎలక్ట్రిక్ మోటార్స్ షోరూం ప్రారంభం

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం 24 జులై**






పిట్లం మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం, శుభ శ్రీ ఎలక్ట్రిక్ మోటార్స్ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో జుక్కల్ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతరావు గారి సతీమణి శ్రీమతి తోట అర్చన, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు శ్రీ ఏలే మల్లికార్జున్ పాల్గొన్నారు.ముందుగా ఎస్సీ కాలనీలో నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన వారు లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ పథకం ద్వారా పేద కుటుంబాల సొంతింటి కల సాకారమవుతోందని పేర్కొన్నారు.అనంతరం పెద్ద కొడప్గల్ మండలానికి చెందిన శ్రీహరి ఏర్పాటు చేసిన శుభ శ్రీ ఎలక్ట్రిక్ మోటార్స్ షోరూంను ప్రారంభించి, నిర్వాహకులకు అభినందనలు తెలియజేస్తూ వ్యాపారం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చికోటి మనోజ్ కుమార్, స్థానిక సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నైతికతను చాటుకున్న వీరాచారి హోటల్ యాజమాన్యం

**మానవత్వం మరోసారి వెల్లివిరిసిన వేళ మర్చిపోయిన**

**నగలు తిరిగి అప్పగించిన వీరాచారి డాబా హోటల్ యజమాని ఉపేంద్ర చారి.**

**పది తులాల బంగారం,50 వేల రూపాయలు**

**నగదు ఉన్న బ్యాగును బాధితులకు అప్పగించిన వీరాచారి హోటల్ యజమాన్యం**

**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: జూలై 24.**

మానవత్వం మరోసారి వెల్లి విరిసింది. మరోసారి నైతిక విలువలు మానవత్వాన్ని చాటాయి. పరాయి సొమ్ము మనది కాదని, ఆ నగలు, నగదు ఎవరు పోగొట్టుకున్నారో వారికి చెందాలి అని ఆలోచించిన ఆ మానవతామూర్తులు వారు పోగొట్టుకున్న వాటిని వారికి సురక్షితంగా అందజేసిన సంఘటన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వీరాచారి హోటల్ వద్ద గురువారం రాత్రి జరిగింది. జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారిపై ఉన్న వీరాచారి హోటల్లో గురువారం హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్తున్న ప్రయాణికులు ఆగారు. హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్తున్న కూరాకుల నాగరాజు, కూరాకుల మున్ని డ్రైవర్ రాములు కారులో హోటల్ కు వచ్చారు. మధ్యాహ్న భోజనం చేసి టేబుల్ పై నగల తో కూడిన బ్యాగును మరిచిపోయారు. హోటల్లో పనిచేస్తున్న వినోద్, సుధాకర్, పార్వతీలు బ్యాగును ఎవరు మరిచిపోయారని హోటల్ యజమాని ఉపేంద్ర చారి కి తీసుకువచ్చి నిజాయితీని చాటుకున్నారు. బ్యాగులో పది తులాల బంగారు నగలు, నగదు ఉంది. పనిలో నిమగ్నమైన యజమాన్యం, వర్కర్లు బ్యాగును విప్పి చూడలేదు. అయితే విజయవాడకు వెళ్లిన కూరాకుల నాగరాజు హోటల్కు ఫోన్ చేసి బ్యాగు మర్చిపోయా మని చెప్పారు. బ్యాగులో బంగారం చైన్, రుద్రాక్ష మాల, బ్రాస్లెట్, నాలుగు ఉంగరాలు, నగదు 50వేల రూపాయలు ఉన్నట్లు చెప్పారు. బంగారం విలువ సుమారు 15 లక్షలు పైచిలుకు ఉంటుంది. హోటల్ యజమాన్యం బాధితులు వచ్చేవరకు బ్యాగును దాచి పెట్టారు. బాధితులు వచ్చిన తర్వాత బంగారంతో కూడిన బ్యాగును అచ్యుత కుమార్ రాత్రి అందజేశారు. నిజాయితీ నీ చాటుకున్న హోటల్లో పనిచేసే వర్కర్లకు పారితోషికంగా 3000 రూపాయలను ఇచ్చారు. నిజాయితీ చాటుకున్న వీరాచారి ఓటల్ యజమాన్యాన్ని, యజమాని ఉపేంద్ర చారి, వర్కర్లను పలువురు అభినందించారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,జులై 24:**

రామన్నపేట,ప్రతినిధి రామన్నపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు మాజీ ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్ వద్ద కేక్ కట్ చేసి 50 వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. భగవంతుని దయతో ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని భగవంతున్నీ వేడుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, ఇంద్రపాలనగరం సిరిపురం సర్పంచులు గర్దాస్ విక్రమ్, అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచులు ఎంపీటీసీలు రేఖ యాదయ్య,బందెల యాదయ్య,ఎండి అమీర్, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం,ఎస్ కే చాంద్,పట్టణ కార్యదర్శి జాడ సంతోష్,నాయకులు కూనూరు ముత్తయ్య, మిర్యాల మల్లేశం,బాలగోని నరసింహ,బొడ్డు అల్లయ్య, లవణం రాము,రవ్వ నరసింహ,ఆవుల నరేందర్, జెట్టి శివప్రసాద్,మామిళ్ళ కుమార్,బుర్ర శ్రీశైలం,నల్ల సైదులు,గాదె శంకర్,కట్ట భాను,రాస వెంకటేశ్వర్లు, మోటే రవీందర్,గర్దాస్ కరుణాకర్,ఎండి ఎజాజ్ ఖాన్,లవణం ఉపేందర్, నక్క శంకరయ్య, లింగారావు,బొడ్డుపల్లి రాజు,చిప్పలపల్లి రవి, నోముల లింగస్వామి, బాసాని రాజు,బీరం రాజిరెడ్డి, తన మేడబోయిన మహేష్,గట్టు రాములు, సంగిశెట్టి శివ,రేమిడాల వెంకన్న,వంగాల సాయి, సంఫీ ఐలయ్య, కొమ్మనగోని రమేష్,మోటే నరేష్,గంగాదేవి జంగయ్య, నోముల పెద్ద శంకర్, ఏషబోయిన బిక్షం,కోసనీ అంజయ్య,గట్టు సోములు, రాము,అంజయ్య,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహన విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ స్టాఫ్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 24 :**

శుక్రవారం జరిగిన కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ నాన్ టీచింగ్ స్టాఫ్ (రెగ్యులర్) సర్వ సభ్య సమావేశంలో అసోసియేషన్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇందులో భాగంగా శాతవాహన యూనివర్సిటీ నాన్ టీచింగ్ స్టాఫ్ (రెగ్యులర్) అసోసియేషన్ గౌరవ అధ్యక్షునిగా వై.కిషోర్, అధ్యక్షునిగా ఆర్. భీమయ్య , జనరల్ సెక్రటరీగా టీ. రాజేశ్వరి, వైస్ ప్రేసిసెంట్ గా సి హెచ్. నర్సయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీగా జి. రమేష్ , జాయింట్ సెక్రటరీగా ఆర్. సాయి , పబ్లిక్ సెక్రటరీగా కే. శ్రీకాంత్ , ట్రేజరర్ గా ఎస్.సంతోష్ కుమార్ మరియు జుజ మెంబెర్స్ గా ఎ. యోజన , ఎండి. ఖాజా నూరుద్దీన్, ఎండి.ఫసియుద్దిన్ , జి. లచయ్య లు ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు శాతవాహన ఉపకులపతి యు. ఉమేష్ కుమార్ ని, రిజిస్ట్రార్ ఆచార్య పి. సతీష్ కుమార్, పరీక్షల నియంత్రణధికారి డి. సురేష్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలవగా వారు నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

# ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి

## అదనపు కలెక్టర్ భుజంగరావు



ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రైతులు నీటి వినియోగం తక్కువగా ఉండే ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించేలా అవగాహన కల్పిస్తున్నామని అదనపు కలెక్టర్ వి.భుజంగరావు అన్నారు. పంటల మార్పిడి విధానం ద్వారా సమకూరే ప్రయోజనాల గురించి వివరిస్తూ, రైతులు ముందుకు వచ్చేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శుక్రవారం ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, విద్య, గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయ తదితర శాఖల అధికారులతో విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ, పంటల సాగు, సీజనల్ పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. విద్యార్థులకు 2 జతల ఏకరూప దుస్తులు త్వరగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. 1వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్య అభ్యసించే విద్యార్థులందరికీ 2 జతల ఏకరూప దుస్తులు ఆగస్టు 25వ తేదీలోగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎల్ నినో వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల సాగు వైపు అవగాహన కల్పించి రైతులను ప్రోత్సహించాలని, కందులు, పెసర్లు, కూరగాయల పంటల సాగు శ్రేయస్కరం అని రైతులకు సూచించాలని తెలిపారు. సిజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. వీ.సీ అనంతరం అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులతో సమావేశమై సూచనలు చేశారు. ప్రతి రైతుకు అవగాహన కల్పించేలా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, భూగర్భ జల శాఖ అధికారులు కృషి చేయాలని, ప్రజాప్రతినిధుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక విధాలుగా తోడ్పాటును అందిస్తోందని, అర్హులైన ప్రతి రైతు ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులు నిర్ణీత గడువు లోపు అందేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారుల పరస్పర సమన్వయంతో పని చేస్తూ సకాలంలో విద్యార్థులు అందరికీ ఏకరూప దుస్తులు అందేలా కృషి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సాయన్న, జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, ముఖ్య ప్రణాళిక అధికారి కిషన్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మై భారత్ లక్ష్యాలను సాధించాలని

## జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: జూలై 24

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఏర్పాటు చేసిన కమిటీలు ప్రభుత్వ విభాగాలు, విద్యా సంస్థలు, యువజన సంఘాలు, ఇతర భాగస్వాములు ఉమ్మడిగా పని చేసి 'మై భారత్' లక్ష్యాలను సాధించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్ విసి హాల్ లో భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మై భారత్ సమావేశానికి అదనపు కలెక్టర్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 'మై భారత్' కార్యక్రమాల సమన్వయం, పర్యవేక్షణ మరియు సమర్థవంతమైన అమలును సులభతరం చేయడానికి, జిల్లా కలెక్టర్ ఆమోదంతో జిల్లా సలహా కమిటీ, సమన్వయ కమిటీ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మైభారత్ పోర్టల్ లో 15-29 సంవత్సరాల వయస్సు గల యువతకు స్వచ్ఛంద సేవ, నాయకత్వ అభివృద్ధి, నైపుణ్యాల పెంపు, ఇంటర్న్‌షిప్‌లు, దేశ నిర్మాణంలో చురుకైన భాగస్వామ్యం కోసం మై భారత్ పోర్టల్ లో తమ పేర్లను రిజిస్టర్ చేసుకోవాలన్నారు. మల్కాజ్గిరి జిల్లాకు 80,044 మంది యువత రిజిస్ట్రేషన్ ను లక్ష్యంగా నిర్ణయించారన్నారు. కలెక్టరేట్ లోని వివిధ శాఖల వారీగా యువత రిజిస్ట్రేషన్ లక్ష్యాన్ని కేటాయించి నిర్దేశిత కాలపరిమితిలోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. మేడ్చల్ లో మై భారత్ నమోదు అవగాహన కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అమలు చేయడానికి సంబంధిత శాఖలు, సంస్థల భాగస్వాముల సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. మై భారత్ పోర్టల్‌లో అర్హులైన యువత నమోదును గరిష్ట స్థాయికి చేర్చడానికి శాఖల వారీగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లాలోని అర్హులైన ప్రతి యువకుడు 'మై భారత్ పోర్టల్‌'లో నమోదు అయ్యేలా, విద్యాసంస్థలు, పట్టణ స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీలు, ఎన్ఎస్ఎస్, ఎన్సిసి, భారత్ స్కౌట్స్ & గైడ్స్, యూత్ క్లబ్‌లు, స్వయం సహాయక బృందాలు మరియు ఇతర సామాజిక సంస్థల ద్వారా అవగాహన ప్రచారాలు, నమోదు శిబిరాలు విస్తరణ కార్యక్రమాలను నిర్వహించాలని అదనపు కలెక్టర్ అన్ని సంబంధిత శాఖలను ఆదేశించారు. కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, ఐటిఐలు, పాలిటెక్నిక్‌లు, పాఠశాలలు, పురపాలక సంఘాలు గ్రామ పంచాయతీలలో విస్తృత నమోదు శిబిరాలను నిర్వహించాలని, సమీకరణ కోసం ఎన్ఎస్ఎస్, ఎన్సిసి, భారత్ స్కౌట్స్ & గైడ్స్, యూత్ క్లబ్‌లను ఉపయోగించుకోవాలని సూచించారు. 'మై భారత్' పోర్టల్ గురించి విస్తృత అవగాహన కల్పించడానికి గ్రామ సభలు, సామాజిక సమావేశాలు శాఖావారమైన ప్రచార కార్యక్రమాలను ఉపయోగించుకోవాలన్నారు. మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా, మై భారత్ డిప్యూటీ డైరెక్టర్, జిల్లా సలహా కమిటీ సభ్య కార్యదర్శి అయిన బి. స్నేహల్ జ్ఞానేశ్వర్ బనుశ్కర్, మై భారత్ రిజిస్ట్రేషన్ అవగాహన కార్యక్రమం యొక్క లక్ష్యాల గురించి వివరించారు. స్వచ్ఛంద సేవ, నాయకత్వ అభివృద్ధి, పౌర భాగస్వామ్యం మరియు సామాజిక సేవ ద్వారా దేశ నిర్మాణంలో యువత భాగస్వామ్యాన్ని పెంపొందించడమే మై భారత్ యొక్క దార్శనికత అని ఆమె వివరించారు. అనంతరం అదనపు కలెక్టర్, జిల్లా అధికారులు వికసిత్ భారత్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశానికి లీడ్ బ్యాంక్ మేనేజర్ సి. శివ ప్రసాద్; జిల్లా పరిశ్రమల కేంద్రం (డిఐసి) జనరల్ మేనేజర్ డి. విజయ్ కుమార్; జిల్లా యువజన సేవలు క్రీడల ఇన్‌చార్జ్ అధికారిణి రేణుకా దేవి; డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాంబశివ రావు; ఎన్ఎస్ఎస్ నోడల్ అధికారి డా. ఎం. హరిప్రసాద్ హాజరయ్యారు. డాక్టర్ సాహిల్, ఎన్సిసి నోడల్ అధికారి, ఎ.శ్రీలత భారత్ స్కౌట్స్ & గైడ్స్/హిందుస్థాన్ స్కౌట్స్ & గైడ్స్ నోడల్ అధికారి; మోసెస్, కార్యదర్శి, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ; ఎం. రాధిక, జిల్లా ఉపాధి అధికారి, నైపుణ్యాభివృద్ధి శాఖ మరియు మైభారత్ ప్రతినిధులు దాసరి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# వీటీఏడీఏ పనులను వేగవంతం చేయాలి

**గడువులోగా ప్రణాళిక ప్రకారం పనులు చేపట్టాలి**

**గుడి చెరువు సుందరీకరణ తుది దశ పనులు పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ -వీటీఏడీఏ అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్**



రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 24

వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ (వీ టీఏడీఏ) ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ పట్టణంలో వీటీఏడీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ, అభివృద్ధి, నిత్యాన్నదాన సత్రం నిర్మాణం, గుడి చెరువు బండ్ పార్క్ అభివృద్ధి, సుందరీకరణ, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ, 80 ఫీట్ల రహదారి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ శు క్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనులను ప్రణాళిక ప్రకారం దశల వారీగా చేపట్టి, వేగవంతంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు జరిగిన పురోగతిని అధికారులను అడిగి జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు. అధికారులు సమన్వయంతో పని చేయాలని, నిర్మాణ ప్రక్రియలో జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిత్యాన్నదాన సత్రం నిర్మాణ పనులను వేగవంతంగా చేపట్టాలన్నారు. అనంతరం గుడిచెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఆర్చ్, తదితర తుది దశ పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి, ప్రారంభానికి సిద్ధంగా చేయాలని ఆదేశించారు. అనంతరం బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ పనులను పరిశీలించిన కలెక్టర్ గడువులోగా ప్రణాళిక ప్రకారం వేగవంతంగా పనులు పూర్తి చేసేలా చూడాలని, సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రధాన ఆలయం నుంచి తిప్పాపూర్ బ్రిడ్జి వరకు చేపడుతున్న 80 ఫీట్ల రహదారి విస్తరణ పనుల పురోగతిని కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిలో వేగం పెంచాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. సందర్శనలో ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, ఆర్ అండ్ బీ ఎస్ఈ భీమ్లా, ఈఈ నరసింహ చారి, పర్యాటక శాఖ ఎస్ఈ సరిత, ఆలయ ఈఈ రాజేష్, నీటి పారుదల ఈఈ దయాకర్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్, తదితరులు ఉన్నారు.

# కేటీఆర్ 50వ జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో ఘనంగా భారీ రక్తదాన శిబిరం

## సెస్టర్, యునైటెడ్ కింగ్డమ్: - ఎన్ఆర్ఐ బి ఆర్ఎస్ యూకే అధ్యక్షులు నేతినేని రవి

మీడియా టుడే గరిడేపల్లి జూలై 24 :

భారత్ రాష్ట్ర సమితి బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ ప్రజానాయకుడు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) 50వ జన్మదినాన్ని పురస్కరించుకుని ఎన్ఆర్ఐ బి ఆర్ఎస్ యు లీసెస్టర్ టీమ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తూ ఘనంగా రక్తదాన శిబిరం మరియు జన్మదిన వేడుకలు నిర్వహించారు. లీసెస్టర్ ఇన్‌చార్జ్ సాకేత్ రావు కాచవరపు నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమం "ఒక వేడుక కాదు… ఒక సేవా సందేశం" అనే భావాన్ని సార్థకం చేసింది.' గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో పెద్ద సంఖ్యలో యువత, పార్టీ కార్యకర్తలు, ప్రవాస తెలంగాణవాసులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలే కేటీఆర్ కి నిజమైన జన్మదిన కానుక అని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్ ఆర్ ఐ బి ఆర్ ఎస్ యు కె మాజీ అధ్యక్షులు అశోక్ గౌడ్ దూసరి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, లీసెస్టర్ టీమ్ చేపట్టిన సేవా కార్యక్రమాలను అభినందించారు. విదేశాల్లో నివసిస్తున్నప్పటికీ తెలంగాణ పట్ల, సమాజం పట్ల సేవాభావంతో పనిచేస్తున్న ఎన్ఆర్ఐ బీఆర్ఎస్ కార్యకర్తలు ఆదర్శంగా నిలుస్తున్నారని ఆయన అన్నారు. ఎన్ఆర్ఐ బి ఆర్ఎస్ యూకే ఉపాధ్యక్షులు రవి రెతినేని మాట్లాడుతూ, లీసెస్టర్ ఇన్‌చార్జ్ సాకేత్ రావు కాచవరపు సమర్థ నాయకత్వంలో కార్యక్రమం అత్యంత విజయవంతంగానిర్వహించబడిందని కొనియాడారు. ఉపాధ్యక్షులు హరి గౌడ్ నవపేట మాట్లాడుతూ, లీసెస్టర్‌తో పాటు యూకే వ్యాప్తంగా లండన్ సహా పలు నగరాల్లో కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు, కేక్ కటింగ్ వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. ఉపాధ్యక్షులు సత్యమూర్తి చిలుముల మాట్లాడుతూ, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలే ఎన్ఆర్ఐ బి ఆర్ఎస్ యూకే ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా కేటీఆర్ గారి సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఎన్ఆర్ఐ బి ఆర్ఎస్ యూకే వ్యవస్థాపక అధ్యక్షులు అనిల్ కుర్మాచలం యూకే వ్యాప్తంగా కేటీఆర్ జన్మదినాన్ని సేవా కార్యక్రమాల ద్వారా విజయవంతం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రక్తదాతలు, వైద్య సిబ్బంది, వాలంటీర్లు మరియు బి ర్ స్ లీసెస్టర్ టీమ్ సభ్యులందరికీ నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు: ఎన్ఆర్ఐ బీఆర్ఎస్ యూకే అధ్యక్షులు: నవీన్ రెడ్డిమాజీ అధ్యక్షులు: అశోక్ గౌడ్ దూసరివ్యవస్థాపక అధ్యక్షులు: అనిల్ కుర్మాచలంఉపాధ్యక్షులు: హరి గౌడ్ నవపేట, సత్యమూర్తి చిలుముల, రవి రెతినేని, సతీష్ రెడ్డి గొట్టిముక్కులప్రధాన కార్యదర్శి: రత్నాకర్ కడుదులఐటీ, మీడియా & పీఆర్ కార్యదర్శి: రవి ప్రదీప్ పులుసుఅడ్వైజరీ బోర్డు వైస్ చైర్మన్: శ్రీకాంత్ జెల్లా, గణేష్ కుప్పలఅడ్వైజరీ బోర్డు



సభ్యులు: ప్రవీణ్ కుమార్ వీర, గణేష్ పస్తంకోశాధికారి: సురేష్ బుడగలంలండన్ ఇన్‌చార్జ్: సత్యపాల్ రెడ్డి పింగళిలీసెస్టర్ ఇన్‌చార్జ్: సాకేత్ రావు కాచవరపుకార్యదర్శులు: మల్లారెడ్డి, ప్రశాంత్ మామిడాల (యూత్ వింగ్)మెంబర్‌షిప్ కోఆర్డినేటర్: అంజన్ రావుయూత్ వింగ్: పవన్ కుమార్ గౌడ్ (కార్యదర్శి), నర్సింహారావు, అమరేశ్వర్ బోయిని (కోఆర్డినేటర్) మీడియా కోఆర్డినేటర్: సాయికిరణ్ రావు పేరాయముఖ్య సభ్యులు: జనార్దన్ ధమ్మకల్వల్లి, హరికృష్ణ మామిళ్ల, అబ్దుల్ ఖుదూస్‌టాక్ సంస్థ సభ్యులు: పవిత్ర రెడ్డి, సుప్రజ పులుసు, క్రాంతి రెతినేని."కర్తవ్యం మహాదానం -- సేవే బి ఆర్ఎస్ సిద్ధాంతం. కేటీఆర్ జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ద్వారా సమాజానికి స్ఫూర్తినిచ్చే సందేశాన్ని ఎన్ఆర్ఐ టిఆర్ఎస్ యు కె ప్రపంచానికి చాటిచెప్పింది.

# పరిశుభ్రతే ఆరోగ్యానికి మూలం దేగాంలో ఇంటింటి అవగాహన



భైంసా జూలై 24 మీడియా టుడే జిల్లా ప్రతినిధి

భైంసా మండలంలోని దేగాం గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయ్, గ్రామ సర్పంచ్ సీరం సుష్మా రెడ్డి, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు సంయుక్తంగా శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రతి వీధిలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో ఎక్కడా నీళ్లు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కార్యదర్శి విజయ్ సూచించారు. ముఖ్యంగా పాత డబ్బాలు, కుండీలు, టైర్లు, ప్లాస్టిక్ పాత్రలు, డ్రమ్ములు వంటి వాటిలో నిల్వ ఉండే నీటి వల్ల దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని వివరించారు. పంచాయతీ కార్యదర్శి విజయ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు తమ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఇంట్లో నిల్వ ఉంచిన తాగునీటిని తరచుగా మార్చాలని, డ్రమ్ముల్లో ఎక్కువ రోజుల పాటు నీరు నిల్వ ఉంచకుండా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా కొన్ని ఇళ్లలో ఉన్న డ్రమ్ముల నీటిని ఖాళీ చేయించి, తాజా నీటిని మాత్రమే ఉపయోగించాలని సూచనలు ఇచ్చారు. నిల్వ నీరు ఉంటే వెంటనే తొలగించాలని, ప్రతి వారం కనీసం ఒకసారి డ్రమ్ములు, ట్యాంకులను శుభ్రం చేయాలని ప్రజలకు తెలియజేశారు. సర్పంచ్ సీరం సుష్మా రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో వ్యాధుల నివారణ కోసం ప్రతి కుటుంబం బాధ్యతగా వ్యవహరించాలని, డ్రై డే కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా పాటించాలని కోరారు. ఆశా కార్యకర్తలు మహిళలకు ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తూ పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామాన్ని దోమల రహితంగా, పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలంతా సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# ములుగు జిల్లాలో పర్యటించిన వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం

జేడి మల్లంపల్లి జూలై 24,(మీడియా టుడే )

ములుగు జిల్లాలోని మల్లంపల్లి, ములుగు మరియు వెంకటాపూర్ మండలాల్లోని వివిధ గ్రామాలలోని పంట పొలాలను శుక్రవారం శాస్త్రవేత్తల బృందం సందర్శించింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ తో పాటు తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త విశ్వతేజ, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్తలు వెంకన్న, ఓంప్రకాష్, ప్రశాంత్ కుమార్ తో కూడిన బృందం రైతులతో కలిసి వరి, మిర్చి నారుమళ్లను, పత్తి చేళ్లను, పామాయిల్ తోటలను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఎల్-నినో కారణంగా తక్కువగా కురుస్తున్న వర్షాలకు అనుగుణంగా రైతులు నిరాశ పడకుండా వరి పంటకు బదులు ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. అలాగే వరి నారు పోసుకొని రైతులు తక్కువ కాలపరిమితి రకాలను నేరుగా విత్తుకోవచ్చని, ఇప్పటికే నాట్లు వేసుకున్న రైతులు ఆరుతడి పద్ధతిలో వరిని పండించి నీటిని ఆదా చేసుకోవాలని తెలిపారు. పత్తిలో నీటి కొరత వల్ల రసం పీల్చే పురుగులు ఆశించే అవకాశం ఉన్నందున, రైతులు తగు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయిల్ పామ్ పంటలో బిందు సేద్యం ద్వారా నీటిని ఆదా చేసుకోవాలని, సమయానుకూలంగా కలుపు నివారణ చేసుకోవాలని తెలిపారు. ఈ పర్యటనలో మండల వ్యవసాయ అధికారులు శ్రీధర్, పరమేశ్ కుమార్, శైలజ, సహాయ వ్యవసాయ అధికారులు జ్యోతి



రాణి, జ్యోతి, ఉద్యానవన శాఖాధికారితో పాటు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందించిన బిజెపి నాయకులు



మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 24 :

భారతీయ జనతా పార్టీ ఆర్మూర్ పట్టణ శాఖ అధ్యక్షులు మందుల బాలు బిజెపి కౌన్సిలర్లతో కలిసి ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. మందుల బాలు మాట్లాడుతూ ఆషాఢ మాసంలో ప్రజలు పోచమ్మ దేవాలయాలకు వనభోజనాలకు వెళ్లారు కావున వారికి వసతులు కల్పించాలని కోరడం జరిగింది. ఇందులో ముఖ్యంగా రోడ్లపై మొరం వేయడం, మంచినీటి సౌకర్యం కల్పించడం, టెంట్ సామాగ్రి వసతి కల్పించడం, పిచ్చి మొక్కలను తొలగించడం ట్రాక్టర్ తో చదును చేయించడం వంటి కార్యక్రమాలు వెంటనే తక్షణమే చేయాలని హిందూ పండగలకు మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇతర మతస్తులకైతే ఆగమేఘాలపై వసతులు కల్పించడం వెనుక వ్యత్యాసం ఏంటని ప్రశ్నించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు యామాద్రి కవిత భాస్కర్, బొట్టు రాజు, ఖాందేశ్ ప్రశాంత్, శ్రావణ్, పోచంపాడు శీను, పాన్ శీను, ఫోండి ఈశ్వర్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# నవతరం గళమెత్తితే లాఠీలతో సమాధానమా

**నీట్ పేపర్ లీక్‌పై ప్రశ్నించిన విద్యార్థులపై పోలీసు చర్యలు ప్రజాస్వామ్యానికే మచ్చ**

**సోనం వాంగ్‌చుక్ ఉద్యమానికి సంఘీభావంగా రామవరం పరిరక్షణ కమిటీ**

**విద్యార్థుల డిమాండ్లను వెంటనే అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి**



**రామవరం, జూలై 24: వినోద్ మీడియా టుడే**
నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై న్యాయం కోరుతూ దేశవ్యాప్తంగా విద్యార్థులు చేపడుతున్న నిరసనలను అణచివేసే ప్రయత్నాలను రామవరం పరిరక్షణ కమిటీ తీవ్రంగా ఖండించింది. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లకు మద్దతుగా సామాజిక కార్యకర్త సోనం వాంగ్‌చుక్ చేపట్టిన ఉద్యమానికి సంఘీభావం తెలుపుతూ శుక్రవారం రామవరం జాతీయ రహదారి డివైడర్‌లో మొక్కలు నాటి వినూత్న నిరసన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ముస్తఫా మాట్లాడుతూ ప్రశ్నించే విద్యార్థులకు సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం లాఠీలు అరెస్టులు కేసులతో స్పందించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. యువత గొంతును అణచి వేయడం ద్వారా సమస్యలు పరిష్కారం కావు అన్నారు నీట్ పేపర్ లీక్ వంటి ఘటనలు లక్షలాది మంది విద్యార్థుల కష్టాన్ని ఆశయాలను దెబ్బతీస్తయని ఈ అంశంపై పారదర్శక విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం శాంతియుతంగా పోరాడుతుంటే వారిని నేరస్తుల్లా చూడడం సరైన పద్ధతి కాదన్నారు. దేశ భవిష్యత్తును నిర్మించేది యువతేనని, వారిలో నమ్మకం కల్పించాల్సిన ప్రభుత్వమే భయాందోళనలు సృష్టించే చర్యలకు పాల్పడితే ప్రజాస్వామ్యంపై విశ్వాసం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. యువతను అణచి వేయడం కంటే వారి సమస్యలను వినడం, పరిష్కరించడం పాలకుల బాధ్యత అని అన్నారు. సామాజిక కార్యకర్త సోనం వాంగ్‌చుక్ చేపట్టిన నిరసన దీక్షను బలవంతంగా విరమింపజేయడానికి ప్రయత్నించే బదులు, ఆయన లేవనెత్తిన విద్యార్థుల సమస్యలపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. దేశ అభివృద్ధికి యువతే బలమైన పునాది అని ఆ పునాదిని బలోపేతం చేయాల్సింది పోయి దెబ్బతీసే చర్యలు దేశ భవిష్యత్తుకు మేలు చేయవని వ్యాఖ్యానించారు. విద్యార్థులపై నమోదైన కేసులను తక్షణమే ఎత్తివేయాలని, నీట్ పేపర్ లీక్‌పై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను శిక్షించాలని, విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని కోరారు. అలాగే ఈ వ్యవహారంలో నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో రామవరం పరిరక్షణ కమిటీ సభ్యులు, యువకులు, స్థానిక ప్రజలు పాల్గొని విద్యార్థుల ఉద్యమానికి సంఘీ ంభావం ప్రకటించారు .యువతను అణచివేసే దేశం ఎదగదు యువతను ప్రోత్స హించే దేశమే ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుంది" అని మొహమ్మద్ ముస్తఫా పేర్కొన్నారు.

# వాణినికేతన్ హై స్కూల్ లో ఘనంగా "మెహందీ ఫెస్ట్"



రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , జూలై 24

విద్యార్థులలో భారతీయ సంస్కృతి సాంప్రదాయాలపట్ల అవగాహన పెంపొందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన " మెహందీ ఫెస్ట్ - 2026 " ఘనంగా జరిగింది. ఇల్లంతకుంట మండలం వాణినికేతన్ హై స్కూల్ ఆవరణలో శుక్రవారం 'చేతులకు గోరింటాకు మనసుకు సంతోషం' అనే నినాదంతో చేపట్టిన కార్యక్రమానికి విద్యార్థినీలు సంప్రదాయ దుస్తులలో హాజరై ఉత్సవంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు, కళలు, సంస్కృతి సాంప్రదాయాలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలనే లక్ష్యంతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులలో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, పోటీత్వాన్ని పెంపొందించడానికి పాఠశాలలో తరచూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు తమదైన శైలిలో వివిధ రీతుల గోరింటాకు డిజైన్లను రూపొందించి పోటీలో ఆసక్తిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తూముకుంట శ్రీనిధి, ఉపాధ్యాయినీలు సుమంగళి, శోభ, మహాలక్ష్మి, లావణ్య, సునంద, మౌనిక, కళ్యాణి, షమీమా, రేణుక, జలజ, శాంత, పద్మ,రేణుక,సునీత, స్వాతి, ఊష, ఉపాధ్యాయులు శ్రీనివాస్,రాజు, సంతోష్, రాజు, రమేష్, తిరుపతి తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులే - దేశ సంపద

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,**
**జులై 24: రామన్నపేట,ప్రతినిధి**
శుక్రవారం 24-07-202జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ(డి ఎల్ ఎస్ ఎ) యాదాద్రి భువనగిరి జిల్లా ఆదేశాలనుసారం,మండల న్యాయ సేవ అధికార సంస్థ (ఎం ఎల్ ఎస్ సి) రామన్నపేట ఆధ్వర్యంలో రామన్నపేట మండల పరిధిలోని కక్కిరేణి గ్రామశీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం రోజు ఉదయం 11.00 గంటలకు పాఠశాల స్థాయి లో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 2అం క్లాస్ మెజిస్ట్రేట్ డి.సత్తయ్య మరియు అడ్వకేట్ కూనూరు శ్రీనివాస్ మండల లీగల్ సెల్ మరియు అగ్రి క్లినిక్ కానుగంటి శ్రీశైలం,పారా లీగల్ వలంటీర్ కురిమేటి యాదయ్య లు హాజరయ్యారు.పాఠశాల విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మెజిస్ట్రేట్ సత్తయ్య విద్యార్థులే - దేశ సంపద అనీ కొనియాడారు మాట్లాడుతూ బాల్య వివాహ నిర్మూలన చట్టం 2006, ఫోక్సో చట్టం 2012, బాల కార్మికుల నిర్మూలన చట్టం1986 ,నిర్బంధ ప్రాథమిక విద్య హక్కు చట్టం 2009,మొదలగు చట్టాలపై మరియు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ ల గురించి వివరించడం జరిగింది. అడ్వకేట్ కే శ్రీనివాస్ ప్రసంగిస్తూ గంజాయి, గుట్కా,డ్రగ్స్, బారిన పడకుండా విద్యార్థులు ముఖ్యంగా అన్ని రంగాలలో ముందు ఉండాలంటే తల్లిదండ్రుల ప్రోత్సాహం తప్పని సరిగా ఉండాలని అన్నారు. ఉన్నత విద్య అభ్యసించటం వల్లనే విద్యార్థులు మీ కాళ్ళ మీద నిలబడి అన్ని రంగాలలో రాణించే అవకాశం ఉంటుందనీ,ఎలాంటి సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కారం దిశగా అందరికీ పలు రకాల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని విద్యా హక్కు చట్టం,బాలకార్మిక నిరోధక చట్టం,బాల్యవివాహాలు, ఫోక్సో చట్టం,మాదక ద్రవ్యాలు,అన్ని రకాలుగా ఎలాంటి సమస్య వచ్చిన చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. పిల్లలకి ఏ సమస్య ఎదురైన వెంటనే 1098 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేయాలని అన్నారు.స్థానిక పోలీస్ స్టేషన్ లలో గానీ, మండల స్థాయిలో ఉన్న న్యాయ సేవ అధికార సంస్థ దృష్టికి గాని తీసుకురావాలని,ఎవరు కూడా అధైర్య పడవద్దని సూచించారు.యువత చెడు దారి పట్టకుండా మంచి నిర్ణయాలు తీసుకునే పాజిటివ్ మెంటాలిటీ కలిగి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫ్యానల్ అడ్వకేట్ ని అడిగి విద్యార్థులు కొన్ని సమస్యలపై చట్టాలను అడిగి తెలుసుకున్నారు.పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రాజన్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కక్కిరేణి సర్పంచ్ సిహెచ్ ప్రభావతి సురేష్ ఎ ఎ పి సి చైర్మన్ సిహెచ్ ప్రభావతి,వి సైదులు సామాజిక కార్యకర్త, ఉపాధ్యాయులు ఎం. సోమేశ్వరరావు,వి భద్రయ్య,ఎం.శేఖర్ రెడ్డి,వి రమేష్,హెచ్ శ్రీనివాసరావు, వి జ్యోతి,కే.విద్యారాణి, విద్యార్థిని విద్యార్థులు కోర్టు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాన్ని ఎల్.ఓ.సి అందించిన ఎమ్మెల్యే



మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 24 :

వన్నెల్ కే బిజెపి సీనియర్ నాయకులు అబ్బిగంగారాం కు 2 వ సారి 5 లక్షల ఎల్వోసీ అందజేసిన ఆర్మూర్ ఎమ్మెల్యేనందిపేట్ మండలంలోని వన్నెల్ కే గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ అబ్బి గంగారాం ను హైదరాబాద్ లోని ఆసుపత్రిలో కలిసి యోగ క్షేమలు తెలుసుకోవడానికి వెళ్లిన ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆయన పరిస్థితి చూసి వెంటనే స్పందించి 2 వ సారి 5 లక్షల ఎల్ వో సి లెటర్ ను ఇవ్వడం జరిగింది. అనారోగ్య బాధితుడు అబ్బి గంగారాం మాట్లాడుతూ నా అనారోగ్య పరిస్థితిని చూసి మానవతా దృక్పథంతో మొదటిసారి 5 లక్షలు, రెండవసారి మరో 5 లక్షల ఎల్వోసి లెటర్ ఇచ్చినందుకు కుటుంబ సభ్యుల తరఫున ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే చేసిన మేలు జీవితాంతం మర్చిపోలేమని, విధేయతగా ఉంటూ సదా రుణపడి ఉంటామని అబ్బి గంగారాం, కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బద్దం నడ్పి నాగన్న, బద్దం నారాయణ, గ్రామ అధ్యక్షులు రాయికంటి భరత్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వాకిటి జీవన్ రెడ్డి, అబ్బి గంగారాం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# డీడీఓపి రజనీని సన్మానించిన న్యాయవాదులు



**నిజామాబాదు జులై 24 (మీడియా టుడే ప్రతినిధి):** ఇటీవల నిజామాబాద్ జిల్లా కోర్టు డిప్యూటీ డైరెక్టర్ ప్రాసిక్యూషన్ (డీ డీ ఓ పి). గా ఏం రజనీ నియమితులైన బాధ్యత చేపట్టిన సందర్భంగా న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు భవనంలోని కార్యాలయ కార్యక్రమంలో ఆమెను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛని అందజేసి ఘనంగా సన్మానించడం ఈ సందర్భంగా న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షులు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ న్యాయవాదుల పరస్పర సహకారంతో కేసులో సత్వర పరిష్కారం కోసం కృషి చేయాలని అందరి సమన్వయంతో న్యాయ వ్యవస్థ బలోపితం కోసం పని చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో న్యాయవాద పరిషత్ న్యాయవాదులు బిట్ల రవి పడిగేల వెంకటేశ్వర్ ఆశ నారాయణ మానిక్ రాజ్ పిల్లి శ్రీకాంత్ జయప్రకాశ్ లోహియా ,చుక్క బోట్ల రాజు, రావణ్ రాథోడ్ సాయి తదితరులు పాల్గొన్నారు

# బంద్ విజయవంతం



**రాయికల్-మీడియా టుడే-జూలై 24:**
రాయికల్ పట్టణంలో శుక్రవారం తలపెట్టిన జూనియర్ కళాశాలల బందు విజయవంతమైంది. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ పరీక్ష ప్రశ్నాపత్రాల లీకేజీని నిరసిస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తున్న విద్యార్థులపై పోలీసుల లాఠీ చార్జ్ లో గాయపడిన విద్యార్థులకు మద్దతుగా, కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఎన్ఎస్ యుఐ, యూత్ కాంగ్రెస్ బందు పిలుపుమేరకు బందు ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజ్ కి కారకులైన వారిపై అదేవిధంగా లీకేజ్ గా నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర రాజీనామా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వాసం రాజేందర్, కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్, నాయకులు అల్లే పురుషోత్తం, సుధవేణి మురళి, అనుమండ్ల తేజ, కాశవేణి రాజేష్, గట్టు నవీన్, పడిగెల నరసింహ, కొత్తపెల్లి అరవింద్, శ్రీరాముల సాయి తదితరులు పాల్గొన్నారు.

# పట్టాలు ఇచ్చి.. స్థలాలు చూపించండి




**యాచారం, జూలై 24(మీడియా టుడే):**
మండల పరిధిలోని చిన్నతుండ్ల గ్రామంలో 327 సర్వే నంబర్‌లోని 5 ఎకరాల 10 గుంటల భూమిని గతంలో ఇండ్ల స్థలాల కోసం కేటాయించి పట్టా సర్టిఫికెట్లు ఇచ్చినా, ఇప్పటికీ లబ్ధిదారులకు స్థలాలు చూపించలేదని సీపీఎం చిన్నతుండ్ల గ్రామ కమిటీ ఆరోపించింది. ఈ మేరకు తహసీల్దార్ అయ్యప్పకు వినతిపత్రం అందజేసి, వెంటనే స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేసింది. లేనిపక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించింది. సోమవారం "చలో కలెక్టరేట్" కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మస్కు మహేందర్, మస్కు భగత్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా పారదర్శకత, ఖచ్చితత్వం కోసం చేపట్టిన (Special Intensive Revision)



కార్యక్రమంలో భాగంగా ఈరోజు బాలెంల, ఆరెగూడెం, దాస్ తండా సర్పంచులు మమత నగేష్, బాలు నాయక్, నిరంజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలోతెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు తమ ఓటరు వివరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపులు సకాలంలో పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, పిల్లల రమేష్ నాయుడు కరుణాకర్ రెడ్డి దండ అరవింద్ రెడ్డి, ధర్మ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బైపాస్ రోడ్డులో గుంతల పూడ్చివేత ప్రజలకు ఊరట

**ఎమ్మెల్యే డా. సంజీవరెడ్డి ఆదేశాలతో కంకర వేయించిన**

**9వ వార్డు కౌన్సిలర్ బాణాపురం రాజు**



**నారాయణఖేడ్:** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని బైపాస్ రోడ్డుపై గుంతలు ఏర్పడి, బురదతో రాకపోకలు ఇబ్బందికరంగా మారాయి. దీంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన స్థానిక ఎమ్మెల్యే డా. సంజీవరెడ్డి ఆదేశాల మేరకు 9వ వార్డు కౌన్సిలర్ బాణాపురం రాజు బైపాస్ రోడ్డులోని గుంతలను కంకరతో పూడ్చించారు. దీంతో రహదారిపై రాకపోకలు కొంతమేర సులభతరమయ్యాయి. రోడ్డు మరమ్మతులు చేపట్టిన కౌన్సిలర్ బాణాపురం రాజుకు స్థానికులు కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. శాశ్వతంగా రహదారి మరమ్మతులు చేపట్టాలని వారు అధికారులను కోరారు.



# వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలే మేలు

**ఎల్‌నినో ప్రభావంతో ఆత్మకూరు(ఎం)మండలంలో తీవ్ర వర్షపాతం లోటు**

**రైతులు నీటిని పొదుపుగా వినియోగించి ఆరుతడి పంటల సాగు చేపట్టాలి**



**మీడియా టుడే,
జూలై24/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలంలోఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని ఆత్మకూరు(ఎం)మండల వ్యవసాయ అధికారి ఎస్ శ్రీనివాసులు సూచించారు. శుక్రవారం రోజు ఆత్మకూరు గ్రామంలో రైతులకు ఎల్‌నినో వాతావరణ పరిస్థితులు, వర్షాభావ పరిస్థితుల్లో అనుసరించాల్సిన సాగు విధానాలపై అవగాహనను రైతులకు కలిపించడం జరిగింది. ఈ సందర్భంగా ఆత్మకూరు(ఎం)క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి బి రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ ఆత్మకూరు(ఎం) మండలంలో ఈ వర్షాకాలం సీజన్‌లో సాధారణంగా కంటే తక్కువ మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావడం జరిగిందని, ఈ పరిస్థితుల్లో రైతులు అందుబాటులో ఉన్న నీటి వనరులను అత్యంత పొదుపుగా వినియోగిస్తూ సాగుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఒక ఎకరం వరి పంటకు వినియోగించే నీటితో మూడు నుంచి నాలుగు ఎకరాల వరకు ఆరుతడి పంటలను సాగు చేయవచ్చని వివరించారు. వరి స్థానంలో కందులు,ఆముదం,పొద్దు తిరుగుడు,జొన్నలు వంటి ఆరుతడి పంటలతో పాటు కూరగాయల సాగు కూడా చేపట్టాలని సూచించారు. అలాగే నీటి వనరులు అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు చేయవచ్చని తెలిపారు. ఒక ఎకరం వరికి అవసరమయ్యే నీటితో రెండు ఎకరాల వరకు ఆయిల్ పామ్ సాగు సాధ్యమవుతుందని, ఈ పంటకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు,ఏఈఓ సౌమ్య , తదితరులు పాల్గొన్నారు.

## బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య.. ప్రేమ వ్యవహారమే కారణమా?

**ఇబ్రహీంపట్నం, జూలై 24(మీడియా టుడే):**



మున్సిపాలిటీ పరిధిలోని గురునానక్ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని యమల మానస (20) శుక్రవారం సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో హాస్టల్ గదిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలు ఖమ్మం జిల్లా బల్లేపల్లి గ్రామానికి చెందిన కాసిం కుమార్తెగా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. రూమ్‌మేట్ తెలిపిన ప్రాథమిక సమాచారం ప్రకారం ప్రేమ వ్యవహారం (లవ్ ఫెయిల్యూర్) కారణంగా ఈ ఘటన జరిగి ఉండవచ్చని అనుమానం వ్యక్తమవుతోంది. అయితే, ఆత్మహత్యకు గల అసలు కారణాలు పోలీసుల దర్యాప్తు అనంతరం మాత్రమే స్పష్టమవుతాయని సీఐ మహేందర్ రెడ్డి తెలిపారు.

# ఆషాడ మాస బోనాలు



**రాయికల్-మీడియా టుడే-జూలై 24:**
రాయికల్ మండలం మైతాపూర్ గన్నె గుట్ట పైన వెలిసిన కనక దుర్గమ్మకు ఆషాడ మాసం సందర్భంగా శుక్రవారం బోనాలు సమర్పించారు. వర్షాలు ఎక్కువగా కురవాలని, పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మ వారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటిఆర్ జన్మదిన వేడుకలు



**రాయికల్-మీడియా టుడే-జూలై 24:**
రాయికల్ పట్టణంలో శుక్రవారం బిఆర్ఎస్ మండల పట్టణ శాఖల ఆధ్వర్యంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి... ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కట్కం రవీందర్, వైస్ ఛైర్మన్ సౌజన్య శ్రీధర్ రెడ్డి, మండల మరియు పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్, ఎలిగేటి అనిల్, కౌన్సిలర్ భూక్య రాకేష్ నాయక్, నాయకులు దాసరి గంగాధర్, గోపి రాజారెడ్డి, కొయ్యాడి మహిపాల్ రెడ్డి, బత్తిని భూమయ్య, నాగరాజు, భూమగౌడ్, గడ్డం గంగారెడ్డి, శ్రీరాముల సత్యనారాయణ, మారంపెల్లి సాయికుమార్, కన్నక మహేందర్, మంద రమేష్, రాజేందర్ గౌడ్, ఆదిరెడ్డి, ప్రతాప్ రెడ్డి, మురళి, విష్ణు, రఘునాథ్, భూక్య లక్ష్మీ, సంతోష్ రావు, కోలరాజు, రాజేశ్వర్ రావు, అనుమల్ల సత్యం, గంగమల్లయ్య, లక్ష్మణ్, చిన్నా, రాజేందర్ రెడ్డి, శ్రీకాంత్, సత్యం గౌడ్, రవి గౌడ్, శ్రీను నాయక్, తిరుపతి, బిక్షపతి, అశోక్, రాంచంద్రం, వినోద్, మహేష్, అజ్జు, మహేందర్ యాదవ్, కోల రవి, నర్సయ్య, తిరుపతి రెడ్డి, కోక్కుల రంజిత్, శ్రీధర్, ఇంద్రాల లక్ష్మణ్, రాజేంధర్, తిరుపతి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులు ఉన్నాయా

**చదువు మాత్రమే కాదు క్రమశిక్షణ కూడా ప్రభుత్వ పాఠశాలల్లో కరువవుతోందా?**

**ఉదయం 8 గంటలకే పాఠశాలకు వచ్చిన విద్యార్థులు తరగతి గదుల్లో కాకుండా రోడ్లపై ఎందుకు?**

**కలెక్టర్ డీఈవో ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం**




**కొత్తగూడెం: జులై 24 వినోద్ మీడియా టుడే**
ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా, విద్యార్థుల క్రమశిక్షణ, పాఠశాల నిర్వహణ పర్యవేక్షణపై మాత్రం అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులు తీర్చిదిద్దుతున్నామని చెప్పే అధికారులు, విద్యార్థుల ప్రవర్తన, పాఠశాల వాతావరణంపై కూడా అదే స్థాయిలో దృష్టి పెడుతున్నారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఉదయం 8 గంటలలోపే పాఠశాలకు చేరుకున్న విద్యార్థులు తరగతి గదుల్లో ఉండాల్సింది పోయి, రోడ్లపై గుంపులుగా తిరగడం, అల్లర్లు చేయడం, వాహనదారులకు ఇబ్బందులు కలిగించడం వంటి దృశ్యాలు అనేక ప్రభుత్వ పాఠశాలల వద్ద కనిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. పాఠశాల సమయాల్లో విద్యార్థులు బయట ఎలా ఉంటున్నారు? ఉపాధ్యాయుల పర్యవేక్షణ ఎక్కడ? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించడం ఎంత ముఖ్యమో, క్రమశిక్షణ, బాధ్యత, సామాజిక విలువలను అలవర్చడం కూడా అంతే ముఖ్యమని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. అయితే కొన్నిచోట్ల విద్యార్థులు తరగతి గదులకు వెళ్లకుండా పాఠశాల ఆవరణ వెలుపల తిరుగుతున్నా, దీనిపై సమర్థవంతమైన పర్యవేక్షణ కనిపించడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం విద్యా ప్రమాణాల పెంపు కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోంది. ఆధునిక తరగతి గదులు, డిజిటల్ బోధన, మధ్యాహ్న భోజనం, ఉచిత పుస్తకాలు, యూనిఫాంలు వంటి సౌకర్యాలు కల్పిస్తోంది. అయితే పాఠశాలల్లో క్రమశిక్షణ, హాజరు, పర్యవేక్షణ బలహీనంగా ఉంటే ఈ ప్రయత్నాల లక్ష్యం ఎంతవరకు నెరవేరుతుందనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) వెంటనే స్పందించి ప్రభుత్వ పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, విద్యార్థులు తరగతి గదుల్లోనే ఉండేలా, పాఠశాల సమయాల్లో రోడ్లపై తిరగకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తల్లిదండ్రులు కోరుతున్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బాధ్యతలను మరింత కట్టుదిట్టం చేసి ప్రతి పాఠశాలలో క్రమశిక్షణకు ప్రాధాన్యం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## జాతీయ పిలుపు మేరకు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో

# ఘనంగా భారత్ బంద్ విజయవంతం

**విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ -నీట్ అక్రమాలు, పేపర్ లీకేజీలు**

**విద్యార్థులపై పోలీసుల దాడులను ఖండించిన విద్యార్థి సంఘాలు**



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 24):**
దేశవ్యాప్తంగా ఏఐఎస్‌ఎఫ్, ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ తదితర వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల జాతీయ పిలుపు మేరకు నిర్వహించిన భారత్ బంద్ నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో విజయవంతమైంది. బంద్‌కు విద్యార్థులు, యువజనులు, ప్రజాసంఘాలు విశేషంగా మద్దతు తెలపగా, జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. విద్యార్థి సంఘాల నాయకులు భారీ ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వ విద్యా విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం నిరసన సభ నిర్వహించి కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి బలుమల ప్రేమ్ కుమార్, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి తారా సింగ్ లు మాట్లాడుతూ దేశ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే విధానాలను విద్యార్థి సంఘాలు ఎన్నటికీ సహించబోవని స్పష్టం చేశారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే నీట్ వంటి జాతీయ స్థాయి పరీక్షల్లో వరుసగా వెలుగుచూస్తున్న పేపర్ లీకేజీలు, అక్రమాలు, అవకతవకలు దేశ విద్యా వ్యవస్థపై తీవ్ర అనుమానాలను కలిగించాయని అన్నారు. విద్యార్థులు రాత్రింబవళ్లు కష్టపడి చదివినా, పరీక్షల నిర్వహణలో జరుగుతున్న నిర్లక్ష్యం వల్ల వారి భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ పరీక్షల అక్రమాలపై దేశ అత్యున్నత స్థాయిలో సమగ్ర, నిష్పక్షపాత విచారణ జరిపి అసలు బాధ్యులను గుర్తించి కఠిన చర్యలుతీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జాతీయ పరీక్షల నిర్వహణలో పూర్తి పారదర్శకత, బాధ్యతాయుత వ్యవస్థను నెలకొల్పాలని, విద్యార్థుల విశ్వాసాన్నిపునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్ అక్రమాలు, పేపర్ లీకేజీలపై నిరసన తెలపడానికి శాంతియుతంగా చేరుకున్న విద్యార్థి, యువజన సంఘాల నాయకులు, కార్యకర్తలపై పోలీసులు వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండించారు. ఎలాంటి హింసకు పాల్పడని విద్యార్థులను బలవంతంగా చెదరగొట్టడం, లాఠీలతో దాడి చేయడం, ఈడ్చుకుంటూ పోలీసు వాహనాల్లోకి ఎక్కించడం, మహిళా నాయకులను సైతం అడ్డుకోవడం, పలువురు నాయకులను అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్య విలువలను కాలరాసే చర్యలని అన్నారు. ప్రశ్నించే గొంతులను లాఠీలతో అణచివేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నప్పటికీ, విద్యార్థి ఉద్యమాలను ఎవరూ అణచలేరని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి, ముఖ్యంగా విద్యార్థులకు శాంతియుతంగా నిరసన తెలిపే రాజ్యాంగబద్ధ హక్కు ఉందని, ఆ హక్కును హరించే ప్రతి చర్యను దేశ ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. విద్యను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని, విద్యకు తగిన నిధులు కేటాయించాలని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని, ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన, సమాన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత పాటించి విద్యార్థుల భవిష్యత్తుకు పూర్తి భరోసా కల్పించాలని కోరారు. అవసరమైతే దేశవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని, విద్య హక్కు పరిరక్షణ కోసం చివరి వరకు పోరాడుతామని హెచ్చరించారు. ఈ భారత్ బంద్ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్, ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ జిల్లా నాయకులు, విద్యార్థి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని బంద్‌ను విజయవంతం చేశారు. వివిధ విద్యాసంస్థల విద్యార్థులు స్వచ్ఛందంగా నిరసనలో పాల్గొని విద్యా వ్యవస్థను కాపాడాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# హై లెవెల్ వంతెన మంజూరు చేయాలని వినతి

రాయికల్-మీడియా టుడే-జూలై 24:



**రాయికల్ మండలం బోర్నపల్లి జగన్నాథ్ పూర్ ల మధ్య హై లెవల్ బ్రిడ్జి మంజూరు చేయాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాయికల్ మండలంలోని జగన్నాథ్ పూర్ గ్రామం గిరిజన గ్రామం అని, పెద్ద వాగు మండలం నుండి గ్రామాన్ని వేరు చేస్తుందని, తమ అవసరం కోసం గ్రామస్తులు మండల కేంద్రానికి చేరుకోవడానికి దాదాపు 15 కిలోమీటర్లు ప్రయాణించవలసి ఉంటుందని....బోర్నపల్లి మీదుగా మండల కేంద్రానికి నేరుగా రవాణా సౌకర్యాన్ని కల్పించే విధంగా సుమారు 16.20 కోట్ల అంచనా వ్యయంతో ఎత్తైన వంతెన మంజూరు కోసం కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లి వంతెన మంజూరికి కృషి చేయాలని మంత్రిని కోరినట్లు తెలిపారు.**

## కీసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఆనంద్

**మీడియా టుడే/ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: జూలై 24**



కీసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. ఆనంద్. కీసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ అందిస్తున్న వైద్య సేవలను సమీక్షించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీల నమోదు, తల్లి-శిశు ఆరోగ్య సేవలు, క్షయవ్యాధి నియంత్రణ కార్యక్రమం, ఔషధాల లభ్యత వంటి అంశాలపై ప్రత్యేకంగా పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న 4వ ఏఎన్‌సీ నమోదు రిజిస్టర్లను పరిశీలించి, గర్భిణీల వివరాలు పూర్తిగా నమోదు చేయాలని, ప్రతి గర్భిణీకి నిర్ణీత సమయానికి అన్ని పరీక్షలు నిర్వహించి నాణ్యమైన గర్భధారణ సేవలు అందించాలని సూచించారు. ఏ ఎన్ సి ప్రొఫైళ్లను పరిశీలిస్తూ, ప్రతి గర్భిణీ ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించి అవసరమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. గర్భిణీలు మరియు ఇతర లబ్ధిదారుల ఫాలోఅప్ సేవలపై సమీక్ష నిర్వహించిన ఆయన, నమోదైన ప్రతి కేసును క్రమం తప్పకుండా అనుసరించి ఆరోగ్య ఫలితాలు మెరుగుపడేలా చూడాలని ఆదేశించారు. అనంతరం క్షయవ్యాధి కార్యక్రమం కింద రోగుల నుండి తీసుకుంటున్న సమ్మతి పత్రాల నిర్వహణను పరిశీలించి, అన్ని రికార్డులు సక్రమంగా నిర్వహించడంతో పాటు రోగులకు అవసరమైన అవగాహన కల్పించాలని సూచించారు. తదుపరి ఫార్మసీ విభాగాన్ని తనిఖీ చేసిన ఆయన అవసరమైన మందులు తగిన నిల్వలో ఉండేలా చూడాలని, రోగులకు వైద్యుల సూచనల మేరకు మందులు సమయానికి అందించాలని సూచించారు. ఔషధాల నిల్వ, పంపిణీ ప్రక్రియలు పారదర్శకంగా మరియు క్రమబద్ధంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎటువంటి నిర్లక్ష్యం సహించబోమని, ప్రజలకు అందుబాటులో, బాధ్యతాయుతంగా ఆరోగ్య సేవలు అందించడం ప్రతి ఆరోగ్య సిబ్బంది కర్తవ్యమని అన్నారు.

## మారినేని ఫణింద్ర ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

**ప్రధాని నివాసం ముట్టడిని ఖండిస్తూ ఉప్పల్‌లో బీజేపీ నిరసన**

**దేశ భద్రత, జాతీయ ప్రయోజనాలకు విఘాతం కలిగించే చర్యలను ప్రజలు తిరస్కరించాలని పిలుపు**



**ఉప్పల్, జూలై 24 (మీడియా టుడే ప్రతినిధి)**
బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు, జిల్లా పార్టీ సూచనలతో ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు మారినేని ఫణింద్ర ఆధ్వర్యంలో శుక్రవారం ఉప్పల్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మారినేని ఫణింద్ర మాట్లాడుతూ, ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసాన్ని ముట్టడించిన ఘటనను బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. దేశ భద్రత, దేశ ప్రతిష్ఠకు భంగం కలిగించే చర్యలను ప్రజలు సహించబోరని స్పష్టం చేశారు. విద్యార్థుల పేరుతో జరుగుతున్న నిరసనలు విద్యార్థుల ప్రయోజనాల కోసం కాదని, దేశ అభివృద్ధిని అడ్డుకోవడం, కేంద్ర ప్రభుత్వాన్ని అస్థిరపరచడమే కొందరి లక్ష్యమని ఆరోపించారు. ఈ నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పా రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి తాడూరి శ్రీనివాస్, చిలకనగర్ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి శ్రీకాంత్, సీనియర్ నాయకులు బలవంత్ చారి, ప్రధాన కార్యదర్శులు తీగ విట్టల్‌రావు ముదిరాజ్, నామ శ్రవణ్, నర్సిరెడ్డి, టి. శ్రీనివాస్ గౌడ్, చోలేటి బ్రహ్మచారి, మహిళా మోర్చా నాయకురాలు మద్దెల పద్మ, యువ మోర్చా అధ్యక్షుడు ఆడెపు రమేష్, దళిత మోర్చా అధ్యక్షుడు జయరాం, గిరిజన మోర్చా అధ్యక్షుడు రాజు నాయక్, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి అనంతు గురవయ్య, మామిళ్ల బాలరాజుతో పాటు వెంకట్, నరసింహ గౌడ్, నవత, నవీన్, మనోహర్, గుమ్మిడెల్లి శ్రీకర్, అభిరామ్, రామ్‌నివాస్, రవితేజ, సుమంత్, అరుణ్, కిషన్ నాయక్, మమత, జ్యోతి, శారద, సౌజన్య, ప్రభ విజేత, గణేష్ యాదవ్, శ్రీనివాస్ నాయక్, స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103